AKS IAS®

Foundation For Competitive Exams

జులై 2023 Monthly Booklet

కరెంట్ అఫైర్స్ స్టడీ మెటీరియల్


GENERAL STUDIES APPROACH

కోవిడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ క్లాసులు నిర్వహించే సంస్థ





ఫ్రెంచ్ ఓపెన్ విజేతలు జోకోవిచ్, స్వయిటెక్



ఐరాస లో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



100 అత్యంత కలుషిత నగరాల్లో 65 భారత్ లోనే

UPSC Prelims cum Mains
Comprehensive Guidance Program

AKS IAS
Foundation For Competitive Exams


C Yaswanth Reddy
Rank 15 | IAS


P Gouthami | IAS

K Rahul Reddy | IPS



Tirumani Sri Pooja
Rank 62 | IAS


Ashrith Shakhamuri
Rank 40 | IAS



Anisha Srivastava
Rank 66 | IAS


Ravi Kumar
Rank 84 | IAS


Vidyamani Sridhar
IAS


Aswin Mani Deep K | IRS (IT)


Laxmi Gayatri | IRS


Syed Mustafa Hashmi | IPS


Soumith Raju | IFS


S Deepthi Chowhan


Grandhe Sailkrishna


M Sindhuja


Dibbada Ashok | IFS

ముందుమాట

మరింత వినూత్నంగా ఎ.కె.ఎస్. కరెంట్ అఫైర్స్

ఎ.కె.ఎస్.ఐఏఎస్ కరెంట్ అఫైర్స్ మాస పత్రిక, వివిధ వార్తా పత్రికలలో వచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని రూపొందించడం జరిగింది.

కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ఉద్యోగం పొందాలంటే – ఆయా ప్రభుత్వ విధానాలు–పథకాలు, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, భౌగోళిక, సామాజిక, సమకాలీన అంశాలపై లోతైన అధ్యయనం మరియు విశ్లేషణా సామర్థ్యాన్ని పెంపొందించుకున్న వారు మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగలరు.

పైన చెప్పబడిన అన్ని అంశాలను స్పృశిస్తూ, తెలుగులో లభించని సమాచారాన్ని 360^0 కోణంతో సమగ్రంగా – ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు ఉభయ తారకంగా, పరీక్షల డిమాండ్ కు తగ్గట్టుగా ఎ.కె.ఎస్. కరెంట్ ఎఫైర్స్ ప్రతి విభాగాన్ని ఆయా నిష్ణాతులయిన విషయ నిపుణులచే రూపొందించి మీ ముందుకు తీసుకురావడమైనది.

ఢిల్లీ మరియు హైదరాబాద్ లోని అత్యుత్తమ ఫ్యాకల్టీచే గ్రూప్–1,2(ఎపిపిఎస్.సి/టిఎస్ పి ఎస్ సి) బ్యాచ్ లకు అడ్మిషన్లు జరుగుచున్నవి, గ్రూప్–1 టెస్ట్ సీరీస్లు జరుగుచున్నవి. వివరాల కొరకు మా ఆఫీసునందు, ఈ–మెయిల్, ఫోన్ లేదా ఆన్ లైన్ ద్వారా సంప్రదించగలరు.

TSPSC విడుదల చేసిన గ్రూప్ 1 తో పాటు ఇతర పోటీ పరీక్షలకి ఉపయోగపడేలా సమగ్రంగా, పూర్తిగా పోటీ పరీక్షల దృక్కోణం తో రూపొందించిన ప్రత్యేక బుక్ లెట్స్ అతి త్వరలో మార్కెట్ లోకి రానున్నాయి, పాఠకులు గమనించగలరు.

M.S. Shashank
AKS IAS
Founder & CEO

విషయ సూచిక

1. భారత రాజ్యాంగం - పరిపాలన 7-8

త్రిపురలో 75 సరిహద్దు గ్రామాలకు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు 7

పశుగణం ఎగుమతుల ముసాయిదా బిల్లు ఉపసంహరణ 7

పంజాబ్‌లో వర్సిటీలకు కులపతి ఇక ముఖ్యమంత్రే 7

'గుర్బానీ' బిల్లుకు పంజాబ్ అసెంబ్లీ ఆమోదం 7

మతమార్పిడి నిషేధ చట్టం రద్దు 7

రాజ్యసభలో తెరాస పేరు భారాసగా మార్పు 7

కేరళలో ఇంటర్నెట్ ఇక ప్రాథమిక హక్కు 8

2. ఆర్థిక వ్యవస్థ 9-14

అగ్రగామి 100 ఆశావహ అంకురాల్లో 4 భారత్‌వే 9

అత్యంత విలువైన ప్రైవేట్ కంపెనీ ఆర్‌ఐఎల్ 9

జీడీపీ వృద్ధి 6.5 శాతం అధిగమించొచ్చు: ఎస్‌బీఐ 10

రష్యా చమురు ఎగుమతుల్లో 80% భారత్, చైనాకే: ఐఈఏ 10

దేశ రుణభారం తగ్గుతుంది: మూడీస్ 10

మేలో వాణిజ్య లోటు రూ.1,81,384 కోట్లు 11

ఏడున్నరేళ్ల కనిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం 11

4.3% పెరిగిన సముద్ర ఆహార ఎగుమతులు 11

'ఫోర్బ్స్ గ్లోబల్ – 2000' జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 45వ ర్యాంకు 11

దేశీయంగా తొలిసారి రూ.1,00,000ను అధిగమించిన ఎంఆర్ఎఫ్ షేరు 12

ఏప్రిల్‌లో దేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి 4.2% 12

25 నెలల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం 13

డిజిటల్ చెల్లింపుల్లో భారత్‌దే అగ్రస్థానం 13

2023 – 24లో వృద్ధి 6.5 శాతం! 13
అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్ 13
భారత వృద్ధి రేటు 6.3% 14
స్వల్పంగా తగ్గిన భారత సేవల రంగ వృద్ధి....14
మేలో జీఎస్‌టీ వసూళ్లు రూ.1.5 లక్షల కోట్లకు పైనే 14

3. అంతర్జాతీయ సంబంధాలు....15-20

రష్యాలో తిరుగుబాటు 15
వలసలతోనే అమెరికా జనాభా పెరుగుదల 15
ఐరాస కార్యాలయంలో చరిత్రాత్మక యోగా దినోత్సవం....16
ఎస్టోనియాలో స్వలింగ వివాహం చట్టబద్ధమే 16
లైంగిక అంశాల్లో సమ్మతి వయసును 16కు పెంచిన జపాన్ 16
హైటెక్ రంగాల్లో భాగస్వామ్యానికి మార్గసూచీ....16
తాపి గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టుపై పాక్, తుర్కిమెనిస్థాన్‌ల సంతకం....17
రుణ పరిమితి పెంపు చట్టంపై బైడెన్ సంతకం....17
ఐరాస సర్వప్రతినిధి సభ అధ్యక్షుడిగా డెన్నిస్ ఫ్రాన్సిస్ 17
ఎర్డోగాన్‌కు 52.18 శాతం ఓట్లు....17
భారత్ – ఈజిప్టుల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం....17
భారత్, అమెరికా మధ్య కుదిరిన కీలక ఒప్పందాలు....18
జిన్‌పింగ్‌తో బ్లింకెన్ సమావేశం 19
ఆహార భద్రతకు ఉమ్మడి కార్యాచరణ 19
జీ20 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం....19
భారత్, అమెరికా కీలక ఉత్పత్తుల సంయుక్త అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక 19
సురినాంతో 4 ఒప్పందాలు 20
భద్రతామండలి కూర్పు మారకపోవడం అనైతికం: ఐరాస సమావేశం 20

నేపాల్ ప్రధాని ప్రచండతో భారత ప్రధాని మోదీ సమావేశం 20

4. పర్యావరణం 21-21

అంతర్జాతీయ జలాల్లో జీవ వైవిధ్య రక్షణకు ఐరాస ఒప్పందం 21

మొత్తం రూ.8 వేల కోట్లతో విపత్తు నిర్వహణ పథకాలు 21

మిజోరంలో గాల్లో ఎగిరే కొత్త రకం గెకో 21

ప్రపంచంలోనే నాలుగో అత్యంత కలుషిత నగరంగా దిల్లీ 21

5. సైన్స్ & టెక్నాలజీ 22-22

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి ఎంఆర్ఎన్ఏ టీకా ఆవిష్కరణ 22

వయసు మోసాల అడ్డుకట్టకు బాయ్ పథకం 22

'డ్రైవర్ రహిత' పరిశోధనలకు ఐఐటీహెచ్ – న్యూట్రాక్స్ అవగాహన ఒప్పందం 22

6. వార్తల్లో వ్యక్తులు 23-26

7. ప్రభుత్వ విధానాలు 27-28

8. క్రీడలు 29-33

9. రక్షణ 34-34

10. అవార్డులు 35-38

11. నివేదికలు 39-43

12. ఇతర అంశాలు 44-47

13. తెలంగాణ 49-53

14. ఆంధ్రప్రదేశ్ 54-54

Copyright @ by AKS IAS
All rights are reserved. No part of this document may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means, Electronic, Mechanical, Photocopying, Recording or otherwise without prior permission of **AKS IAS.**

This Material is for Internal Circulation Only

1. భారత రాజ్యాంగం - పరిపాలన

త్రిపురలో 75 సరిహద్దు గ్రామాలకు స్వాతంత్య్ర సమరయోధుల పేర్లు

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణత్యాగం చేసినఅమరుల పేర్లను రాష్ట్రంలోని 75 సరిహద్దు గ్రామాలకు పెట్టాలని త్రిపురప్రభుత్వం నిర్ణయించినట్లు ఆ రాష్ట్ర సమాచార, సాంస్కృతిక వ్యవహారాలకార్యదర్శి పీకే చక్రవర్తి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినసందర్భాన్ని పురస్కరించుకుని 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ఈకార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామాలన్నింటిని రోడ్డుమార్గంతో అనుసంధానం చేసి, కేంద్ర, రాష్ట్ర పథకాలు వంద శాతం అమలయ్యేలాప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

పశుగణం ఎగుమతుల ముసాయిదా బిల్లు ఉపసంహరణ

జంతువులఎగుమతులను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా జూన్ 7న వెలువరించిన 'పశుగణం, పశుగణ ఉత్పత్తుల (దిగుమతి, ఎగుమతి) ముసాయిదా బిల్లు'ను కేంద్రంఉపసంహరించుకుంది. జంతు హక్కుల ఉద్యమ సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిననేపథ్యంలో సంబంధిత వ్యవహారంలోని భావోద్వేగాలను దృష్టిలో పెట్టుకొని ఈనిర్ణయం తీసుకున్నట్లు తాజాగా వెల్లడించింది.

పంజాబ్‌లో వర్సిటీలకు కులపతి ఇక ముఖ్యమంత్రే

పంజాబ్‌శాసనసభ రెండు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకుకులపతులు (ఛాన్సలర్లు) గా గవర్నర్ల స్థానంలో సీఎం ఉంటారనేది ఈ బిల్లులోఒకటి. స్వల్ప చర్చ అనంతరం ఇది సభామోదం పొందింది. ఇలాంటి నిర్ణయాన్ని పశ్చిమబెంగాల్ శాసనసభ కూడా గతేడాది తీసుకుందని పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌తెలిపారు. వర్సిటీల ఉప కులపతుల నియామకాలు సహా వివిధ అంశాల్లోప్రభుత్వానికి, గవర్నర్ భన్వారీలాల్ పురోహిత్‌కు మధ్య విభేదాల నేపథ్యంలోప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చింది. డీజీపీ ఎంపికలో యూపీఎస్సీ పాత్రనుతప్పించేలా మరో బిల్లునూ పంజాబ్ అసెంబ్లీ రెండ్రోజుల సమావేశం ఆమోదించింది.దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నియమించే కమిటీ ముగ్గురు ఐపీఎస్‌లను ఈపోస్టు కోసం ప్రతిపాదిస్తుంది. వీరి నుంచి ఒకరిని ప్రభుత్వం ఎంపికచేస్తుంది. ఎలాంటి చర్చ లేకుండా ఈ బిల్లును సభ ఆమోదించింది.

'గుర్బానీ' బిల్లుకు పంజాబ్ అసెంబ్లీ ఆమోదం

అమృత్‌సర్‌లోనిస్వర్ణ దేవాలయంలో పఠించే గుర్బానీ ప్రసార హక్కులు ఇక నుంచి ఉచితంగాఅందరికీ అందుబాటులో తెచ్చేందుకు వీలుగా పంజాబ్ ప్రభుత్వం సిక్కు గురుద్వారా చట్టం - 1925కు సవరణ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఈసందర్భంగా ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సభలో మాట్లాడుతూ.. పవిత్రమైన ఈ శ్లోకంప్రసార హక్కులు ఇకపై ప్రత్యేకంగా ఒకే ఛానల్ వద్ద ఉండబోవన్నారు. గుర్బానీప్రసారంతో టీఆర్పీ పెంచుకొన్న పీటీసీ ఛానల్‌ను చూసేందుకు విదేశాల్లో ఉన్నభారతీయులు భారీగా చందాలు కడుతున్నట్లు తెలిపారు. కాగా, ఆప్ ప్రభుత్వచర్యను వ్యతిరేకించిన శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ) 1925 చట్టం కేంద్రానికి సంబంధించినదని, దీన్ని పార్లమెంటు మాత్రమేసవరించాల్సి ఉంటుందని తెలిపింది.

మతమార్పిడి నిషేధ చట్టం రద్దు

మతమార్పిడినిషేధ చట్టాన్ని రద్దు చేస్తామని కర్ణాటక తాజా ప్రభుత్వం తీర్మానించింది. ఈమేరకు నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. రానున్న విధాన సభ సమావేశాల్లో మత స్వేచ్ఛ పరిరక్షణ చట్టాన్నిప్రవేశపెట్టనున్నట్లు ఈ సమావేశం అనంతరం శాసనసభ వ్యవహారాల మంత్రిహెచ్.కె.పాటిల్ ప్రకటించారు. ఈ చట్టంతో పాటు పాఠ్య పుస్తకాల నుంచిఆర్ఎస్ఎస్ నేతలు సావర్కర్, హెడ్గేవార్ జీవిత చరిత్ర అంశాలనుతొలగించాలని ప్రభుత్వం తీర్మానించింది.

రాజ్యసభలో తెరాస పేరు భారాసగా మార్పు

రాజ్యసభఅధికారిక రికార్డుల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పేరు భారత్ రాష్ట్ర సమితిగామారింది. తెరాసను జాతీయ పార్టీగా విస్తరించాలన్న లక్ష్యంతో ఆ పార్టీనాయకత్వం దాని పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్చుకోగా అందుకు గతేడాదిడిసెంబరు 8న కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. ఈ నేపథ్యంలో ఎగువ సభలోవివిధ పార్టీలకున్న సంఖ్యాబలాన్ని వెల్లడిస్తూ రాజ్యసభ సచివాలయం విడుదలచేసిన బులిటెన్‌లో తెరాస పేరుకు బదులు భారాసగా పేర్కొంది. వెబ్‌సైట్‌లోనూమార్పు చేసింది. ఏడుగురు సభ్యులున్న ఆ పార్టీ నేతగా కె.కేశవరావు పేరునుపేర్కొంది. కేంద్ర మంత్రుల్లో మొత్తం 18 మంది ఎగువసభ

సభ్యులున్నట్లువెల్లడించింది.

మే 15 నాటి సంఖ్యాబలం ప్రకారం భాజపాకు 93 మంది, కాంగ్రెస్‌కు 31, తృణమూల్‌కాంగ్రెస్‌కు 12, డీఎంకే, ఆప్‌లకు 10 మంది చొప్పున, బిజూ జనతాదళ్, వైకాపాలకు 9 మంది చొప్పున, ఆర్ఎల్‌డీకి 6, సీపీఎంకి 5, జేడీయూకి 5, అన్నాడీఎంకేకి 4, ఎన్‌సీపీకి 4, సమాజ్‌వాదీ పార్టీకి 3, శివసేనకు 3, సీపీఐకి 2, జేఎంఎంకి 2 సభ్యుల బలం ఉన్నట్లు తెలిపింది. నామినేటెడ్ సభ్యులు 10 మందిలోఅయిదుగురు భాజపాను ఎంచుకున్నట్లు పేర్కొంది.

మిగిలినఅయిదుగురు మాజీ సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్, సంగీత దర్శకుడు ఇళయరాజా, రాజమౌళి తండ్రి, కథారచయిత వి.విజయేంద్రప్రసాద్, క్రీడాకారిణి పీటీ ఉష, ధర్మస్థల ధర్మాధికారి వీరేంద్ర హెగ్డేలు స్వతంత్రంగా ఉన్నట్లు తెలిపింది.వీరు కాకుండా ఇండిపెండెంట్లు ముగ్గురు, తెదేపా, సిక్కిం డెమొక్రటిక్‌ఫ్రంట్, ఆర్‌పీఐ (అథావలే), జేడీఎస్, ఐయూఎంఎల్, ఏజీపీ, పీఎంకే, ఎండీఎంకే, తమిళ మానిల కాంగ్రెస్ (మూపనార్), ఎన్‌పీపీ, మిజో నేషనల్ ఫ్రంట్, కేరళకాంగ్రెస్ (ఎం), యునైటెడ్ పీపుల్స్ పార్టీ (లిబరల్), ఆర్ఎల్‌డీలకుఒక్కో సభ్యుడున్నట్లు ఈ బులిటెన్ వెల్లడించింది. లోక్‌సభ వెబ్‌సైట్‌లోమాత్రం తెరాస పేరు ఇప్పటికీ కొనసాగుతోంది. అందులో అధికారికంగా ఇంకా భారాసగామార్చలేదు.

కేరళలో ఇంటర్నెట్ ఇక ప్రాథమిక హక్కు

అక్షరాస్యతలోఅందరి కంటే ముందున్న కేరళ డిజిటల్ రంగంలోనూ ముందడుగు వేసింది.ఇంటర్నెట్‌ను ప్రాథమిక హక్కుగా ప్రకటించి, అమలు చేసిన తొలి రాష్ట్రంగాఆవిర్భవించింది. ప్రజల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించే దిశగా తమప్రభుత్వం తొలి విడతలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కేరళ ఫైబర్ ఆప్టికల్‌నెట్‌వర్క్‌ను (కేఫ్‌ఓఎన్) పినరయి విజయన్ ప్రభుత్వం తాజాగా ఆరంభించింది. దేశంలోని ఏకైక వామపక్ష ప్రభుత్వం దీనిని తమ ప్రత్యామ్నాయ అభివృద్ధిమోడల్‌గా అభివర్ణిస్తోంది.

కేరళరాష్ట్ర విద్యుత్ బోర్డు (కేఎస్ఈబీ), కేరళ ఐటీ మౌలిక సదుపాయాల మండలిసంయుక్త ప్రాజెక్టు ఈ కేఫ్‌ఓఎన్. సుమారు రూ.1,611 కోట్ల వ్యయంతో దీన్నిచేపట్టారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఈప్రాజెక్టు అమలు బాధ్యత తీసుకుంది. 2017లో ఈ ప్రాజెక్టును ప్రకటించి 2019లోపని మొదలెట్టారు. ప్రపంచంలో ఫిన్లాండ్, ఎస్తోనియా, ఫ్రాన్స్, స్పెయిన్, గ్రీస్, కోస్టారికా లాంటి కొన్ని దేశాలు మాత్రమే ఇంటర్నెట్‌ను ప్రాథమికజీవన హక్కుగా ప్రకటించాయి.

HYDERABAD's Top Civils Academy
AKS IAS
Foundation For Competitive Exams
TSPSC
GROUP - I
GROUP - II
HYDERABAD (Main Branch)
& VIZAG (Regional Branch)
Offline & Online
TELUGU & ENGLISH MEDIUM
HYD : 8448449709
VIZAG : 8696266799
www.aksias.com

2. ఆర్థిక వ్యవస్థ

అగ్రగామి 100 ఆశావహ అంకురాల్లో 4 భారత్‌వే

అంతర్జాతీయంగాఅగ్రగామి ఆశావహ టెక్నాలజీ అంకురాల వార్షిక జాబితాను ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసింది. ఇందులో నాలుగు కంపెనీలు భారతదేశం నుంచిఉన్నాయి.

ముఖ్యాంశాలు..

పాఠశాలవిద్యార్థుల్లో డైస్లెక్సియా (చదవడం, రాయడం కష్టమవడం)ను గుర్తించే డీప్‌టెక్నాలజీ ఆధారిత స్క్రీనింగ్ టూల్‌ను అభివృద్ధి చేసిన గిఫ్టోలెక్సియాసొల్యూషన్స్ ఈ జాబితాలో చోటు దక్కించుకుంది.

పర్యావరణసష్టభయాలు, ఈఎస్‌జీ (పర్యావరణ, సామాజిక, పాలన) పెట్టుబడులు, కార్బన్‌మార్కెట్లకు ఉపయోగపడే శాటిలైట్ డేటాను క్లైమేట్ ఇంటలిజెన్స్‌కు మార్చగలఒక ప్లాట్‌ఫారాన్ని జాక్‌మాజ్ టెక్నాలజీ అభివృద్ధి చేసింది.

క్లయింట్లుతమ నెట్‌వర్క్‌లలో క్వాంటమ్ సాంకేతికతలను ఏర్పాటు చేసుకుని, నిర్వహించుకోవడంలో సహాయం చేసే క్వాంటమ్ సేఫ్ సైబర్ సెక్యూరిటీఉత్పత్తులను అందిస్తున్న ఎవల్యూషన్‌క్యూతో పాటు కస్టమైజబుల్ 3డీబయోప్రింటర్‌ను అభివృద్ధి చేసిన నెక్స్ట్‌బిగ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ కూడాభారత్ తరఫున జాబితాలో కనిపించాయి.

అంతర్జాతీయంగావ్యవసాయ రంగంలో ఎండ్-టు-ఎండ్ పరిష్కారాలను చూపే ఫార్మర్‌లైన్ (ఫునా)కూడా ఈ జాబితాలో కనిపించింది. నీటి నుంచి హైడ్రోజన్‌ను విడదీయడానికి కొత్తపద్ధతులను ఆవిష్కరిస్తున్న ఇజ్రాయెల్ కంపెనీ ఎలక్ట్రిక్ గ్లోబల్; కార్బన్‌డయాక్సైడ్‌ను వాతావరణం నుంచి తొలగిస్తున్న అమెరికాకు చెందినకార్బన్‌కాప్చర్ సంస్థల పేర్లూ ఈ జాబితాలో చోటు చేసుకున్నాయి.

అత్యంత విలువైన ప్రైవేట్ కంపెనీ ఆర్‌ఐఎల్

దేశంలోఅత్యంత విలువైన ప్రైవేట్ కంపెనీగా ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్‌ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) నిలిచింది. హురూన్ ఇండియా '2022 బుర్గుండీప్రైవేట్ హురున్ ఇండియా 500 లిస్ట్' పేరిట ఈ జాబితాను విడుదల చేసింది.రూ.16.4 లక్షల కోట్ల విలువతో రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలోనిలిచింది. రూ.11.8 లక్షల కోట్లతో టీసీఎస్, రూ.9.4 లక్షల కోట్ల విలువతోహెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 2022 అక్టోబరు 30 నుంచి 2023 ఏప్రిల్ 30 మధ్య ఆరు నెలల్లో అగ్రగామి 500 భారత కంపెనీలవిలువలోని మార్పు ఆధారంగా ఈ నివేదికను వెలువరించారు.

ముఖ్యాంశాలు..

అత్యంతవిలువైన నమోదు కాని కంపెనీగా సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియానిలిచింది. ఈ సంస్థ విలువ రూ.1.92 లక్షల కోట్లు. నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజీ (రూ.1.65 లక్షల కోట్లు)ని సీరమ్ వెనక్కి నెట్టింది. బైజూస్ (రూ.69,100 కోట్లు) మూడో స్థానం దక్కించుకుంది.

అగ్రగామి 500 కంపెనీల మొత్తం విలువ 2022 అక్టోబరులో రూ.227 లక్షల కోట్లుగా ఉండగా 2023 ఏప్రిల్‌కు 6.4% తగ్గి రూ.212 లక్షల కోట్లకు చేరింది.

అగ్రగామి 10 కంపెనీల విలువ ఎటువంటి మార్పులు లేకుండా రూ.71.5 లక్షల కోట్లుగా ఉంది.భారత జీడీపీలో వీటి విలువ 37 శాతంగా, మొత్తం జాబితాలో 31 శాతంగా నమోదైంది. -విలువ పరంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ మంచి వృద్ధిసాధించాయి. హిండెన్‌బర్గ్ నివేదిక కారణంగా అదానీ గ్రూప్‌లో 8 కంపెనీలవిలువ ఏప్రిల్ నాటికి 52% లేదా రూ.10.25 లక్షల కోట్లు తగ్గింది.తదుపరి బాగా పెరగడం గమనార్హం.

జీడీపీ వృద్ధి 6.5 శాతం అధిగమించొచ్చు: ఎస్‌బీఐ

రూ.2,000 నోట్ల ఉపసంహరణ నిర్ణయం, ఇప్పటి వరకు దానికి వస్తున్న స్పందన చూస్తుంటేరిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 2023 – 24 ఆర్థిక సంవత్సరానికిఅంచనా వేసిన జీడీపీ వృద్ధి 6.5 శాతాన్ని అధిగమించొచ్చని ఎస్‌బీఐ నివేదికవెల్లడించింది. తొలి త్రైమాసిక (ఏప్రిల్ – జూన్) వాస్తవిక జీడీపీ వృద్ధి 8.1 శాతానికి చేరొచ్చని ఎస్‌బీఐలోని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈగణాంకాల ప్రకారం.. రూ.55,000 కోట్ల వినియోగం పెరిగే అవకాశం ఉందనితెలిపింది. సుమారు రూ.3.08 లక్షల కోట్లు డిపాజిట్ల రూపంలో వ్యవస్థలోకిరానున్నాయని, ఇందులో రూ.92,000 కోట్లు పొదుపు బ్యాంక్ ఖాతాల్లోకి చేరతాయనిఎస్‌బీఐ నివేదిక తెలిపింది. ఇందులో 60 శాతం నిధుల్ని ఉపసంహరించుకునేఅవకాశం ఉండటంతో రూ.55,000 కోట్ల వినియోగం వెనువెంటనే పెరగొచ్చని పేర్కొంది.దీర్ఘకాలంలో ఇది రూ.1.83 లక్షల కోట్లకు చేరొచ్చని వివరించింది. రూ.2,000 నోట్ల ఉపసంహరణ నిర్ణయం ద్వారా వినియోగ గిరాకీ పెరగడం ప్రధాన ప్రయోజనమనిఎస్‌బీఐ తెలిపింది.

రష్యా చమురు ఎగుమతుల్లో 80% భారత్, చైనాకే: ఐఈఏ

రష్యాచౌకగా ఎగుమతి చేస్తున్న ముడిచమురును కొనుగోలు చేయడంలో భారత్, చైనాముందున్నాయి. మే నెలకు సంబంధించి రష్యా చమురు ఎగుమతుల్లో సుమారు 80 శాతంవరకు ఈ రెండు దేశాలే కొనుగోలు చేశాయని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) ఓనివేదికలో తెలిపింది. ప్రపంచంలో భారత్, చైనాలే అత్యధికంగా చమురువినియోగించే దేశాలు. అత్యంత చౌక ధరకు లభ్యమవుతున్న రష్యా చమురు కోసం ఆసియాప్రాంతం నుంచి భారీ ఆర్డర్లు వస్తున్నాయి. రష్యా నుంచి ఒకప్పుడు భారత్‌చమురును అతి తక్కువగా కొనుగోలు చేసేది. ప్రస్తుతం రోజుకు 2మిలియన్‌బ్యారెళ్లను భారత్ కొనుగోలు చేస్తోంది. ఇక చైనా అయితే రోజుకు 2.2 మి.బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటోందని చమురు విపణిపై విడుదల చేసినతాజా నివేదికలో ఐఈఏ వివరించింది.

2023లోభారత్ జీడీపీ వృద్ధిని 4.8 శాతంగా ఐఈఏ అంచనా వేసింది.2024లో ఇది 6.3 శాతానికి పెరిగే అవకాశం ఉందని తెలిపింది. చమురు గిరాకీలో వృద్ధిపరంగాచైనాను 2027లో భారత్ అధిగమిస్తుందని నివేదిక వివరించింది.

దేశ రుణభారం తగ్గుతుంది: మూడీస్

భారతఆర్థిక వ్యవస్థపై అమెరికా, ఐరోపాల్లోని విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు (ఎఫ్‌పీఐ) అత్యంత ఆశావహంగా ఉన్నారు. అమెరికా, ఐరోపాలకు చెందిన 50 మందివిదేశీ పోర్టుఫోలియో మదుపర్ల (ఎఫ్‌పీఐ)తో సమావేశం జరిపిన స్విస్ బ్రోకరేజీసంస్థ యూబీఎస్ సెక్యూరిటీస్‌విడుదల చేసిన తన నివేదికలో ఈ విషయాన్నివెల్లడించింది. 2023 మార్చి నుంచీ ఆ సంస్థలు దేశీయ ఈక్విటీల్లోకి పెట్టినపెట్టుబడులు 9.5 బిలియన్ల డాలర్ల (సుమారు రూ.80,000కోట్ల) స్థాయికి రికవరీఅయ్యాయి. అంతక్రితం మూడు నెలల్లో ఆ సంస్థలే 4 బిలియన్ డాలర్ల (సుమారురూ.33,000 కోట్ల) వరకు విక్రయించాయని తెలిపింది.

భారతరుణ భారం తగ్గనుందని మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ పేర్కొంది. సాధారణజీడీపీ వృద్ధి అనుకున్నట్లుగా ఉన్నంత కాలం, భారత రుణ భారం స్థిరంగాఉండొచ్చు లేదా కాస్త తగ్గేందుకు అవకాశం ఉందని తన నివేదికలో పేర్కొంది.ద్రవ్య బలానికి రుణాల అందుబాటే కీలక అంశంగా మారనుందని చెబుతోంది. 2022 – 23లో ప్రభుత్వ సాధారణ రుణం జీడీపీలో 81.8 శాతంగా ఉంది. ఆదాయాల్లో వడ్డీచెల్లింపుల వాటా 26 శాతంగా ఉంది. ఇవి వరుసగా బీఏఏ రేటెడ్ సగటు అయిన 56%, 8.4 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్‌కు స్థిర అంచనాలతో 'బీఏఏ3' క్రెడిట్ రేటింగ్ ఉంది.

ముఖ్యాంశాలు..

2022 – 23లో నమోదైన 7.2 శాతంతో పోలిస్తే 2023 – 24లో భారత ఆర్థిక వ్యవస్థ 6.2% వృద్ధి చెందొచ్చన్నది అంచనా.

కరెంట్ ఖాతా లోటు (సీఏడీ) అంతక్రితం ఏడాదితో పోలిస్తే 2023 – 24లో 2 శాతం నుంచి 1.5 శాతానికి తగ్గొచ్చు.

డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ 81-83 స్థాయిలో ట్రేడవవచ్చు.

మేలో వాణిజ్య లోటు రూ.1,81,384 కోట్లు

దేశఎగుమతులు వరుసగా నాలుగో నెలైన మేలోనూ క్షీణించాయి. 2022 మే నెలతో పోలిస్తేఎగుమతులు 10.3% తగ్గి 34.98 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2,86,836 కోట్ల) కుపరిమితమయ్యాయి. దిగుమతులూ 6.6% తగ్గి 57.1 బి.డాలర్ల (సుమారు రూ.4,68,220 కోట్ల)కు పరిమితమయ్యాయి. ఫలితంగా వాణిజ్య లోటు 22.12బిలియన్ డాలర్ల (సుమారు రూ.1,81,384 కోట్ల)కు పెరిగింది. ఇది 5 నెలల గరిష్ట స్థాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, కీలక ఎగుమతి రంగాలైనపెట్రోలియం ఉత్పత్తులు, రత్నాభరణాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, రెడీమేడ్‌దుస్తులు ప్రతికూల వృద్ధిని నమోదు చేయడంతో వాణిజ్య లోటు పెరిగింది.

ముఖ్యాంశాలు..

ఈఆర్థిక సంవత్సరం ఏప్రిల్ - మే రెండు నెలలు కలిపి ఎగుమతులు ఏడాది క్రితంతోపోలిస్తే 11.41% తగ్గి 69.72 బి.డాలర్ల (సుమారు రూ.5,71,704కోట్ల)కుపరిమితమవగా, దిగుమతులు 10.24% తగ్గి 107 బి.డాలర్ల (సుమారు రూ.8,77,400 కోట్ల) కు పరిమితమయ్యాయి.

మర్కండైజ్‌వాణిజ్య లోటు 2023 ఏప్రిల్ - మేలో 37.26 బి.డాలర్ల (సుమారు రూ.3,05,532కోట్ల)కు చేరింది. 2022 ఇదే సమయంలో ఇది 40.48 బి.డాలర్లు (సుమారురూ.3,31,936కోట్లు)గా నమోదైంది.

స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఔషధ రంగాల ఎగుమతులు సానుకూల వృద్ధి నమోదు చేశాయి.

ఏడున్నరేళ్ల కనిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం

టోకుధరల సూచీ ఆధారిత (డబ్ల్యూపీఐ) ద్రవ్యోల్బణం ఈ ఏడాది మే నెలలోఏడున్నరేళ్ల కనిష్ఠ స్థాయి అయిన -3.48 శాతానికి చేరింది. ఏప్రిల్‌లో ఇది -0.92 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైతే సాంకేతికతంగా ప్రతిద్రవ్యోల్బణం అంటారు. ఏడాది క్రితం ఇదే నెలలో టోకు ద్రవ్యోల్బణం 16.63 శాతంగా ఉండటానికి తోడు ఈసారి ఆహారం, ఇంధనం, తయారీ వస్తువుల ధరలు దిగిరావడంవల్లే గత నెలలో బాగా తక్కువగా నమోదైంది. రిటైల్ ద్రవ్యోల్బణమూ గత నెలలో 25 నెలల కనిష్ఠ స్థాయి అయిన 4.25 శాతంగా నమోదైన సంగతి విదితమే.

ఆహారవస్తువుల ద్రవ్యోల్బణం ఏప్రిల్ నాటి 3.54% నుంచి 1.51 శాతానికిదిగివచ్చింది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం 0.93 శాతం నుంచి (-)9.17 శాతానికి తగ్గింది. తయారీ ఉత్పత్తుల్లో ద్రవ్యోల్బణం (-)2.97 శాతంగా నమోదుకాగా ఏప్రిల్‌లో (-)2.42 శాతంగా ఉంది.

4.3% పెరిగిన సముద్ర ఆహార ఎగుమతులు

దేశీయంగా 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో సముద్ర ఆహార (సీఫుడ్) ఎగుమతులు 4.31 శాతంపెరిగి 8.09 బి.డాలర్ల (సుమారు రూ.66,000 కోట్లు)కు చేరాయని వాణిజ్యమంత్రిత్వ శాఖ వెల్లడించింది. రొయ్యల ఎగుమతులు బాగా పెరగడంతోనే ఇదిసాధ్యమైందని పేర్కొంది. పరిమాణం పరంగా ఎగుమతులు 13,69,264 టన్నుల (2021 - 22 ఆర్థిక సంవత్సరం) నుంచి 17,35,286 టన్నులకు పెరిగాయి. రొయ్యల ఎగుమతులుపరిమాణం, విలువ పరంగా ప్రధాన ఎగుమతి ఆహారంగా నిలిచాయి. భారత సీఫుడ్‌కుఅమెరికా, చైనా దేశాలు ప్రధాన దిగుమతిదార్లుగా ఉన్నాయి. రొయ్యల ఎగుమతులు 2022 - 23లో 5.48 బి.డాలర్ల (సుమారు రూ.45,000 కోట్లు) కు చేరాయి. మొత్తంసీఫుడ్ ఎగుమతుల్లో వీటి వాటా పరిమాణం పరంగా సుమారు 41 శాతంగా ఉంది.అమెరికా, చైనాల తర్వాత ఐరోపా సమాఖ్య, ఆగ్నేయాసియా, జపాన్, మధ్య ప్రాచ్యదేశాలు అధికంగా రొయ్యల్ని దిగుమతి చేసుకున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

'ఫోర్బ్స్ గ్లోబల్ - 2000' జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 45వ ర్యాంకు

ముకేశ్‌అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ 'ద గ్లోబల్ 2000' తాజా జాబితాలోఅత్యున్నత ర్యాంకును సాధించిన

భారతీయ కంపెనీగా నిలిచింది. ఈ సంస్థ గతేడాదికంటే 8 స్థానాలు మెరుగై, 45వ స్థానానికి చేరింది. ప్రపంచంలోని అతిపెద్దస్టాక్‌మార్కెట్ నమోదిత 2000 కంపెనీలతో 'ద గ్లోబల్ 2000' జాబితానుఫోర్బ్స్ రూపొందిస్తోంది. విక్రయాలు, లాభాలు, ఆస్తులు, మార్కెట్ విలువఆధారంగా విడుదల చేసిన ఈ జాబితాలో 55 భారతీయ కంపెనీలు చోటుదక్కించుకున్నాయి.

ముఖ్యాంశాలు..

109.43 బిలియన్ డాలర్ల విక్రయాలు; 8.3 బి. డాలర్ల లాభంతో భారత్‌లో అగ్రస్థానంలోఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రపంచ జాబితాలో 45వ స్థానానికి చేరింది.గతేడాది 53వ ర్యాంకులో ఉంది. జర్మనీకి చెందిన బీఎమ్‌డబ్ల్యూ గ్రూప్, స్విట్జర్లాండ్‌కు చెందిన నెస్లే, చైనాలోని అలీబాబా గ్రూప్, అమెరికాదిగ్గజం ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్, జపాన్ సంస్థ సోనీ కంటే కూడారిలయన్స్ ముందుంది.

స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైన నేపథ్యంలో ఎల్ఐసీ తొలిసారిగా ఈ జాబితాలోకి వచ్చింది.

అమెరికాలోఅతి పెద్ద బ్యాంకు అయిన జేపీ మోర్గాన్ 2011 తర్వాత తొలిసారిగా 3.7 లక్షలకోట్ల డాలర్ల ఆస్తులతో ఈ జాబితాలో అగ్రస్థానం దక్కించుకుంది.

గతేడాదిమొదటి స్థానంలో నిలిచిన వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే ఈఏడాది 338వ స్థానానికి పడిపోయింది. పెట్టుబడులపై భారీ నష్టాలు ఇందుకునేపథ్యం.

సౌదీఅరేబియాకు చెందిన ఆరామ్‌కోకు ఈ జాబితాలో రెండో స్థానం దక్కగా ఆ తర్వాతిమూడు స్థానాల్లో చైనా బ్యాంకులు స్థానం దక్కించుకున్నాయి. గూగుల్‌మాతృసంస్థ ఆల్ఫాబెట్ 7వ, యాపిల్ 10వ స్థానంలో నిలిచాయి.

అదానీగ్రూప్‌కు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ (1062), అదానీ పవర్ (1488), అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజడ్ (1598) లు కూడా ఈ జాబితాలో చోటుదక్కించుకున్నాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు ర్యాంకుల విషయంలో మెరుగవ్వగా టీసీఎస్ 3 స్థానాలను కోల్పోయింది.

దేశీయంగా తొలిసారి రూ.1,00,000ను అధిగమించిన ఎంఆర్ఎఫ్ షేరు

ఎంఆర్ఎఫ్‌టైర్లతో ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు, లారీలు లక్షల మైళ్లుప్రయాణిస్తుంటాయి. ఇప్పుడు ఎంఆర్ఎఫ్ షేరు కూడా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో తనట్రేడింగ్ ప్రయాణంలో రూ.లక్ష మైలురాయిని తాకింది. దేశీయంగా ఈ ఘనతసాధించిన తొలి షేరు ఇదే. ఈ విలువకు దరిదాపుల్లో మరే కంపెనీ షేరూ లేదు.బీఎస్ఈలో ట్రేడింగ్ ఆరంభమవ్వగానే ఎంఆర్ఎఫ్ షేరు రూ.1,00,000నుఅధిగమించి రూ.1,00,300 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకురూ.1,00,000 స్థాయి కంటే కాస్త కిందకు దిగివచ్చి రూ.99,950.65 వద్దముగిసింది. క్రితం రోజు ముగింపుతో పోలిస్తే 1.02% లాభపడింది.

ఎంఆర్ఎఫ్ గురించి..

మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీకి సంక్షిప్త రూపం 'ఎంఆర్ఎఫ్'

1949లో ఈ సంస్థ వ్యవస్థాపితమైంది. తొలుత బెలూన్లు, ఆటబొమ్మలను తయారు చేసేది. ఆ తర్వాత టైర్ల తయారీ రంగంలోకి అడుగుపెట్టింది.

ప్రస్తుతంవివిధ రకాల వాహనాల టైర్ల తయారీ, పంపిణీ, విక్రయాల వ్యాపారాలనునిర్వహిస్తోంది. ట్యూబులు, పెయింట్, బొమ్మలు లాంటి ఇతర వ్యాపారాలూ ఈసంస్థకు ఉన్నాయి.

2001 జనవరిలో ఎంఆర్ఎఫ్ షేరు రూ.1200 వద్ద ఉంది. అప్పటి నుంచి 22 ఏళ్లలోరూ.98,800 పెరిగి రూ.1,00,000ను చేరింది. అంటే సుమారు 8200% పెరిగిందన్నమాట.

ఏప్రిల్‌లో దేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి 4.2%

ఏప్రిల్‌లోదేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి 4.2 శాతానికి పెరిగింది. 2023 మార్చిలోఇది 1.7 శాతంగా నమోదైంది. తయారీ, గనుల రంగాల మెరుగైన పనితీరు ఇందుకు దోహదంచేసిందని విడుదలైన అధికారిక గణాంకాల ద్వారా తెలుస్తోంది.పారిశ్రామికోత్పత్తి వృద్ధిని పారిశ్రామికోత్పత్తి సూచీ ఆధారంగాలెక్కిస్తారు. 2022 ఏప్రిల్‌లో ఇది 6.7 శాతంగా ఉంది.

జాతీయ గణాంకాలకార్యాలయం విడుదల చేసిన గణాంకాల వివరాలు ఇలా..

2023 ఏప్రిల్‌లో తయారీ రంగ వృద్ధి 4.9 శాతంగా ఉంది.2022 ఏప్రిల్‌లో ఇది 5.6 శాతంగా నమోదైంది.

విద్యుదుత్పత్తివృద్ధి ఏడాది క్రితం నాటి 11.8 శాతం నుంచి తగ్గి 1.1 శాతానికిపరిమితమైంది. నీ గనుల రంగ ఉత్పత్తి వృద్ధి 5.1 శాతంగా నమోదైంది. 2022 ఏప్రిల్‌లో ఇది 8.4 శాతంగా ఉంది.

ఏప్రిల్‌లో భారీ యంత్రపరికరాల రంగం 6.2 శాతం వృద్ధిని నమోదుచేసింది.

2022 – 23 ఆర్థిక సంవత్సరానికి ఐఐపీ వృద్ధి 5.2 శాతంగా ఉంది. అంతకుముందు ఆర్థికసంవత్సరంలో నమోదైన 11.4 శాతంతో పోలిస్తే తగ్గింది.

25 నెలల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం

రిటైల్‌ద్రవ్యోల్బణం మరింతగా తగ్గి 25 నెలల కనిష్ఠానికి దిగివచ్చింది. మేలో ఇది 4.25 శాతంగా నమోదైంది. 2021 ఏప్రిల్‌లో నమోదైన 4.23% తర్వాత ఇదే కనిష్ఠస్థాయి. ఆహారం, ఇంధన ధరలు తగ్గడం ఇందుకు దోహదం చేసింది. వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణంగా వ్యవహరించే రిటైల్ ద్రవ్యోల్బణం ఈ ఏడాదిఏప్రిల్‌లో 4.7 శాతంగా ఉండగా 2022 మేలో 7.04 శాతంగా నమోదైంది. గత నాలుగునెలలుగా రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుతుండటం గమనార్హం. అలాగే మూడు నెలలుగాఆర్‌బీఐ నిర్దేశిత లక్ష్యమైన 6% కంటే దిగువన నమోదవుతూ వస్తోంది. మేలో ఆహారపదార్థాల ద్రవ్యోల్బణం రేటు 2.91 శాతానికి తగ్గింది. ఏప్రిల్‌లో ఇది 3.84 శాతంగా నమోదైంది. ఇంధనం – విద్యుత్ రంగంలో ద్రవ్యోల్బణం పెరుగుదల 5.52 శాతం నుంచి తగ్గి 4.64 శాతానికి పరిమితమైంది.

డిజిటల్ చెల్లింపుల్లో భారత్‌దే అగ్రస్థానం

రియల్‌టైమ్ డిజిటల్ చెల్లింపులపరంగా ప్రపంచంలోనే భారత్‌ది అగ్రస్థానమని మైగవ్‌ఇండియా గణాంకాలు పేర్కొంటున్నాయి. 2022లో మొత్తంగా భారత్‌లో 8950 కోట్ల (89.5 బిలియన్) లావాదేవీలు జరిగాయని సమాచారం. ప్రపంచ మొత్తం మీద జరిగినడిజిటల్ ఆర్థిక లావాదేవీల్లో భారత్ వాటా 46 శాతం కావడం గమనార్హం. భారత్‌తర్వాతి నాలుగు స్థానాల్లో ఉన్న దేశాల్లో జరిగిన మొత్తం డిజిటల్‌లావాదేవీలన్నీ కలిపినా ఇంతకంటే తక్కువగానే ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల్లోబ్రెజిల్ రెండో స్థానంలో ఉంది. ఈ దేశంలో గతేడాది 29.2 బిలియన్ డిజిటల్‌లావాదేవీలు జరిగాయి. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియాఉన్నాయని మైగవ్ ఇండియా గణాంకాలు చెబుతున్నాయి.

2023 - 24లో వృద్ధి 6.5 శాతం!

దేశీయజీడీపీ వృద్ధి ఇప్పుడు పట్టణ గిరాకీతో మంచిగానే ఉందని, ఇదే సమయంలో గ్రామీణగిరాకీ మందగించడం ఒకింత ఆందోళన కలిగించే అంశమని స్టేట్ బ్యాంక్ ఆఫ్‌ఇండియా (ఎస్‌బీఐ) వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023 – 24)లోజీడీపీ వృద్ధి అంచనాను 6.4 శాతం నుంచి 6.5 శాతానికి సవరించింది. 2023 ఏప్రిల్‌లో వృద్ధిని 6.4 శాతంగా ఎస్‌బీఐ అంచనా వేసింది. ద్రవ్య పరపతి విధానకమిటీ (ఎంపీసీ) సమావేశం వివరాలు వెల్లడించిన తర్వాత ఎస్‌బీఐ వృద్ధిఅంచనాను 6.5 శాతానికి పెంచింది.

ప్రస్తుతఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది.ఆర్‌బీఐ లక్ష్యిత 4 శాతం కంటే ఎగువనే నమోదు కావొచ్చని తెలిపింది. గత ఏడాదినుంచి వరుసగా రేట్ల పెంపు నిరుద్యోగిత రేటు తగ్గడానికి కారణమైందనిపేర్కొంది. ఉపాధిలో క్షీణత లేకుండా అదనపు కార్మిక గిరాకీని కేంద్ర బ్యాంక్‌తగ్గించగలిగిందని ఎస్‌బీఐ వివరించింది.

అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్

భారత్‌లోఅత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నట్లుబ్రాండ్ ఫైనాన్స్ తాజా నివేదికలో పేర్కొంది. ఈ గ్రూప్ బ్రాండ్ విలువ 2022తో పోలిస్తే 10.3% వృద్ధి చెంది 26.38 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2.16 లక్షల కోట్ల)కు చేరింది. 25 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన ఏకైకభారతీయ బ్రాండ్‌గానూ టాటా గ్రూప్ అవతరించింది. బ్రాండ్ ఫైనాన్స్ 500 సంస్థలతో ఈ జాబితాను రూపొందించింది.

ముఖ్యాంశాలు..

అగ్రగామి 100 కంపెనీల్లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ బ్రాండ్ టాటా గ్రూప్ మాత్రమే.

13 బిలియన్ డాలర్లతో భారత బ్రాండ్లలో ఇన్ఫోసిస్ రెండో స్థానంలోకొనసాగుతోంది. ఎయిర్‌టెల్ 4వ స్థానంలో ఉండగా 11వ స్థానంలో జియో గ్రూప్‌నిలిచింది.

బ్యాంకుల్లో ఎస్‌బీఐ అగ్రస్థానంలో ఉండగా తర్వాతి స్థానాల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్నాయి.

మహీంద్రాగ్రూప్ 17% విలువ పెంచుకుని 7వ స్థానంలోకి వచ్చింది. భారత్‌లో అత్యంతవేగవంతమైన ఆటోమొబైల్ బ్రాండ్‌గా, అంతర్జాతీయంగా అత్యంత వేగవంతమైన టాప్-10 ఆటోమొబైల్ బ్రాండ్‌గా నిలిచింది. మహీంద్రాతో పాటు టాటా మోటార్స్, మారుతీకూడా విలువ విషయంలో రెండంకెల వృద్ధిని సాధించాయి.

మార్కెటింగ్ పెట్టుబడి, విశ్వసనీయత, సిబ్బంది సంతృప్తి తదితర అంశాల్లో 'తాజ్' భారత్‌లోనే అత్యంత బలమైన బ్రాండ్‌గా ఉంది.

రేమండ్‌అత్యంత విలువైన దుస్తుల బ్రాండ్‌గా నిలిచింది. దీని విలువ 83.2% వృద్ధితో 273 మి. డాలర్లకు చేరుకుంది. భారత్‌లో టాప్-100లో స్థానం దక్కించుకుంది.

ఇండిగో అత్యంత విలువైన (832 మి. డాలర్లు) విమానయాన బ్రాండ్‌గా నిలిచింది. ఎయిరిండియా సైతం 18% వృద్ధితో 365 మి. డాలర్లకు పెంచుకుంది.

భారత వృద్ధి రేటు 6.3%

ప్రస్తుతఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.3 శాతానికి పరిమితం కానుందని ప్రపంచబ్యాంకు అంచనా వేసింది. ఆ సంస్థ విడుదల చేసిన 'గ్లోబల్ ఎకనమిక్‌ప్రాస్పెక్ట్స్' నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. 2023 – 24లో భారత్‌వృద్ధి రేటు మరింత మందగించి 6.3 శాతానికి పరిమితం కానుంది. – జనవరిలో అంచనావేసిన దానికంటే ఇది 0.3% తక్కువ. అధిక ద్రవ్యోల్బణం, అధిక వడ్డీ రేట్లకారణంగా ప్రైవేటు వినియోగం తగ్గడంతో పాటు, ఆర్థిక సంఘటితత్వం కోసం చేసేప్రయత్నాల్లో ప్రభుత్వ వినియోగం ప్రభావితం కావడం ఇందుకు ప్రధాన కారణం.అభివృద్ధి చెందుతున్న మిగతా దేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధిచెందేఆర్థిక వ్యవస్థగా ఉంటుందని పేర్కొంది. ఇండియా వాస్తవ జీడీపీ 2023లో 6.3%, 2024లో 6.4, 2025లో 6.5% మేర ఉంటుందని అంచనా వేసింది.

స్వల్పంగా తగ్గిన భారత సేవల రంగ వృద్ధి

భారతసేవల రంగ వృద్ధి మే నెలలో స్వల్పంగా తగ్గింది. ఏప్రిల్‌లో ఎస్ అండ్ పీగ్లోబల్ ఇండియా సర్వీసెస్ పీఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచీ 62 పాయింట్లుకాగా, మేలో 61.2 పాయింట్లకు పరిమితమైంది. ఏప్రిల్‌తో పోల్చితే తగ్గినా, 2010 జులై నుంచి రెండో అతి వేగవంతమైన వృద్ధి ఇదే కావడం విశేషం. అనుకూలగిరాకీ పరిస్థితులు, కొత్త క్లయింట్ల నుంచి ఆర్డర్లు గెలుచుకోవడం సేవల రంగవృద్ధికి దోహదం చేశాయి. గత 22 నెలలుగా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) 50 పాయింట్ల పైనే నమోదవుతూ వస్తోంది. పీఎంఐ 50 పాయింట్ల కిందనమోదైతే క్షీణతగా, పైన నమోదైతే వృద్ధిగా పరిగణిస్తారు.

మేలో జీఎస్‌టీ వసూళ్లు రూ.1.5 లక్షల కోట్లకు పైనే

వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు వరుసగా మూడో నెలా రూ.1.50 లక్షల కోట్లనుఅధిగమించాయి. గతేడాది మే నెలలో వసూలైన రూ.1.41 లక్షల కోట్లతో పోలిస్తే, ఈఏడాది మే నెలలో వసూళ్లు 12% పెరిగి రూ.1.57 లక్షల కోట్లకు చేరాయి. 2017 జులై 1న జీఎస్‌టీ అమల్లోకి వచ్చాక నెలవారీ వసూళ్లు రూ.1.5 లక్షల కోట్లనుఅధిగమించడం ఇది అయిదో సారి. రూ.1.4 లక్షల కోట్లకు పైగా నమోదు కావడం వరుసగా 14వ నెల.

ఈఏడాది మేలో స్థూల జీఎస్‌టీ వసూళ్లు రూ.1,57,090 కోట్లకు చేరాయి. ఇందులోకేంద్ర జీఎస్‌టీ రూ.28,411 కోట్లు; రాష్ట్ర జీఎస్‌టీ రూ.35,828 కోట్లు;సమ్మిళిత జీఎస్‌టీ రూ.81,363 కోట్లు (వస్తువుల దిగుమతిపై వసూలు చేసినరూ.41,722 కోట్లు కలిపి)గా నమోదయ్యాయి. సెస్సు రూ.11,489 కోట్లు (వస్తువులదిగుమతిపై వసూలైన రూ.1,057 కోట్లు కలిపి) ఉందని ఆర్థిక శాఖ వివరించింది.

3. అంతర్జాతీయ సంబంధాలు

రష్యాలో తిరుగుబాటు

ఉద్రిక్త, నాటకీయ పరిణామాల మధ్య రష్యా దాదాపు అంతర్యుద్ధం అంచుల దాకా వెళ్లింది.అధ్యక్షుడు పుతిన్ పెంచి పోషించిన కిరాయి సేన 'వాగ్నర్ గ్రూపు' ఆయనపైనేతిరుగుబాటు జెండా ఎగురవేసింది. ఒక్కొక్క నగరాన్నీ దాటుకుంటూ మాస్కోకు 200 కిలోమీటర్ల దూరం దాకా వెళ్లింది. ఈ తిరుగుబాటును సమర్థంగాతిప్పికొట్టేందుకు పుతిన్ సేనలు కూడా అంతే రీతిలో సన్నద్ధమయ్యాయి. భారీగాసైనిక వాహనాలు, బలగాల్ని మోహరించాయి. చివరికి బెలారస్ అధ్యక్షుడు లుకషెంకోమధ్యవర్తిత్వంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. తాము ఉక్రెయిన్‌సరిహద్దులోని స్థావరాలకు వెళ్లిపోతున్నామని వాగ్నర్ అధినేత ప్రిగోజిన్‌ప్రకటించారు.

మొదట ఏం జరిగిందంటే..

ప్రధానిగా, అధ్యక్షునిగా రెండు దశాబ్దాల పాటు రష్యాను పాలిస్తున్నపుతిన్‌కు మొదటిసారిగా విషమ పరీక్ష ఎదురైంది. ఆయన ఆదేశాల ప్రకారమేఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న 'వాగ్నర్ గ్రూపు' పుతిన్‌పైనే తిరుగుబాటుచేసింది. తమ దళాన్ని తీసుకుని మాస్కోకు దక్షిణంగా ఉన్న కీలక నగరంరొస్తోవ్-ఆన్-డాన్‌లోని రష్యా సైనిక కార్యాలయాన్ని ఆధీనంలోకి తీసుకుంది.సైనిక కార్యాలయంలో తీసుకున్న వీడియోను ప్రిగోజిన్ విడుదల చేశారు. తాముచేస్తున్నది న్యాయం కోసం పోరాటమే తప్పిస్తే తిరుగుబాటు కాదని స్పష్టంచేశారు. మాస్కోలోని సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలుతీసుకుంటామని వాగ్నర్ ప్రతినబూనింది. మాస్కోవైపు దూసుకొస్తున్న వాగ్నర్‌దళాలు వొరొనెజ్ నగరం దాటాయి. వారిని నిలువరించేందుకు రష్యా దాడులకుదిగింది. మార్గమధ్యలో ఉన్న లిప్‌స్టెక్ ప్రాంతవాసులు ఇళ్లకే పరిమితంకావాలని ఆదేశించింది. ఆ నగరంలోని అన్ని సైనిక స్థావరాలను ఆక్రమించామనితెలిపారు. కిరాయి సైన్యానికి అడ్డుకట్ట వేయడానికి రష్యా బలగాలు పలుచోట్లజాతీయ రహదారులను తవ్వేశాయి. రెడ్‌స్క్వేర్ వైపు దారుల్ని మూసేశారు. రెండుపురావస్తుశాలల్ని ఖాళీ చేయించారు.

ప్రిగోజిన్‌కు కొందరు.. పుతిన్‌కు కొందరు మద్దతు

ప్రిగోజిన్‌కు 'స్టోమ్ జెడ్' మద్దతు ప్రకటించింది. రష్యన్ జైళ్లలోబలవంతంగా నిర్బంధించిన ఖైదీల సమూహం ఇది. రష్యా రక్షణ శాఖ దీనిని ఏర్పాటుచేసింది. పుతిన్‌కు రష్యా పార్లమెంటు పూర్తి మద్దతు ప్రకటించింది. క్రిమియాగవర్నర్, లుహాన్స్క్, దొనెట్స్క్ నేతలు కూడా అధ్యక్షుడి వెంటే ఉన్నారు.చెచెన్యా నేత, క్రూరుడిగా పేరున్న రంజాన్ కదిరోవ్ ప్రస్తుత తిరుగుబాటుపైప్రకటన విడుదల చేశారు. ప్రిగోజిన్ చర్యలను ఖండించిన ఆయన రష్యాకు మద్దతుతెలిపారు. రష్యా పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న పోలండ్, దేశంలో అత్యంతఅప్రమత్తతను ప్రకటించింది.

చర్చలతో మారిన పరిస్థితి

ప్రిగోజిన్‌తో బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో చర్చలు జరిపిసంధి ప్రయత్నాలు చేశారు. ఉద్రిక్తతను సడలించడానికి బలగాలను నిలువరించాలనికోరారు. దీనికి తమ నేత అంగీకరించారని 'రష్యా 24' వార్తా ఛానల్ తెలిపింది. వాగ్నర్ దళానికి భద్రతపరమైన హామీలు ఇవ్వడం ద్వారా సంధి కుదిరిందనివెల్లడించింది. ప్రిగోజిన్ కూడా ఈ మేరకు టెలిగ్రాం ద్వారా తన సందేశాన్నివినిపిస్తూ రక్తపాతం లేకుండా చేయడానికి తమ దళాల నిలువరింతకుఅంగీకరించినట్లు తెలిపారు. తిరిగి తమతమ స్థానాల్లోకి వెళ్లిపోతున్నామనిప్రకటించారు.

వలసలతోనే అమెరికా జనాభా పెరుగుదల

వలసల్లేకపోతేఅమెరికాలో గత ఏడాది జనాభా తగ్గిపోయి ఉండేదని అమెరికా జన గణన సంస్థ విడుదలచేసిన గణాంకాలు చెబుతున్నాయి. వలసల వల్లే అమెరికాలో శ్వేత జాతీయులు, ఆసియన్ల సంఖ్య పెరిగింది. 2022 మధ్య నాటికి అమెరికా జనాభా 33.32 కోట్లకుచేరుకుంది.2021తో పోలిస్తే 0.4 శాతం ఎక్కువ. ఇతర దేశాల నుంచి శ్వేతజాతీయులు అమెరికాకు వలసవచ్చి ఉండకపోతే వారి జనాభా 85,000 వరకూ తగ్గిపోయిఉండేది.

వలసలవల్ల వారి జనాభా 3,88,000 పెరిగింది. హిస్పానిక్ జాతి వారిని కలపకపోతేతెల్లవారి జనాభా 6,68,000 తగ్గిపోయేది. గత ఏడాది నాటికి అమెరికా జనాభాలోశ్వేత జాతీయుల సంఖ్య 26 కోట్ల పైచిలుకు ఉంది. వారిలో 6.33 కోట్ల మంది తాముహిస్పానిక్ జాతివారమని చెబుతారు. 2021తో పోలిస్తే ఇది 1.7 శాతం

ఎక్కువ. గతఏడాది అమెరికా జనాభాలో 2.46 కోట్ల మంది ఆసియా సంతతి వారని తేలింది.

భారత్, చైనా తదితర ఆసియా దేశాల నుంచి వలసల వల్ల వీరి సంఖ్య 2.4 శాతం పెరిగింది.మరే ఇతర జాతిలోనూ ఇంతటి వృద్ధి కనిపించలేదు. ప్రధానంగా జననాలు ఎక్కువ కావడంవల్ల నల్లజాతి వారి జనాభా 0.9 శాతం పెరిగింది. అమెరికాలో 5 కోట్ల మందినల్లజాతి వారున్నారని జనగణన తెలిపింది. నిరుడు అమెరికన్ ఇండియన్, అలాస్కాగిరిజనుల జనాభా 72 లక్షలు. ఇది 1.3 శాతం పెరుగుదల. హవాయి పసిఫిక్ ద్వీపవాసుల సంఖ్య 17 లక్షలు. ఇది 2021 కన్నా 1.2 శాతం పెరుగుదల.

ఐరాస కార్యాలయంలో చరిత్రాత్మక యోగా దినోత్సవం

చరిత్రాత్మకతొమ్మిదో యోగా దినోత్సవం అత్యున్నత ఐక్యరాజ్య సమితి వేదికపైవెలుగులీనింది. భారత్ ప్రతిపాదనతో ఏటా జూన్ 21న నిర్వహిస్తున్నఅంతర్జాతీయ యోగా దినోత్సవం ఈసారి ప్రపంచం మొత్తాన్ని ఏకం చేసింది. అత్యంతప్రతిష్ఠాత్మకంగా ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించి భారత్ తనఔన్నత్యాన్ని చాటుకుంది. ప్రపంచంలోని అత్యధిక దేశస్థులు పాల్గొన్నకార్యక్రమంగా గిన్నిస్ బుక్‌లోనూ చోటు సంపాదించింది. యోగావిశ్వవ్యాప్తమని, దానికి కాపీరైట్, పేటెంట్‌లాంటివేవీ లేవని ప్రధాని మోదీపేర్కొన్నారు.

గిన్నిస్ రికార్డు

ఐరాసలో మోదీ నేతృత్వం వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంగిన్నిస్ రికార్డులకు ఎక్కింది. అత్యధిక దేశస్థులు పాల్గొన్న కార్యక్రమంగారికార్డు సృష్టించింది. సంబంధించిన ధ్రువపత్రాన్ని గిన్నిస్ ప్రతినిధులుఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్‌కు అందజేశారు. దాదాపు 180 దేశాల ప్రతినిధులు హాజరైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఎస్టోనియాలో స్వలింగ వివాహం చట్టబద్ధమే

యూరప్‌లోనిఎస్టోనియా దేశం కీలక నిర్ణయం తీసుకుంది. స్వలింగ వివాహానికిఅనుమతినిచ్చేలా చట్ట సవరణ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించినబిల్లును చట్టసభ ఆమోదించింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఎస్టోనియాలోస్వలింగ వివాహం అమల్లోకి రానుంది.

లైంగిక అంశాల్లో సమ్మతి వయసును 16కు పెంచిన జపాన్

అత్యాచారనేరాలకు సంబంధించిన చట్టాలకు జపాన్ కీలక మార్పులు చేసింది. ఇందులో భాగంగాలైంగిక సంబంధిత అంశాల్లో సమ్మతి వయసును 13 ఏళ్ల నుంచి 16 ఏళ్లకు పెంచింది.ఇప్పటి వరకు ఉన్న 13 ఏళ్ల వయసు ప్రపంచంలోనే అతి తక్కువ కావడం గమనార్హం.ఇందుకు సంబంధించిన బిల్లుకు అక్కడి చట్టసభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది. దీంతోపాటు అత్యాచార కేసుల విచారణ, ఇతరుల లైంగిక చర్యలను వీక్షించడం వంటివాటిపైనా తాజా బిల్లు స్పష్టతనిచ్చింది. లైంగిక చర్యకు సమ్మతి తెలిపే కనీసవయసు ఆయా దేశాల్లో భిన్నంగా ఉంది. బ్రిటన్‌లో 16 ఏళ్లుగా ఉండగా, ఫ్రాన్స్‌లో 15 ఏళ్లు, జర్మనీ, చైనా దేశాల్లో 14 ఏళ్లుగా ఉంది. వీరి కంటేతక్కువ వయసు వారితో పరస్పర అంగీకారంతో లైంగిక చర్యకు పాల్పడినా అదిఅత్యాచారం కిందికే వస్తుంది.

లైంగికప్రయోజనాల కోసం 16ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారికి డబ్బు ఆశచూపిబలవంతపెట్టినా, బెదిరింపులకు పాల్పడినా జైలు శిక్ష తప్పదు. అయితే, జపాన్‌లోఇప్పటి వరకు ఇందుకు కనీస వయసు 13 ఏళ్లుగా ఉంది. వీటికి సంబంధించిననిబంధనల్లో 1907 నుంచి జపాన్ మార్పులు చేయకపోవడం గమనార్హం. అత్యాచారనేరాలకు సంబంధించి 2017లో పలు చట్టాలకు జపాన్ కొన్ని మార్పులు చేసింది.అయితే, నేర నియంత్రణకు అవి సరిపోవని పేర్కొంటూ దేశవ్యాప్తంగా ఆందోళనలుమొదలయ్యాయి. ఇదే సమయంలో అత్యాచార కేసుల్లో విచారణ ఎదుర్కొని నిర్దోషులుగాబయటపడిన వందల మంది ర్యాలీలు చేపట్టారు. వీరిని వ్యతిరేకిస్తూ లైంగికదాడులకు గురైన ఎంతో మంది బాధితులు, వారి మద్దతుదారులు రోడ్లపైకి వచ్చినిరసన తెలపడం సంచలనం రేపింది. ఇలా అత్యాచార నేరాలకు సంబంధించిన చట్టాల్లోకీలక మార్పులు తేవాలనే డిమాండ్ ఎక్కువ కావడంతో జపాన్ ప్రభుత్వం కొత్తబిల్లును తీసుకువచ్చింది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాన్ని అక్కడిమానవ హక్కుల సంఘాలు స్వాగతించాయి.

హైటెక్ రంగాల్లో భాగస్వామ్యానికి మార్గసూచీ

హైటెక్నాలజీ రంగాలకు సంబంధించిన ఏడు రంగాల్లో భాగస్వామ్యం కోసం భారత్, అమెరికాలు ఒక మార్గసూచీని ఆవిష్కరించాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్, ఇక్కడ పర్యటిస్తున్న అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్

సలీవాన్‌చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. దీని కింద సెమీ కండక్టర్లు, కొత్తతరం టెలి కమ్యూనికేషన్, కృత్రిమ మేధ (ఏఐ), రక్షణ రంగాల్లో రెండు దేశాలుసహకరించుకుంటాయి.

రక్షణ, హైటెక్, వాణిజ్యం, విద్యార్థుల పరస్పర పర్యటనలు వంటి అంశాల్లో అవరోధాలనుతొలగించడం వీటి ఉద్దేశమని చెప్పారు. 'ఇనీషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్‌ఎమర్జింగ్ టెక్నాలజీస్' (ఐసెట్)పై సీఐఐ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఈమార్గసూచీని డోభాల్, జేక్‌లు ఆవిష్కరించారు. వ్యూహాత్మక రంగాల్లోసహకారాన్ని మరింత విస్తరించుకునేందుకు ఐసెట్‌ను అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, భారత ప్రధాని మోదీలు గత ఏడాది మే నెలలో ప్రకటించారు. ఇది కీలకఅంశాల్లో మైత్రిని మరింత ముందుకు తీసుకెళుతుందని డోభాల్ తాజాగాపేర్కొన్నారు.

తాపి గ్యాస్ పైపులైన్ ప్రాజెక్టుపై పాక్, తుర్కిమెనిస్థాన్‌ల సంతకం

వేల కోట్ల విలువైన తుర్కిమెనిస్థాన్ –అఫ్గానిస్థాన్ – పాకిస్థాన్ – ఇండియా (తాపీ) గ్యాప్ పైప్‌లైన్‌ప్రాజెక్టు ఉమ్మడి అమలు ప్రణాళికపై పాకిస్థాన్, తుర్కిమెనిస్థాన్‌లు సంతకంచేశాయి. ఈ కార్యక్రమంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, తుర్కిమెనిస్థాన్ ఇంధన, జలవనరుల శాఖ మంత్రి దలేర్ జుమా నేతృత్వంలోనిప్రతినిధి బృందం పాల్గొన్నట్లు పాక్ రేడియో తెలిపింది.

రుణ పరిమితి పెంపు చట్టంపై బైడెన్ సంతకం

అమెరికారుణ పరిమితిని ఎత్తివేసే చట్టంపై ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్ సంతకంచేశారు. ఫలితంగా నగదు కొరత అమెరికాతో పాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలనుకుదిపేస్తుందని అంతకుముందు ట్రెజరీ డిపార్ట్‌మెంట్ హెచ్చరించింది. 2021 నాటికి అమెరికా ప్రభుత్వం తీసుకున్న అప్పు 28.5 లక్షల కోట్ల డాలర్లకుచేరింది. ఇది అమెరికా జీడీపీ కంటే 24 శాతం ఎక్కువ. ఇందులో ఎక్కువ మొత్తందేశీయంగా వ్యక్తులు, సంస్థల నుంచి సేకరించిందే. దాదాపు ఏడు లక్షల కోట్లడాలర్లను విదేశాల నుంచి సేకరించారు. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వ అప్పులపరిమితి 31.4 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ఈ పరిమితిని సైతం దాటి అప్పులుచేసేందుకు బైడెన్ ప్రభుత్వం కాంగ్రెస్ అనుమతి కోరింది. ప్రతినిధుల సభలోసంఖ్యాపరంగా ఆధిక్యంలో ఉన్న రిపబ్లికన్లు రుణ పరిమితి పెంచేందుకు తొలుతససేమిరా అన్నారు. దీంతో గత కొంతకాలంగా కాస్త ఆందోళన నెలకొంది. అనంతరంవీరంతా ఓ ఒప్పందానికి వచ్చి ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేశారు. ఫలితంగా 314–117 ఓట్ల తేడాతో ఈ బిల్లు ఆమోదం పొందింది. 165–46 ఓట్ల తేడాతో డెమోక్రాట్‌లుమద్దతు ఇవ్వగా, 149–71 ఓట్లతో రిపబ్లికన్లు మద్దతు ఇచ్చారు.

ఐరాస సర్వప్రతినిధి సభ అధ్యక్షుడిగా డెన్నిస్ ఫ్రాన్సిస్

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తదుపరి అధ్యక్షుడిగా ట్రినిడాడ్ అండ్ టొబాగోదౌత్యవేత్త డెన్నిస్ ఫ్రాన్సిస్ ఎన్నికయ్యారు. ఈ ఏడాది సెప్టెంబరులోజనరల్ అసెంబ్లీ 78వ సదస్సు సందర్భంగా ఆ బాధ్యతలను ఆయన లాంఛనంగాస్వీకరించనున్నారు. ప్రస్తుతం ఐరాస సర్వప్రతినిధి సభ అధ్యక్షుడిగా హంగేరీకిచెందిన కసాబా కొరోసీ ఉన్నారు.

ఎర్డోగాన్‌కు 52.18 శాతం ఓట్లు

తుర్కియేఅధ్యక్షుడిగా ఎన్నికైన తయ్యిప్ ఎర్డోగాన్‌కు 52.18 శాతం ఓట్లు వచ్చాయనిఎన్నికల సంఘం ప్రకటించింది. ఆయన ఎన్నికను ధ్రువీకరించింది. ఈ మేరకుఅధికారిక గెజిట్‌ను జారీ చేసింది. రెండు దశాబ్దాలుగా ప్రధానిగా, అధ్యక్షుడిగా వేర్వేరు పదవులను నిర్వహించిన 69 ఏళ్ల ఎర్డోగాన్ తాజాఎన్నికతో 2028 వరకూ తుర్కియే అధ్యక్షుడిగా కొనసాగనున్నారు.

భారత్ - ఈజిప్టుల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

తనరెండు రోజుల ఈజిప్టు అధికారిక పర్యటనలో భాగంగా రెండో రోజున భారతప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్–సిసితోసమావేశమయ్యారు. వాణిజ్యం పెంపు, పెట్టుబడుల ద్వారా రెండు దేశాల మధ్యవ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై ఇద్దరు నేతలూముఖాముఖి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా రాజకీయ, భద్రతా సహకారాన్ని మరింతపెంపొందించుకోవాలని నిర్ణయించారు. మోదీ ఆహ్వానం మేరకు భారత్‌లో ఈ ఏడాదిసెప్టెంబరులో జరిగే జీ–20 సదస్సుకు హాజరయ్యేందుకు ఈజిప్టు అధ్యక్షుడుఎల్–సిసి అంగీకరించారు. మోదీ పర్యటన సందర్భంగా భారత్ – ఈజిప్టుల మధ్యఅత్యంత కీలకమైన 'వ్యూహాత్మక భాగస్వామ్యం' సహా నాలుగు అవగాహనా

ఒప్పందాలుకుదిరినట్లు భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి వినయ్ క్వాత్రావెల్లడించారు. – ఇద్దరు నేతలూ విస్తృతస్థాయి ద్వైపాక్షిక సహకారంపైనాచర్చించుకున్నారన్నారు. రాజకీయ, భద్రత సహకారం, రక్షణ భాగస్వామ్యం, వాణిజ్యం–పెట్టుబడులు, శాస్త్రీయ, విద్యా సహకారం, ఇరు దేశాల ప్రజల మధ్యసంబంధాల బలోపేతం అంశాలు మోదీ–ఎల్–సిసి మధ్య చర్చల్లో ప్రధానంగాప్రస్తావనకు వచ్చాయన్నారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలు, స్మారక చిహ్నాలు, పురాతత్వ ప్రదేశాల సంరక్షణ, పోటీ చట్టం అంశాలపై రెండు దేశాల మధ్య ఒప్పందాలుకుదిరాయని వివరించారు. ఇదిలా ఉండగా ఈజిప్ట్ గ్రాండ్ ముఫ్తీ డాక్టర్ షౌకీఇబ్రహీం అబ్దుల్–కరీం అలంతో మోదీ సమావేశమయ్యారు.

అంతకు ముందు అధ్యక్ష భవనం వద్ద ఎల్–సిసి తమ దేశ అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ద నైల్'తో మోదీని సత్కరించారు.

భారత్, అమెరికా మధ్య కుదిరిన కీలక ఒప్పందాలు

రక్షణరంగంలో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ భారత్, అమెరికా పలుకీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అమెరికా ప్రభుత్వ అధికారిక ఆహ్వానం మేరకువాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో ప్రధాని మోదీ బైడెన్‌తో చరిత్రాత్మకసమావేశంలో పాల్గొన్నారు. ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై వారిద్దరూమాట్లాడుకున్నారు. రక్షణ, అంతరిక్షం, శుద్ధ ఇంధనం, కీలక సాంకేతికతలు వంటిరంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు జరిపారు. ఆ తర్వాత ఈ అంశాలపైప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి.

భారతఆయుధ పరిశ్రమలో నవ శకానికి నాంది పలకగల జెట్ ఇంజిన్ల సంయుక్త ఉత్పత్తిఒప్పందంతో పాటు రక్షణ రంగంలో మన దేశ వార్షిక ఎగుమతుల విలువను 2025 కల్లా 500 కోట్ల డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని అందుకోవడంలో ఉత్ప్రేరకంగాపనిచేయగల 'ఇండస్–ఎక్స్' వంటివి అందులో ఉన్నాయి.అంతరిక్ష రంగంలో మరిన్నిప్రయోగాలకు వీలు కల్పించేలా ఆర్టెమిస్ ఒప్పందాల్లో చేరాలని భారత్ తాజాగానిర్ణయించుకుంది.

జీఈతో హెచ్ఏఎల్ ఒప్పందం

తేజస్ మార్క్–2 యుద్ధ విమానాల కోసం జీఈ–ఎఫ్414 ఇంజిన్లను భారత్‌లోసంయుక్తంగా ఉత్పత్తి చేసేందుకు జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) ఏరోస్పేస్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) మధ్య తాజాగా ఒప్పందంకుదిరింది. భారత వాయుసేన కోసం 99 ఇంజిన్లను ఉత్పత్తి చేసేందుకు జీఈఏరోస్పేస్ గతంలో ఇచ్చిన హామీ నెరవేరేందుకు ఇది దోహదపడనుంది. తేజస్‌మార్క్–1, తేజస్ మార్క్–1ఏ యుద్ధవిమానాల్లో వాడుతున్న ఎఫ్404 ఇంజిన్లనుఉత్పత్తి చేసేందుకూ వీలు కల్పిస్తుంది. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ఎయిర్‌క్రాఫ్ట్ మార్క్2 ఇంజిన్ ప్రోగ్రామ్‌లో ముసుముందు జీఈ భారత్‌తోకలిసి పనిచేసేందుకు మార్గం సుగమం చేస్తుంది.

ఆర్టెమిస్ ఒప్పందాల్లోకి భారత్

భావసారూప్య దేశాలతో కలిసి పనిచేస్తూ అంతరిక్ష రంగంలో మరిన్ని విస్తృతస్థాయి పరిశోధనలు చేపట్టేందుకు అమెరికా నేతృత్వంలోని ఆర్టెమిస్ఒప్పందాల్లో చేరాలని భారత్ తాజాగా నిర్ణయించుకుంది. అంతర్జాతీయ అంతరిక్షకేంద్రానికి (ఐఎస్ఎస్) 2024లో నాసా, ఇస్రో ఉమ్మడి మిషన్‌నుచేపట్టనున్నాయి. దీని ద్వారా భారతీయ వ్యోమగామి ఐఎస్ఎస్‌లోఅడుగుపెట్టనున్నారు. ఇప్పటివరకు భారతీయులేవరూ అందులో అడుగుపెట్టలేదు.

మానవఅంతరిక్ష యానంలో పరస్పర సహకారానికి వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను ఈ ఏడాదిఅభివృద్ధి చేయాలని నాసా, ఇస్రో తీర్మానించుకున్నట్లు శ్వేతసౌధ అధికారి ఒకరుతెలిపారు. 2025 కల్లా వ్యోమగాములను మళ్లీ చంద్రుడిపైకి పంపడం ఆర్టెమిస్ఒప్పందాల లక్ష్యాల్లో ఒకటి.

క్వాంటమ్‌టెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి అంశాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇరు దేశాలుఅంగీకరించాయి.5జీ, 6జీ, నెక్స్ట్‌జీ వంటి రంగాల్లోనూ మరింతగా కలిసిపనిచేయాలని తీర్మానించుకున్నాయి.

బెంగళూరు, అహ్మదాబాద్‌లలో కాన్సులేట్లు

భారత్‌లో మరో రెండు కాన్సులేట్‌లను ఆరంభించాలని అమెరికా నిర్ణయించింది.వాటిని బెంగళూరు, అహ్మదాబాద్‌లలో ఏర్పాటు చేయనున్నామని అమెరికా అధ్యక్షకార్యాలయం వెల్లడించింది. భారత్ సియాటెల్‌లో కాన్సులేట్‌ను ఆరంభిస్తుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది.ప్రస్తుతం అమెరికాలోని వాషింగ్టన్ రాయబార

కార్యాలయంతో పాటు ఐదు చోట్ల (న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో, హ్యూస్టన్, అట్లాంటా) భారతకాన్సులేట్లు ఉన్నాయి. భారత్‌లో అమెరికాకు దిల్లీలోని రాయబార కార్యాలయంతోపాటు ముంబయి, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్‌లలో కాన్సులేట్లు ఉన్నాయి.

జిన్‌పింగ్‌తో బ్లింకెన్ సమావేశం

అమెరికావిదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోసమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొన్ని అంశాలపై ఒప్పందాలు కుదిరాయి. బ్లింకెన్‌రెండు రోజులుగా చైనాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనతో చైనా విదేశీవ్యవహారాల విభాగం డైరెక్టర్ వాంగ్ యీ, విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్‌లులోతుగా చర్చలు జరిపారని జిన్‌పింగ్ తెలిపారు.

ఆహార భద్రతకు ఉమ్మడి కార్యాచరణ

వ్యవసాయరంగంలో సవాళ్లను అధిగమించి ప్రపంచంలో ఆహార భద్రత లక్ష్యాన్ని సాధించడానికిఅన్ని దేశాలు ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీపిలుపునిచ్చారు. సమ్మిళిత, సంతులిత ఆహార వ్యవస్థల వృద్ధితో పాటు సన్నకారురైతుల అభ్యున్నతికి కృషిచేయాలని, భూసారం పెంపుదల, అధిక దిగుబడుల సాధనపైదృష్టి సారించాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు, డిజిటల్ సాంకేతికతల ద్వారారైతులు సాధికారత సాధించాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలోజరుగుతున్న జీ-20 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశంలో ఆయన దృశ్యమాధ్యమంలోప్రసంగించారు. ప్రపంచంలోని 250 కోట్ల మంది ప్రజలకు జీవనాధారంగా ఉన్నవ్యవసాయం, ఆయా దేశాల జీడీపీలో 30% భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ నేపథ్యంలోనే 'మూలాల్లోకి వెళదాం.. భవిష్యత్తులోకి అడుగేద్దాం' అనే నినాదంతో భారతదేశంప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. పునఃపోషణ ప్రధానమైన వ్యవసాయం కోసంప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేయడానికి ప్రపంచంలోని వివిధ ప్రాంతాల సంప్రదాయవిధానాలను ప్రేరణగా తీసుకుందామని మోదీ పిలుపునిచ్చారు.

జీ20 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం

సుస్థిరవ్యవసాయం ద్వారా అధిక పంట ఉత్పత్తుల సాధనకు భారత ప్రభుత్వం నిబద్ధతతో కృషిచేస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ చెప్పారు.విభిన్న పంటల సాగును ప్రోత్సహిస్తోందన్నారు. వ్యవసాయంలోని వివిధ రంగాలలోఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడానికి జీ20 దేశాలతో కలిసి పనిచేయడానికి భారతదేశం సిద్ధంగా ఉందని వెల్లడించారు. జీ20 దేశాల వ్యవసాయమంత్రుల సమావేశం హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో ప్రారంభమైంది. కేంద్ర వ్యవసాయ శాఖసహాయ మంత్రి కైలాష్ చౌదరి లాంఛనంగా సమావేశాలను ప్రారంభించారు. భారత్ సహాజీ20 దేశాల వ్యవసాయ మంత్రులు, అంతర్జాతీయ పరిశోధన సంస్థల ప్రతినిధులు, అధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులు 250 మంది ఇందులో పాల్గొన్నారు.

ప్రదర్శన ప్రారంభం

వ్యవసాయ మంత్రుల సమావేశం సందర్భంగా వ్యవసాయ పరికరాలు, పరిశోధన, అభివృద్ధిప్రదర్శనను మంత్రి కైలాష్ చౌదరి ప్రారంభించారు. మొత్తం 71 స్టాళ్లు ఇందులోఉన్నాయి. వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికతలు, వ్యవసాయ వాణిజ్య నిర్వహణపైకార్యాచరణ బృంద సమావేశం జరిగింది. వ్యవసాయ వాణిజ్యంలో లాభాలు, ప్రజోపయోగాలఅంశంపై చర్చాగోష్ఠి జరిగింది.

భారత్, అమెరికా కీలక ఉత్పత్తుల సంయుక్త అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

రక్షణరంగంలో పారిశ్రామిక సహకారాన్ని మరింత పెంపొందించుకునే దిశగా భారత్, అమెరికా తాజాగా ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకున్నాయి. ఈ ప్రణాళికలోభాగంగా పలు మిలిటరీ ప్లాట్‌ఫాంలు, హార్డ్‌వేర్‌లను సంయుక్తంగా అభివృద్ధిచేసే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నాయి. భారత పర్యటనకు వచ్చినఅమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోదిల్లీలో సమావేశమయ్యారు. రక్షణ రంగంలో పరస్పర సహకారంపై వారు విస్తృతంగాచర్చలు జరిపారు. రక్షణ పారిశ్రామిక సహకారంపై ప్రత్యేక ప్రణాళికను ఈ భేటీలోవారు ఖరారు చేశారు.

అనంతరంసంబంధిత వివరాలను విలేకర్ల సమావేశంలో ఆస్టిన్ వెల్లడించారు. యుద్ధవిమానాల ఇంజిన్ల తయారీ కోసం భారత్‌తో సాంకేతికతను పంచుకునేలా 'జనరల్‌ఎలక్ట్రిక్' చేసిన ప్రతిపాదనపై రాజ్‌నాథ్‌తో భేటీలో ఆస్టిన్ చర్చించారు.అమెరికా

కంపెనీ 'జనరల్ అటామిక్ ఏరోనాటికల్ సిస్టమ్' నుంచి 300 కోట్లడాలర్లతో ఇండియా 30 ఎంక్యూ-9బీ సాయుధ డ్రోన్లను కొనుగోలు చేసే అంశంపైనాసమాలోచనలు జరిపారు. సమాచార మార్పిడిని మెరుగుపర్చుకునే మార్గాలతో పాటునౌకాదళాల మధ్య సహకారాన్ని పెంచుకోవడంపైనా చర్చించారు. భారత జాతీయ భద్రతాసలహాదారు అజిత్ డోభాల్‌తో ఆస్టిన్ విడిగా సమావేశమయ్యారు.

సురినాంతో 4 ఒప్పందాలు

సురినాంపర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజధాని పరమరిబోలో ఆదేశాధ్యక్షుడు చంద్రికా ప్రసాద్ సంతోకీతో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్యరక్షణ, ఐటీ రంగాల్లో మరింత సహకారంపై చర్చలు జరిపారు. ఆరోగ్య, వ్యవసాయతదితర రంగాలపై నాలుగు ఒప్పందాలను కుదుర్చుకున్నారు. మూడు రోజుల పర్యటన కోసంఆదివారం ముర్ము సురినాం చేరుకున్నారు.

భారతీయులుతొలిసారి సురినాం వచ్చి 150 ఏళ్లయిన సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించినస్టాంపును ముర్ము అందుకున్నారు. అత్యవసర మందులకు సంబంధించిన పెట్టెనుసంతోకీకి ముర్ము అందజేశారు. 452 మంది భారతీయ కార్మికులతో కూడిన నౌక 1873 జూన్ 5వ తేదీన సురినాం రాజధాని పరమరిబో చేరుకుంది. అందులో ఎక్కువ మందితూర్పు ఉత్తర్ ప్రదేశ్, బిహార్‌లకు చెందినవారు.

భద్రతామండలి కూర్పు మారకపోవడం అనైతికం: ఐరాస సమావేశం

రెండో ప్రపంచ యుద్ధం తరవాత ప్రపంచంలో కొత్తశక్తిమంతమైన దేశాలు అవతరించినా, వాటికి ఐక్యరాజ్యసమితి (ఐరాస) భద్రతామండలిలో సముచిత ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని దౌత్య ప్రతినిధులు, విధానసలహాదారులు తప్పుపట్టారు. భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, సెయింట్‌విన్సెంట్ - గ్రెనడైన్స్ దేశాల శాశ్వత ప్రతినిధులు భద్రతా మండలిలోసంస్కరణల ఆవశ్యకతపై సమితి ప్రధాన కార్యాలయంలో రౌండ్ టేబిల్ సమావేశంనిర్వహించారు. తృతీయ ప్రపంచ దేశాల వాణిని వినిపించారు. ఐరాస జనరల్‌అసెంబ్లీ అధ్యక్షుడు చాబా కొరోషీ, సమితిలో వివిధ దేశాల రాయబారులు ఈసమావేశంలో పాల్గొన్నారు. భద్రతా మండలి కూర్పు నేటి బహుళ ధ్రువ ప్రపంచాన్నిప్రతిబింబించడం లేదని సమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కంబోజ్‌అన్నారు. సమకాలీన ప్రపంచంలో కొన్ని దేశాలు శక్తిమంతమైనవిగా అవతరించినాభద్రతా మండలి స్వరూపం మాత్రం మారడం లేదని ఆమె పేర్కొన్నారు. వాతావరణమార్పులు, ఉగ్రవాదం, మహమ్మారులు, మానవతా సంక్షోభాలు పెరిగిపోయిన ఈ రోజుల్లోసమష్టి కృషి అవసరమన్నారు. అన్ని దేశాలు వనరులు, నిపుణులు, దృక్కోణాలనుసమీకరించి పరిష్కారాల సాధనకు ఉమ్మడిగా కృషి చేయాలంటే భద్రతా మండలినిసంస్కరించడం అత్యంత ఆవశ్యకమన్నారు.

నేపాల్ ప్రధాని ప్రచండతో భారత ప్రధాని మోదీ సమావేశం

పొరుగుదేశం నేపాల్‌తో స్నేహ బంధాన్ని మరింత దృఢపర్చుకోవాలనుకుంటున్నట్లుభారత్‌స్పష్టం చేసింది. రెండుదేశాల మధ్యనున్న సాంస్కృతిక, చారిత్రక సంబంధాలుపురాతనమైనవే కాకుండా బలమైనవనీ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. నాలుగు రోజులపర్యటన కోసం భారత్‌కు వచ్చిన నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ (ప్రచండ)తోమోదీ దిల్లీలో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక చర్చల సందర్భంగా రవాణా, పెట్రోలియం పైపులైన్ విస్తరణ, సమీకృత చెక్‌పోస్టుల అభివృద్ధి, జలవిద్యుత్ తదితర రంగాల్లో ఏడు ఒప్పందాలపై ఇరువురు నేతలు సంతకాలు చేశారు. భారత్‌లోని రూపయిడిహా, నేపాల్‌లోని నేపాల్‌గంజ్‌లో సమీకృత చెక్‌పోస్టులనులాంఛనంగా ప్రారంభించారు.

రూపయిడిహాఉత్తరప్రదేశ్‌లోని తొలి డ్రైపోర్టు కాబోతోంది. దీని ద్వారా భారత్‌లోని జలమార్గాలను కూడా వాణిజ్య నిమిత్తం వాడుకోవటానికి నేపాల్‌కు వీలవుతుంది.బిహార్‌లోని బథ్‌నాహా నుంచి నేపాల్ కస్టమ్ యార్డ్ వరకు ఓ సరకు రవాణారైలుకు ఇరువురు ప్రధానులు ఇక్కడి నుంచే పచ్చజెండా ఊపారు. వీటితో పాటు 10 ఏళ్ల కాలానికి రెండు దేశాల మధ్య ఇంధన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం..రాబోయే 10 ఏళ్లలో నేపాల్ నుంచి భారత్ 10 వేల మెగావాట్ల విద్యుత్‌నుకొనుగోలు చేస్తుంది. అంతేకాకుండా 40 మెగావాట్ల నేపాల్ జలవిద్యుత్‌నుభారత్ మీదుగా బంగ్లాదేశ్‌కు తరలించేందుకు ఉద్దేశించిన ఒప్పందానికీ ఆమోదంలభించింది. ప్రాంతీయ సహకారంలో ఇదో కీలకమైన ముందడుగు కానుంది.

4. పర్యావరణం

అంతర్జాతీయ జలాల్లో జీవ వైవిధ్య రక్షణకు ఐరాస ఒప్పందం

అంతర్జాతీయజలాల్లో జీవ వైవిధ్యాన్ని రక్షించడానికి ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలుతొలిసారిగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఒప్పందానికి ఎలాంటిఅభ్యంతరాలు లేవని సింగపూర్ రాయబారి రెనా లీ ప్రకటించగానే 193 దేశాలప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. భూమి మీద దాదాపు సగం ఉపరితలం అంతర్జాతీయజలాల కిందికి వస్తుంది. ప్రపంచ దేశాలు సంతకాలు చేయడానికి సెప్టెంబరు 20నజరిగే ఐరాస సర్వప్రతినిధి సభలో ఈ కొత్త ఒప్పందం అందుబాటులో ఉంటుంది. కనీసం 60 దేశాలు ఆమోదించిన తర్వాత ఒప్పందం అమల్లోకి వస్తుంది. సముద్ర జీవులపరిరక్షణను పర్యవేక్షించడానికి అప్పుడొక కొత్త విభాగం ఏర్పాటవుతుంది.అంతర్జాతీయ జలాల్లో వాణిజ్య కార్యకలాపాల నిర్వహణకు నిబంధనల రూపకల్పన వంటివిఈ విభాగం చూస్తుంది.

మొత్తం రూ.8 వేల కోట్లతో విపత్తు నిర్వహణ పథకాలు

తుపానులనష్టాలు, వరదలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలుచేపట్టింది. మొత్తం రూ.8 వేల కోట్లతో విపత్తు నిర్వహణ పథకాలనుప్రకటించింది. అగ్నిమాపక సేవల విస్తరణ, ఆధునికీకరణకు రూ.5,000 కోట్లు, ఏడుమెట్రో నగరాలైన ముంబయి, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, పుణెల్లో వరదల నివారణకు రూ.2,500 కోట్లు, 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలను తగ్గించడానికిరూ.825 కోట్లతో ప్రత్యేక చర్యలను చేపట్టనున్నట్లు అమిత్ షాతెలిపారు.

దిల్లీలోనివిజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల విపత్తు నిర్వహణవిభాగాల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొత్త పథకాలనుప్రకటించారు. ప్రకృతి విపత్తుల వల్ల దేశంలో ఒక్కరూ మరణించకుండా జాగ్రత్తలుతీసుకోవాలని పిలుపునిచ్చారు.

మిజోరంలో గాల్లో ఎగిరే కొత్త రకం గెకో

మిజోరంరాష్ట్రంలో గాల్లో ఎగరగల కొత్త రకం గెకోలను కనుగొన్నట్లు శాస్త్రవేత్తలుతాజాగా వెల్లడించారు. వాటికి 'మిజోరం పారాచూట్ గెకో'/'గెకోమిజోరమెన్సిస్' అని నామకరణం చేశారు. గాలిలో ఎగరగల 14 గెకో జాతులలో ఇదీఒకటి. బల్లులు, తొండలు, పాముల జాతికి చెందిన గెకోలు కొన్ని కోట్ల ఏళ్లనుంచి భూమిపై ఉన్నట్లు శిలాజ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. గోడలు, చెట్లను తేలిగ్గా అతుక్కునే ప్యాడ్ల వంటివి గెకోల పాదాలకు ఉంటాయి. ఆప్యాడ్లలోని సూక్ష్మకేశాలకు ఏ ఉపరితలానికైనాసరే అతుక్కునే శక్తి ఉంటుంది.తమను వేటాడే జంతువుల నుంచి తప్పించుకోవడానికి తోకలను వదలివేయడం, వాటినిమళ్లీ పెంచుకోవడం, చీకట్లోనూ చూడగలగడం గెకోలకు సంక్రమించిన లక్షణాలు.ప్రపంచంలో 1,200 గెకో జాతులు ఉన్నాయి. వాటిలో కొన్ని ఒక గోడ నుంచి మరోగోడకు లేదా ఒక చెట్టు మీది నుంచి మరో చెట్టుకు దూకడానికి ఎముక వంటినిర్మాణం తోడ్పడుతుంది.

ప్రపంచంలోనే నాలుగో అత్యంత కలుషిత నగరంగా దిల్లీ

ప్రపంచంలోని 100 అత్యధిక కాలుష్య నగరాల్లో 65 నగరాలు భారత్‌లోనే ఉన్నట్లుస్విట్జర్లాండ్‌కు చెందిన ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్‌ప్రకటించింది. ప్రపంచ వాయు నాణ్యత నివేదిక – 2022ను ఈ సంస్థ విడుదలచేసింది. ఈ జాబితాలోని భారతీయ నగరాలన్నీ ఉత్తర భారత్‌లోనివే కావడంగమనార్హం. మొత్తంగా ప్రపంచవ్యాప్తంగా భారత్ ఎనిమిదో స్థానంలో ఉన్నట్లు ఈనివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే నాలుగో అత్యంత కలుషిత నగరంగా, రెండోఅత్యంత కలుషిత రాజధానిగా దిల్లీ నిలిచింది.

అత్యంత కలుషిత భారతీయ నగరాలివే..

ప్రపంచంలోని 20 అత్యంత కాలుష్య ప్రాంతాల్లో మహారాష్ట్రలోని భీవండి 3వస్థానం, 4వ స్థానంలో దిల్లీ, 6వ స్థానంలో దర్భంగ, 7వ స్థానంలో అసోపూర్, 9వస్థానంలో న్యూదిల్లీ, 10లో పాట్నా, 11లో ఘజియాబాద్, 12లో ధరుహెర, 14లోఛప్ర, 15లో ముజఫర్‌నగర్, 17లో గ్రేటర్ నోయిడా, 18లో బహదుర్‌గఢ్, 19లోఫరీదాబాద్, ముజఫర్‌పూర్ 20వ స్థానంలో ఉన్నాయి.

5. సైన్స్ & టెక్నాలజీ

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి ఎంఆర్ఎన్ఏ టీకా ఆవిష్కరణ

కరోనా వైరస్‌లో ఒమిక్రాన్ వేరియంట్‌నులక్ష్యంగా చేసుకొని రూపొందించిన ఎంఆర్ఎన్ఏ బూస్టర్ టీకాను కేంద్ర మంత్రిజితేంద్ర సింగ్ ఆవిష్కరించారు. దీనికి జెమ్‌కోవాక్-ఓఎం అనిపేరుపెట్టారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూపొందిన తొలి ఎంఆర్ఎన్ఏటీకా ఇది. జెన్నోవా సంస్థ దీన్ని రూపొందించింది. దీని అభివృద్ధికికేంద్రంలోని బయోటెక్నాలజీ శాఖ, బయోటెక్నాలజీ పరిశోధన సహాయ మండలి ఆర్థికసాయం చేశాయి. ఈ టీకాకు భారత ఔషధ నియంత్రణ సంస్థ డీసీజీఐ ఇటీవల అత్యవసరవినియోగ అనుమతి మంజూరు చేసింది. జెమ్‌కోవాక్-ఓఎంను శీతల యంత్రాల్లో నిల్వచేయాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. దీన్ని శరీరంలోకిప్రవేశపెట్టడానికి సూది కూడా అవసరంలేదని పేర్కొన్నారు.

వయసు మోసాల అడ్డుకట్టకు బాయ్ పథకం

వయోసంబంధిత మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్)కొత్త పథకాన్ని ప్రారంభించింది. పుట్టిన రోజు తేదీలో తప్పులు, వయసువ్యత్యాసాల్ని సరిదిద్దుకోవడం కోసం స్వచ్ఛంద వయసు దిద్దుబాటు పథకం (వీఏఆర్ఎస్) మొదలుపెట్టింది. బాయ్ గుర్తింపు కార్డులున్న క్రీడాకారులు 20 రోజుల్లోపు ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చు. నిర్దేశిత గడువు తర్వాతదోషులుగా తేలిన వాళ్లపై నిషేధంతో సహా కఠినమైన చర్యలు ఉంటాయని బాయ్‌పేర్కొంది.

'డ్రైవర్ రహిత' పరిశోధనలకు ఐఐటీహెచ్ - న్యాట్రాక్స్ అవగాహన ఒప్పందం

అటానమస్ డ్రైవింగ్ (డ్రైవర్ రహిత) టెస్టింగ్ అంశంలో పరస్పరపరిశోధనలే లక్ష్యంగా టిహాన్ (టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ అటానమస్‌నావిగేషన్) - ఐఐటీహెచ్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ న్యాట్రాక్స్ (నేషనల్‌ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్స్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ మేరకురెండు సంస్థలు వర్చువల్ విధానంలో ఒప్పందాలు చేసుకున్నాయి.

ఈసందర్భంగా ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఈఒప్పందంతో డ్రైవర్ రహిత వాహనాలపై పరిశోధనల్లో మెరుగైన ఫలితాలు వచ్చేఅవకాశం ఉంటుందన్నారు. ఆటోమోటివ్ పరిశ్రమలో అధునాతన సాంకేతికతనుఅందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆవిష్కరణలపై ప్రధానంగా దృష్టిసారించనున్నట్లు పేర్కొన్నారు. రెండు సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా శిక్షణకార్యక్రమాలతో మార్గనిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. అటానమస్‌నావిగేషన్ రంగంలో విస్తృత పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు.

AKS IAS®
Foundation For Competitive Exams
UPSC Online & Offline
CSE PRELIMS cum MAINS Admissions Open
COMPREHENSIVE FOUNDATION COURSE
HYDERABAD Ph : 8448449709 www.aksias.com

6. వార్తల్లో వ్యక్తులు

ఐరాస వాతావరణ విభాగం తొలి మహిళా అధిపతిగా అర్జెంటీనా శాస్త్రవేత్త

ఐక్యరాజ్యసమితి వాతావరణ విభాగం తొలి మహిళా అధిపతిగా అర్జెంటీనా వాతావరణశాస్త్రవేత్త సెలెస్టె సౌలో ఎన్నికయ్యారు. సభ్య దేశాల నుంచి మూడింట రెండువంతుల మెజారిటీ ఈమె సాధించినట్లు ప్రపంచ వాతావరణ సంస్థ వెల్లడించింది. సౌలోఅర్జెంటీనా జాతీయ వాతావరణ విభాగ డైరెక్టరుగా 2014 నుంచిసేవలందిస్తున్నారు.

ప్రపంచ వాతావరణ సంస్థ ఉపాధ్యక్షుడిగా మత్యుంజయ్ మహాపాత్ర

భారతవాతావరణ విభాగం (ఐఎండీ) డైరెక్టర్ జనరల్ మత్యుంజయ్ మహాపాత్ర ప్రపంచవాతావరణ సంస్థ ముగ్గురు ఉపాధ్యక్షుల్లో ఒకరిగా ఎన్నికయ్యారు. ఐక్యరాజ్యసమితి తరపున పనిచేసే ఈ సంస్థ వాతావరణ మార్పులు అధ్యయనం చేసి ముందస్తుహెచ్చరికలు జారీ చేయడం, విపత్తులను ఎదుర్కొనేలా సంసిద్ధం చేయడం వంటివిధులను నిర్వహిస్తుంది.

ఉడాయ్ సీఈవోగా అమిత్ అగర్వాల్

ఆధార్‌కార్డులు జారీ చేసే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ –ఉడాయ్) ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో)గా సీనియర్ ఐఏఎస్ అధికారిఅమిత్ అగర్వాల్ బాధ్యతలు చేపట్టినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. 1993 బ్యాచ్ ఛత్తీస్‌గఢ్ కేడర్ అధికారి అయిన ఆయన ఐఐటీ కాన్పుర్‌లోచదువుకున్నారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలతో పాటు కేంద్రంలో అనేకకీలక పదవులు నిర్వహించారు. ఉడాయ్ సీఈవోగా బాధ్యతలు చేపట్టడానికి ముందుఅమిత్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వశాఖలో అదనపు కార్యదర్శిగాపనిచేశారు.

ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా స్వామినాథన్ జానకీరామన్

రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నరుగా స్వామినాథన్‌జానకీరామన్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన స్టేట్ బ్యాంక్ ఆఫ్‌ఇండియా (ఎస్‌బీఐ) మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్నారు. ఆర్‌బీఐ డిప్యూటీగవర్నరుగా బాధ్యతలు చేపట్టిన తేదీ నుంచి మూడేళ్ల వరకు ఈ పదవిలోస్వామినాథన్ కొనసాగుతారు. జూన్ 20న పదవీ విరమణ చేసిన ఎం.కె.జైన్‌స్థానంలో స్వామినాథన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుతం ముగ్గురుడిప్యూటీ గవర్నర్లు మైఖేల్ దేవవ్రత పాత్ర, ఎం.రాజేశ్వరరావు, టి.రవి శంకర్‌ఉండగా, నాలుగో డిప్యూటీ గవర్నరుగా స్వామినాథన్ బాధ్యతలు చేపట్టనున్నారు.

ఎన్‌ఎఫ్‌ఎల్ సీఎండీగా శరవణన్

ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్‌ఎఫ్‌ఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా యు.శరవణన్ నియమితులయ్యారు. జూన్ 16 నుంచి ఆయన నియామకం అమల్లోకి వచ్చినట్లు కంపెనీ ఎక్స్ఛేంజీలకుసమాచారమిచ్చింది. దీనికి ముందు మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అనే మరోసీపీఎస్‌ఈ (కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ) ఫెర్టిలైజర్ సంస్థకు శరవణన్‌సీఎండీగా పని చేశారు. అన్నా విశ్వవిద్యాలయం నుంచి కెమికల్ ఇంజినీరింగ్, మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ చదివిన శరవణన్‌కు చమురు శుద్ధి, ఫెర్టిలైజర్ పరిశ్రమల్లో సుమారు 33 ఏళ్ల అనుభవం ఉంది.

కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శిగా దేబశ్రీ ముఖర్జీ

కేంద్రజల్‌శక్తి శాఖ కార్యదర్శిగా 1991 బ్యాచ్ యూటీ కేడర్ ఐఏఎస్ అధికారిదేబశ్రీ ముఖర్జీ నియమితులయ్యారు. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న పంకజ్ కుమార్‌సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేయబోతున్న నేపథ్యంలో ఈమెను నియమిస్తూ కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

'రా' నూతన అధిపతిగా రవిసిన్హా

భారతగూఢచర్య విభాగమైన రీసెర్చ్ అండ్ ఎనాలిసిస్ వింగ్ (రా)కు నూతన అధిపతిగాసీనియర్ ఐపీఎస్ అధికారి

రవిసిన్హా నియమితులయ్యారు. 1988 బ్యాచ్ (ఛత్తీస్‌గఢ్) ఐపీఎస్ అధికారైన 59 ఏళ్ల సిన్హా నియామకాన్ని మంత్రి మండలినియామకాల కమిటీ ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సిన్హా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 2 ఏళ్లులేదంటే తదుపరి ఉత్తర్వుల వరకు ఇందులో ఏది ముందయితే అంతవరకూ ఆయన రా చీఫ్‌పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం ఈ పదవిలో ఉన్న సామంత్ కుమార్ గోయెల్‌జూన్ 30న రిటైర్ కానున్నారు. రా విభాగంలో సిన్హాది రెండు దశాబ్దాలఅనుభవం. పొరుగు దేశాల ఆపరేషన్స్‌లో నిపుణుడిగా పేరుంది. ఈ ప్రమోషన్‌రాకముందు ఆయన 'రా'లో రెండో సీనియర్ అధికారి. ఆపరేషన్స్ విభాగంకార్యకలాపాలను పర్యవేక్షించేవారు.

బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా నితిన్ అగర్వాల్

సరిహద్దుభద్రతా దళం (బీఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా 1989 కేరళ కేడర్‌కు చెందినఐపీఎస్ అధికారి నితిన్ అగర్వాల్ నియమితులయ్యారు. 5 నెలలకుపైగా ఖాళీగాఉన్న ఈ పోస్టులో ఆయనను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం నితిన్ అగర్వాల్ సీఆర్‌పీఎఫ్ అదనపు డైరెక్టర్‌జనరల్‌గా (ఆపరేషన్స్) దిల్లీలోనే పని చేస్తున్నారు. బాధ్యతలుస్వీకరించినప్పటి నుంచి 2026 జులై 31 వరకూ ఆయన డీజీగా కొనసాగుతారు.

ఏపీజీవీబీ ఛైర్మన్‌గా ప్రతాప రెడ్డి

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ప్రాయోజిత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్ఆర్‌బీ) అయిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ)కొత్త ఛైర్మన్‌గా కె.ప్రతాప రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకూ ఈయనఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఉన్నారు. వ్యవసాయం, ఆర్థిక సేవలు, రిటైల్ కమర్షియల్, గ్రామీణ బ్యాంకింగ్ తదితర విభాగాల్లో ప్రతాప రెడ్డికిమంచి అనుభవం ఉంది. ఈ పదవిలో ఈయన అయిదేళ్ల పాటు కొనసాగుతారు. గత ఆర్థికసంవత్సరంలో ఏపీజీవీబీ రూ.1,046 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అంతకుక్రితంతో పోలిస్తే ఇది 28.61 శాతం అధికమని బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లో 771 శాఖలున్నాయని పేర్కొంది.

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా అజయ్ బంగా బాధ్యతల స్వీకరణ

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా అజయ్ బంగాబాధ్యతలు చేపట్టారు. ప్రపంచ బ్యాంక్ పగ్గాలు చేపట్టిన మొదటి భారతీయఅమెరికన్‌గా 63 ఏళ్ల బంగా చరిత్ర సృష్టించారు. ప్రపంచ బ్యాంక్ 14వఅధ్యక్షుడిగా ఆయన అయిదేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. ఈ ఏడాది మే 3న ప్రపంచబ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు బంగాను అధ్యక్షుడిగా ఎంపిక చేశారు.ఫిబ్రవరిలో బంగాను ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడిగా అమెరికా నామినేట్‌చేస్తున్నట్లు జో బైడెన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

బంగాఇటీవల జనరల్ అట్లాంటిక్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. అంతకుముందు దాదాపు 24,000 మంది ఉద్యోగులు కలిగిన అంతర్జాతీయ సంస్థ మాస్టర్‌కార్డ్‌అధ్యక్షుడు, సీఈఓగా వ్యవహరించారు. ఆయన నాయకత్వంలో మాస్టర్ కార్డ్ సెంటర్‌ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్‌ను తీసుకొచ్చింది. 2016లో భారత ప్రభుత్వం నుంచిపద్మశ్రీ అవార్డును పొందారు.

యూకో బ్యాంక్ ఎండీ, సీఈఓగా అశ్వినీ కుమార్

ప్రభుత్వ రంగ యూకో బ్యాంక్ కొత్త ఎండీ, సీఈఓగా అశ్వినీ కుమార్ నియమితులయ్యారు. ఎస్.ఎస్. ప్రసాద్ స్థానంలోజూన్ 1న ఈయన బాధ్యతలు స్వీకరించారు. అంతక్రితం ఈయన ఇండియన్ బ్యాంక్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. చార్టర్డ్ అకౌంటెంట్ అయినకుమార్‌కు బ్యాంకింగ్‌లో చాలా ఏళ్ల అనుభవం ఉంది. బ్యాంక్ ఆఫ్ బరోడా, కార్పొరేషన్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, పంజాబ్ నేషనల్‌బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌లలో వివిధ హోదాల్లో పనిచేశారు.

వియత్నాం యుద్ధ ప్రజావేగు ఎల్స్‌బర్గ్ మరణం

వియత్నాంయుద్ధంపై అమెరికా ప్రభుత్వ కపట నాటకాలను బయటపెట్టి యుద్ధ వ్యతిరేకఉద్యమానికి కొత్త ఊపునిచ్చి చరిత్ర సృష్టించిన డేనియన్ ఎల్స్‌బర్గ్ (92) మరణించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ చేసిన ఎల్స్‌బర్గ్అమెరికా మెరైన్ సైనిక దళ సభ్యుడైన తరువాత రక్షణ, విదేశాంగ శాఖల్లో పనిచేసిచివరకు

పెంటగాన్‌లో చేరారు. అమెరికా విదేశాంగ శాఖ 1965లో ఎల్స్‌బర్గ్‌నువియత్నాంకు పంపింది. అక్కడ 18 నెలల పర్యటన తరువాత ఆ యుద్ధం నిష్ఫలమని ఆయనతేల్చుకున్నారు. అమెరికాకు తిరిగివచ్చాక వియత్నాం యుద్ధ చరిత్రను రహస్యంగానమోదు చేయడానికి ఎల్స్‌బర్గ్‌తో పాటు మరో 35 మంది పెంటగాన్ అధికారులనునియమించారు. వారు సమర్పించిన 7 వేల పత్రాలను పెంటగాన్ పేపర్స్‌గావ్యవహరిస్తున్నారు.

1960వదశకంలో పలువురు అమెరికా అధ్యక్షులు ఈ యుద్ధంలో అమెరికా గెలవదని తెలిసినాగెలుస్తామని ప్రజల ముందు అసత్యాలు పలికారని ఆ పత్రాలు నిర్ధారించాయి. ఎల్స్‌బర్గ్‌పై అమెరికా ప్రభుత్వం లాస్‌ఏంజెలెస్ న్యాయస్థానంలో గూఢచర్యఅభియోగాలను మోపినా కేసు జ్యూరీ ముందుకు వెళ్ళక ముందే కోర్టు వాటినికొట్టేసింది. రిచర్డ్ నిక్సన్ ప్రభుత్వం పత్రికల్లో పెంటగాన్ పత్రాలప్రచురణను అడ్డుకోవాలని చూసినా, అమెరికా సుప్రీంకోర్టు 6-3 తేడాతో ప్రభుత్వయత్నాన్ని వమ్ము చేసింది. పత్రికా స్వేచ్ఛను పరిరక్షిస్తూ చరిత్రాత్మకతీర్పు ఇచ్చింది. అయినా నిక్సన్ పట్టువదలకుండా ఎల్స్‌బర్గ్‌ను వేధించాలనిచూశారు. చివరకు ఆయనే అభిశంసనకు గురై పదవీ విరమణ చేశారు. ఎల్స్‌బర్గ్‌వెల్లడించిన అంశాలు వియత్నాం యుద్ధ పరిసమాప్తికి దారితీశాయి.

గ్రేహౌండ్స్ రూపకర్త నారాయణ్ సింగ్ భాటీ మరణం

వామపక్షతీవ్రవాదాన్ని దీటుగా ఎదుర్కోగలిగేలా గ్రేహౌండ్స్ విభాగాన్నితీర్చిదిద్దిన నారాయణ్ సింగ్ భాటీ (93) వృద్ధాప్య సమస్యలతో మరణించారు.అటవీ యుద్ధతంత్రంలో అత్యంత సమర్థత కలిగిన కమాండో విభాగంగా తీర్చిదిద్దినఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. అమెరికాభద్రతాదళాలు ఇక్కడ శిక్షణ తీసుకున్నాయంటే గ్రేహౌండ్స్ పోరాట పటిమను అర్థంచేసుకోవచ్చు.

వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేలా..

వామపక్ష తీవ్రవాదులను ఎదుర్కొనాలంటే అటవీ యుద్ధతంత్రం (జంగిల్‌వార్‌ఫేర్)లో సిబ్బందిని తీర్చిదిద్దాలని అప్పటి ఐపీఎస్ అధికారి వ్యాస్‌తలపెట్టారు. గ్రేహౌండ్స్ పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు. ఉమ్మడిరాష్ట్ర పోలీసులకు శిక్షణ ఇచ్చేందుకు సశస్త్ర సీమాబల్ (ఎస్.ఎస్.బి.)లోడీఐజీగా పనిచేసి పదవీ విరమణ పొందిన భాటీని ఎంపిక చేశారు. రాజస్థాన్‌లోనిజోధ్‌పుర్‌కు చెందిన భాటీ 1989లో గ్రేహౌండ్స్ కన్సల్టెంట్‌గా నియమితులైమూడుదశాబ్దాలపాటు సేవలందించారు.

నార్సింగిసమీపంలోని ప్రేమావతిపేటలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కేటాయించిన దాదాపు 200 ఎకరాల స్థలంలో గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. అడవుల్లోఎదురయ్యే అన్ని రకాల భౌగోళిక పరిస్థితులను భాటీ ఇక్కడ పునఃసృష్టించిసిబ్బందికి శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టారు. ఈ ప్రయోగం సత్ఫలితాలివ్వడంమొదలుపెట్టింది. బిహార్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర తదితరరాష్ట్రాలకూ వామపక్ష తీవ్రవాదం విస్తరించడంతో ఆయా రాష్ట్రాల పోలీసుయంత్రాంగాలూ గ్రేహౌండ్స్ తరహా విభాగాలు ఏర్పాటు చేసుకున్నాయి. కేంద్రబలగమైన సీఆర్‌పీఎఫ్‌లోనూ కోబ్రా పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశారు.వీటన్నింటికీ ప్రాథమిక శిక్షణ ఇక్కడున్న గ్రేహౌండ్స్‌లోనే ఇచ్చేవారు. భాటీసేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2011లో ఆయనను పద్మశ్రీతో సత్కరించింది.

సిల్వియో బెర్లుస్కోని మరణం

ఇటలీమాజీ ప్రధానమంత్రి సిల్వియో బెర్లుస్కోని (86) మరణించారు. బెర్లుస్కోని 1936 సెప్టెంబరు 29న మిలన్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. న్యాయపట్టా అందుకున్నారు. ఒకప్పుడు ఆయన క్రూజ్ షిప్‌లో గాయకుడిగాపనిచేశారు. తర్వాత నిర్మాణం, మీడియా రంగాల్లో ప్రవేశించి వడివడిగా ఎదిగారు.అపర కుబేరుడిగా మారారు. రాజకీయాల్లో అడుగుపెట్టి 1994లో 'ఫోర్జా ఇటాలియా'అనే పార్టీని స్థాపించారు. అదే ఏడాది మొదటిసారిగా ప్రధాని పదవినిచేపట్టారు. అయితే ఓ మిత్రపక్షం మద్దతును ఉపసంహరించుకోవడంతో ఆయన ప్రభుత్వంఅనూహ్యంగా 8 నెలలకే కూలిపోయింది. 2001లో రెండోసారి ప్రధానిగా బాధ్యతలుస్వీకరించిన బెర్లుస్కోని పూర్తిగా ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నారు.మూడోసారి 2008లో ప్రధాని పగ్గాలు చేపట్టారు. 2011లో దేశం ఆర్థిక సంక్షోభంలోచిక్కుకున్నవేళ ఆయన అయిష్టంగానే పదవిని వీడాల్సి

వచ్చింది.

ఇటలీనిఎక్కువ కాలం పాలించిన నేత బెర్లుస్కోని. సంపన్న నాయకుడిగా, మీడియామొగల్‌గా పేరుగాంచారు. అంతర్జాతీయంగా దేశానికి మంచి గుర్తింపు తెచ్చిననసమర్థ నాయకుడిగా ఆయన్ను అభిమానులు కీర్తిస్తుంటారు. అయితే బెర్లుస్కోనిచుట్టూ వివాదాలూ ఎక్కువే. సెక్స్ పార్టీలు, అవినీతికి సంబంధించి ఆయనపైఅనేక ఆరోపణలున్నాయి. సొంత సంపద, వ్యాపారాల వృద్ధికి అధికారాన్నిదుర్వినియోగం చేశారని విమర్శలున్నాయి. 'బుంగా బుంగా' పార్టీలు, మైనర్లతోశృంగారం తదితర అంశాలపై ఆయన పలు విచారణలూ ఎదుర్కొన్నారు. 2013లో జరిగిన ఓవిందులో బెర్లుస్కోని మైనర్ నర్తకికి డబ్బులు, ఆభరణాలు ఇచ్చి శృంగారంలోపాల్గొన్నారనే ఆరోపణలతో కేసు నమోదైంది. అందులో మిలన్ కోర్టు ఆయన్ను దోషిగాతేల్చింది. తాము శృంగారం చేయలేదన్న బాధితురాలి వాంగ్మూలంతో ఈ సంచలనాత్మకకేసులో బెర్లుస్కోని తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు.

భారత తొలితరం దూరదర్శన్ యాంకర్ గీతాంజలి అయ్యర్ మరణం

భారత్‌లోతొలితరం మహిళా ఆంగ్ల న్యూస్ ప్రజెంటర్లలో ఒకరైన గీతాంజలి అయ్యర్ (76) మరణించారు. గీతాంజలి కోల్‌కతాలోని లొరెటో కళాశాలలో గ్రాడ్యుయేషన్‌పూర్తిచేశారు. 1971లో దూరదర్శన్‌లో చేరారు. నాలుగుసార్లు ఉత్తమ యాంకర్‌అవార్డు అందుకున్నారు. 1989లో 'ఇందిరాగాంధీ ప్రియదర్శిని అవార్డ్ ఫర్‌ఔట్‌స్టాండింగ్ ఉమెన్'ను కూడా దక్కించుకున్నారు.

భారత సంతతి వ్యక్తి, డియాజియో సీఈఓ ఐవన్ మెనేజెస్ మరణం

ప్రపంచంలోనేఅతిపెద్ద ఆల్కహాల్ కంపెనీ అయిన డియాజియో సీఈఓ ఐవన్ మెనేజెస్ మరణించారు.భారత సంతతికి చెందిన ఈయన ఈ నెలాఖరులోపదవీ విరమణ చేయాల్సి ఉంది. మెనేజెస్‌స్థానంలో భావి సీఈఓగా దేబ్రా క్రూను మార్చి 28న కంపెనీ ప్రకటించిన సంగతితెలిసిందే. జానీ వాకర్ విస్కీ, టాంకరే జిన్, డాన్ జూలియో టకీలా వంటి 200 బ్రాండ్లను డియాజియో తయారు చేసి, 180 దేశాల్లో పైగా విక్రయిస్తోంది.

ప్రముఖ సంగీత శాస్త్రవేత్త ఆచార్య గౌరీ కుప్పుస్వామి మరణం

ఆచార్యగౌరీ కుప్పుస్వామి (90) మైసూరులో మరణించారు. తమిళనాడుకు చెందిన ఆమెమైసూరులోని సంగీత విశ్వవిద్యాలయంలో సంగీత శాఖ అధ్యక్షులుగా సేవలందించి పదవీవిరమణ చేశారు. గాయనిగా, సంగీత శాస్త్రవేత్తగా, ఆచారిణిగా ప్రసిద్ధి చెందినగౌరీ కుప్పుస్వామిని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సంగీత నాటక అకాడమీపురస్కారానికి ఎంపిక చేసింది.

ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు మనోజ్ మిశ్ర మరణం

ప్రముఖపర్యావరణ ఉద్యమకారుడు, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ మాజీ అధికారి మనోజ్‌మిశ్ర మరణించారు. ఆయన వయసు 68 ఏళ్లు. మనోజ్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథురలోజన్మించారు. చిన్ననాటి నుంచే ప్రకృతిని ప్రేమించేవారు. 1979లో ఇండియన్‌ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికయ్యారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో వివిధహోదాల్లో పనిచేసి 2001లో స్వచ్ఛంద పదవీ విరమణ పొందారు. అడవులు, నదులపరిరక్షణ కోసం మనోజ్ అలుపెరుగని కృషి చేశారు. కాలుష్యం బారి నుంచి యమునానదిని కాపాడటమే లక్ష్యంగా 2007లో 'యమున జియే అభియాన్'ను స్థాపించారు. ఆయనపోరాటం ఫలితంగానే జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) 2015లో దశలవారీగాయమునా నది పునరుజ్జీవనానికి పిలుపునిచ్చింది.



7. ప్రభుత్వ విధానాలు

జల్ జీవన్ మిషన్‌తో 4 లక్షల మరణాలను అడ్డుకోవచ్చు

అన్నిగ్రామీణ కుటుంబాలకు సురక్షిత తాగు నీరు అందించడానికికేంద్రప్రభుత్వంచేపట్టినజల్‌జీవన్‌పథకంపూర్తయితే అతిసారం వల్ల కలిగే 4 లక్షల మరణాలనునివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) లెక్కగట్టింది.ఇంతవరకు 62% గ్రామీణ కుటుంబాలకు కొళాయిల ద్వారా సురక్షిత తాగునీటినిఅందిస్తున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో 100 శాతం పల్లెకుటుంబాలకు మంచి నీరు అందిస్తే పారిశుద్ధ్యానికి సంబంధించిన ఐక్యరాజ్యసమితిసుస్థిరాభివృద్ధి లక్ష్యం నెరవేరుతుందని డబ్ల్యూహెచ్‌వో వివరించింది.అతిసార మరణాలను జల్ జీవన్ మిషన్‌తో నివారించడం ద్వారా 10,100 కోట్లడాలర్లు ఆదా అవుతాయని తెలిపింది.

PM SVANIdhi మొబైల్ యాప్

కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన PM SVANIdhi పథకం, మహమ్మారి తీసుకువచ్చిన సవాలు సమయాల్లో భారతదేశంలోని వీధి వ్యాపారులకు కీలకమైన సహాయాన్ని అందించింది. ఇటీవల, ప్రభుత్వం వీధి వ్యాపారులు వారి రుణ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ఆవిష్కరించింది.

మొబైల్ యాప్‌ను ప్రారంభిస్తోంది: గేమ్-ఛేంజర్

PM SVANIdhi పథకం కింద వీధి వ్యాపారుల కోసం మొబైల్ యాప్ ఇటీవల ప్రారంభించబడింది, వినియోగదారు-స్నేహపూర్వక ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. రుణ దరఖాస్తు ప్రక్రియను క్రమబద్ధీకరించడం ద్వారా, యాప్ అనవసరమైన వ్రాతపని మరియు అడ్మినిస్ట్రేటివ్ సంక్లిష్టతలను తొలగిస్తుంది, ఆర్థిక సహాయం కోరుకునే వీధి వ్యాపారులకు సున్నితమైన మరియు సమర్థవంతమైన అనుభవాన్ని అందిస్తుంది.

ఆర్థిక ఒత్తిడి సమయంలో వీధి వ్యాపారులకు సహాయం చేయడం

మహమ్మారి ప్రేరిత ఆర్థిక ఒత్తిడి సమయంలో వీధి వ్యాపారులకు హ్యాండ్‌హోల్డింగ్ మద్దతు అందించడం PM SVANIdhi పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం. అనధికారిక ఆర్థిక వ్యవస్థలో వీధి వ్యాపారులు పోషించే కీలక పాత్రను గుర్తిస్తూ, ఈ పథకం ₹10,000 వర్కింగ్ క్యాపిటల్ కొలేటరల్-ఫ్రీ లోన్‌ను అందిస్తుంది. ఈ ఫైనాన్షియల్ లైఫ్‌లైన్ విక్రేతలు తమ తక్షణ వ్యాపార అవసరాలను తీర్చుకోవడానికి మరియు అనిశ్చిత సమయాల్లో వారి జీవనోపాధిని కొనసాగించడానికి వీలు కల్పిస్తుంది.

వడ్డీ రాయితీ: ఆర్థిక భారాలను తగ్గించడం

PM SVANIdhi పథకం యొక్క ముఖ్యమైన లక్షణాలలో ఒకటి 7% వడ్డీ రాయితీని అందించడం. ఈ సబ్సిడీ వీధి వ్యాపారులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, తద్వారా వారు వారి రుణాలను తిరిగి చెల్లించడం సులభం అవుతుంది. ₹20,000 మరియు ₹50,000 తదుపరి రుణాలు కూడా అందుబాటులో ఉన్నందున, వీధి వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించడానికి మరియు స్థిరీకరించడానికి సహాయపడే పెరిగిన ఆర్థిక వనరులకు ప్రాప్యతను కలిగి ఉన్నారు.

Udyam రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్: అధికారికీకరణను ప్రోత్సహిస్తుంది

చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో ప్రారంభించబడిన ఉద్యమం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, వీధి వ్యాపారుల వ్యాపారాల అధికారికీకరణను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రమాణపత్రం వ్యాపారాన్ని నమోదు చేసే ప్రక్రియను సులభతరం చేస్తుంది మరియు వీధి వ్యాపారులకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ధృవీకరణ పత్రాన్ని పొందడం ద్వారా, విక్రేతలు వివిధ ప్రభుత్వ పథకాలు మరియు క్రెడిట్ సౌకర్యాలకు ప్రాప్యతను పొందుతారు, ఎక్కువ అవకాశాలు మరియు వృద్ధికి తలుపులు తెరుస్తారు.

అసాధారణమైన పనితీరును గుర్తించడం

ప్రధానమంత్రి స్వనిధి పథకం అనేక రుణ సంస్థలు మరియు రాష్ట్రాలు అసాధారణ పనితీరును కనబరిచింది. ఇటీవల, కేంద్ర గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రి హర్దీప్ పూరి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వంటి సంస్థలను వారి విశేషమైన సహకారానికి

సత్కరించారు. వారి మద్దతు మరియు అంకితభావం పథకం యొక్క విజయాన్ని నిర్ధారించడంలో మరియు అవసరమైన వీధి వ్యాపారులను చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాయి.

ప్రభావం మరియు విజయాలు

జూన్ 30, 2023 నాటికి, PM SVANIdhi పథకం ఆకట్టుకునే 48.5 లక్షల రుణ దరఖాస్తులను మంజూరు చేసింది, భారతదేశం అంతటా వీధి వ్యాపారులకు 46.4 లక్షల రుణాలు పంపిణీ చేయబడ్డాయి. ఇది మొత్తం ₹5,795 కోట్ల రుణ వితరణ, వీధి వ్యాపారులకు అవసరమైన ఆర్థిక స్థిరత్వం మరియు సాధికారతను అందిస్తుంది. అంతేకాకుండా, ఈ పథకం 36 లక్షల కంటే ఎక్కువ మంది వీధి వ్యాపారుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసింది, వారికి సవాలుతో కూడిన ఆర్థిక దృశ్యంలో తమ వ్యాపారాలను కొనసాగించడానికి మరియు అభివృద్ధి చేయడానికి అవకాశాన్ని అందిస్తుంది.

షిప్ బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ (SBFA)

షిప్ బిల్డింగ్ సబ్సిడీ పథకాన్ని పునరుద్ధరించడం ద్వారా భారతదేశం తన సముద్ర రంగాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేసింది. భారతదేశం తయారు చేసిన నౌకలు ఇతర దేశాలలో తయారు చేయబడిన వాటితో పోటీపడేలా చేసే లక్ష్యంతో ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లు మరియు సముద్రగర్భ కేబుల్ లేయింగ్‌లలో ఉపయోగించే నౌకలకు సబ్సిడీలను అందించడం ఈ పథకం లక్ష్యం.

ప్రత్యేక నౌకలకు ఆర్థిక సహాయం

షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ (SBFA) కింద, భారతీయ షిప్‌యార్డ్‌లు వారు నిర్మించే ప్రతి ప్రత్యేక నౌకకు కాంట్రాక్ట్ ధరలో 20% లేదా సరసమైన ధర (ఏది తక్కువైతే అది) వరకు ఆర్థిక సహాయం పొందవచ్చు. ఈ ఆర్థిక సహాయం షిప్‌యార్డ్‌లు తమ సామర్థ్యాలను పెంచుకోవడానికి మరియు ప్రపంచ మార్కెట్‌లో సమర్థవంతంగా పోటీ పడేందుకు వీలు కల్పిస్తుంది.

గ్రోయింగ్ పార్టిసిపేషన్

L&T షిప్‌బిల్డింగ్ లిమిటెడ్, కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, టిటాగర్ వ్యాగన్స్ లిమిటెడ్ మరియు గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ వంటి ప్రఖ్యాత కంపెనీలతో సహా మొత్తం 21 షిప్‌యార్డ్‌లు ఈ పథకం కింద ఇప్పటికే నమోదు చేసుకున్నాయి. ఈ విస్తృత భాగస్వామ్యం ఈ పథకాన్ని స్వీకరించడానికి పరిశ్రమ యొక్క ఆసక్తి మరియు సంసిద్ధతను సూచిస్తుంది.

విస్తరించిన పరిధి

పునరుద్ధరించబడిన పథకం ఇప్పుడు విస్తృత శ్రేణి ప్రత్యేక నౌకలకు మద్దతును కలిగి ఉంది. విండ్ టర్బైన్ ఇన్‌స్టాలేషన్ నాళాలు మరియు స్వీయ-చోదక సెమీ-సబ్‌మెర్సిబుల్ హెవీ లిఫ్ట్ మరియు భారీ రవాణా నౌకలతో పాటు, ఈ పథకం పవన క్షేత్ర సేవ మరియు నిర్వహణ నాళాలు, అలాగే కేబుల్ వేసే నాళాలు కూడా వర్తిస్తుంది. ఈ విస్తరణ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను మరియు వాటికి మద్దతుగా సమర్థవంతమైన మౌలిక సదుపాయాల అవసరాన్ని ప్రతిబింబిస్తుంది.

విభిన్న నౌకల రకాలు

పవన శక్తి నాళాలు కాకుండా, ఈ పథకం ఇతర రకాల నౌకలకు కూడా తన మద్దతును అందిస్తుంది. ఇందులో ద్రవీకృత సహజ వాయువు (LNG) మరియు ద్రవీకృత పెట్రోలియం వాయువును మోసే నాళాలు, రసాయన ట్యాంకర్లు మరియు ఫ్లోటింగ్ లేదా సబ్‌మెర్సిబుల్ డ్రిల్లింగ్ లేదా ఉత్పత్తి ప్లాట్‌ఫారమ్‌లు ఉన్నాయి. వివిధ నౌకల వర్గాలను చేర్చడం ద్వారా, ఈ పథకం సముద్ర అవసరాల యొక్క విస్తృత వర్ణపటాన్ని అందిస్తుంది.

పాలసీ అమలు మరియు కాలపరిమితి

పాలసీ మార్గదర్శకాలు ఏప్రిల్ 1, 2016 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ విధానం ఏప్రిల్ 1, 2016 మరియు మార్చి 31, 2026 మధ్య సంతకం చేసిన షిప్‌బిల్డింగ్ ఒప్పందాలకు వర్తిస్తుంది, షిప్‌యార్డ్‌లు స్కీమ్‌ను ప్రభావితం చేయడానికి మరియు వృద్ధికి దోహదపడటానికి గణనీయమైన విండోను అందిస్తుంది.

ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ పాటెన్షియల్‌ను ప్రోత్సహిస్తోంది

భారత తీరప్రాంతం వెంబడి ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ సంభావ్యతను అంచనా వేస్తున్న నేపథ్యంలో తాజా అభివృద్ధి గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లు మరియు సముద్రగర్భంలో కేబుల్ వేయడంలో పాల్గొనే నౌకలకు రాయితీలను అందించడం ద్వారా, ఈ పథకం పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని విస్తరించడం మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం అనే దేశం యొక్క లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుంది.

8. క్రీడలు

ప్రత్యేక ఒలింపిక్స్‌లో భారత్‌కు 157 పతకాలు

ప్రత్యేకఒలింపిక్స్ ప్రపంచ వేసవి క్రీడల్లో భారత్ పతకాల సంఖ్య 157కు చేరుకుంది.అందులో 66 స్వర్ణాలు, 50 రజతాలు, 41 కాంస్య పతకాలు ఉన్నాయి. ఒక్కరోజే భారతస్కేటర్లు 2 స్వర్ణాలు, 3 రజతాలు సొంతం చేసుకున్నారు. రోలర్ స్కేటర్లుఆర్యన్ (300 మీటర్లు), దీపేన్ (1000 మీ) బంగారు పతకాలు గెలుచుకున్నారు.భారత పురుషుల మిక్స్‌డ్ 5×5 బాస్కెట్‌బాల్ జట్టు 6–3తో పోర్చుగల్‌నుఓడించి స్వర్ణం సాధించింది. భారత మహిళల 5×5 బాస్కెట్‌బాల్ జట్టు రజతంనెగ్గింది. మహిళల వాలీబాల్‌లో యూఏఈపై విజయంతో భారత్ బంగారు పతకం కైవసంచేసుకుంది. భారత పురుషుల వాలీబాల్ జట్టు కాంస్యం నెగ్గింది. టెన్నిస్‌లోపురుషుల సింగిల్స్ (లెవెల్–5)లో స్వరాజ్‌సింగ్ రజతం సాధించాడు. మహిళలహ్యాండ్‌బాల్‌లో భారత జట్టు రజతం గెలుచుకుంది.

ఏసీబీఎస్ టీమ్ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో భారత 'బి' జట్టుకు స్వర్ణం

ఏసీబీఎస్‌టీమ్ స్నూకర్ ఛాంపియన్‌షిప్‌లో కమల్ చావ్లా, బ్రిజేశ్ దమాని, స్పర్శ్‌ఫెర్వానిలతో కూడిన భారత 'బి' జట్టు స్వర్ణం గెలుచుకుంది. టెహ్రాన్ (ఇరాన్)లో జరుగుతున్న టోర్నీలో ఫైనల్లో భారత జట్టు 3–2తో హాంకాంగ్ చైనాపైవిజయం సాధించింది. సెమీస్‌లో భారత్ 3–2తో అఫ్గానిస్థాన్‌పై నెగ్గగాహాంకాంగ్ చైనా 3–1తో మలేసియాను ఓడించింది. భారత 'ఎ' జట్టుక్వార్టర్‌ఫైనల్లో ఓడిపోయింది.

అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం గుర్తింపు రద్దు

అంతర్జాతీయబాక్సింగ్ సంఘం (ఐబీఏ) గుర్తింపును ఐఓసీ రద్దు చేసింది. ఐబీఏ, అంతర్జాతీయఒలింపిక్ సంఘం (ఐఓసీ) మధ్య చాలా కాలంగా వివాదం నడుస్తోంది. బాక్సింగ్‌సంఘం తమ సూచనలను పెడచెవిన పెట్టడంతో ఐఓసీ చర్యలకు దిగింది. అయితే 2024 పారిస్ క్రీడల్లో ఒలింపిక్ క్రీడగా బాక్సింగ్ హోదా కొనసాగుతుంది.ఓటింగ్‌లో రద్దుకు అనుకూలంగా 69 దేశాలు ఓటు వేశాయి. ఒక్క దేశం మాత్రమేవ్యతిరేకంగా ఓటు వేసింది. పది సభ్య దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.ఉజ్బెకిస్థాన్, రష్యాలకు చెందిన అధ్యక్షుల హయాంలో ఐబీఏ పరిపాలన తీరుపైఐఓసీకి ప్రధానంగా అభ్యంతరాలు ఉన్నాయి. ఐబీఏ ఆర్థిక వ్యవహారాతో పాటుజడ్జింగ్‌లో నిజాయతీపై కూడా ఐఓసీకి అనుమానాలున్నాయి. ఐఓసీ ఇప్పటికే ఐబీఏప్రమేయం లేకుండానే పారిస్ ఒలింపిక్స్‌కు సంబంధించిన బాక్సింగ్ పోటీలనుపర్యవేక్షిస్తోంది. టోక్యో ఒలింపిక్స్‌లోనూ అలాగే చేసింది.

ప్రత్యేక ఒలింపిక్స్‌లో భారత్‌కు 55 పతకాలు

ప్రత్యేకఒలింపిక్స్ ప్రపంచ వేసవి క్రీడల్లో భారత్ పతకాల సంఖ్య 50 దాటింది.పోటీలు ముగిసేసరికి భారత్ 55 పతకాలు సాధించింది. అందులో 15 స్వర్ణ, 27 రజత, 13 కాంస్య పతకాలున్నాయి. ఒక్కరోజే స్విమ్మింగ్‌లో అయిదు (3 స్వర్ణ, 1 రజత, 1 కాంస్య), సైక్లింగ్‌లో ఆరు (3 స్వర్ణ, 2 రజత, ఒక కాంస్య) పతకాలులభించాయి. అథ్లెటిక్స్, సైక్లింగ్, పవర్ లిఫ్టింగ్, రోలర్ స్కేటింగ్, స్విమ్మింగ్ విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయి.

వర్ధమాన మహిళల ఆసియా కప్ క్రికెట్ టోర్నీ విజేతగా భారత్

స్పిన్నర్లుశ్రేయాంక పాటిల్ (4/13), మన్నత్ కశ్యప్ (3/20) విజృంభించడంతో వర్ధమానమహిళల ఆసియా కప్ క్రికెట్ టోర్నీలో భారత అండర్–23 జట్టు విజేతగానిలిచింది. ఫైనల్లో భారత్ 31 పరుగుల ఆధిక్యంతో బంగ్లాదేశ్‌పై విజయంసాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 127 పరుగులు రాబట్టింది. అనంతరం బంగ్లాదేశ్ 19.2 ఓవర్లలో 96 పరుగులకు ఆలౌటైంది. శాంతి రాణి (13), శోభన మోస్తారీ (16), నహిద అక్తర్ (17 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు సాధించారు. భారత బౌలర్లలో శ్రేయాంక, మన్నత్, కనిక (2/23), టిటస్ సాధు (1/14) సత్తాచాటి భారత్‌కు విజయాన్నిఅందించారు. శ్రేయాంకకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.

200వ అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడిన తొలి పురుష అథ్లెట్‌గా రొనాల్డో రికార్డు

ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడైన క్రిస్టియానో రొనాల్డో మరో ఘనతనుఅందుకున్నాడు. అతను 200వ అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడిన తొలి పురుషఅథ్లెట్‌గా రికార్డులకెక్కాడు. ఐస్‌ల్యాండ్‌తో జరిగిన యూరోపియన్‌ఛాంపియన్‌షిప్ అర్హత మ్యాచ్‌లో బరిలోకి దిగిన అతను పోర్చుగల్‌నుగెలిపించాడు. మ్యాచ్‌లో రొనాల్డో సాధించిన ఏకైక గోల్‌తో పోర్చుగల్ 1-0తోఐస్‌లాండ్‌ను ఓడించింది. ప్రథమార్ధంలోనే కాక రెండో అర్ధంలోనూ చాలాసేపురెండు జట్లూ స్కోర్ చేయలేకపోయాయి. మ్యాచ్ డ్రా అని అంతా ఒక నిర్ణయానికివచ్చేశాక 89వ నిమిషంలో రొనాల్డో గోల్ కొట్టి జట్టును గెలిపించి తన 200వమ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకున్నాడు. రొనాల్డోకిది 123వ అంతర్జాతీయ గోల్. ఈమ్యాచ్ ఆరంభానికి ముందు గిన్నిస్ రికార్డుల సంస్థ అతణ్ని సత్కరించింది.

ఆసియా ఫుట్‌బాల్‌లో ఛెత్రికి రెండో స్థానం

ఆసియాఫుట్‌బాల్‌లో అత్యధిక అంతర్జాతీయ గోల్స్ సాధించిన ఆటగాళ్లలో భారతకెప్టెన్ సునీల్ ఛెత్రి రెండో స్థానానికి చేరుకున్నాడు. పాకిస్థాన్‌తోశాఫ్ కప్ మ్యాచ్‌లో హ్యాట్రిక్ సాధించడంతో అతడి గోల్స్ సంఖ్య 90కిపెరిగింది. అతడికిది 138వ మ్యాచ్. మొక్తార్ దహారి (మలేసియా)ను అతనుఅధిగమించాడు. దహారి 142 మ్యాచ్‌ల్లో 89 గోల్స్ సాధించాడు. ఇరాన్ ఆటగాడుఅలీ డాయ్ 149 మ్యాచ్‌ల్లో 109 గోల్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోనే అశ్విన్

భారతఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నంబర్ వన్ టెస్టు బౌలర్‌గాకొనసాగుతున్నాడు. ఐసీసీ తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో అతడు 860 పాయింట్లతోఅగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇటీవల ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌ఫైనల్లో అశ్విన్‌కు ఆడే అవకాశం దక్కని సంగతి తెలిసిందే. 829 పాయింట్లతోఅండర్సన్ రెండో స్థానంలో ఉన్నాడు. బుమ్రా (772), జడేజా (765) 8, 9వస్థానాల్లో నిలిచారు.

బ్యాటర్లర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లి (700) ఒక ర్యాంకు నష్టపోయి 14వ స్థానానికిచేరుకున్నాడు. రోహిత్ శర్మ (729) 12వ స్థానంలో ఉన్నాడు. పుజారా 25వర్యాంకులో కొనసాగుతున్నాడు. భారత్ నుంచి ఒక్క రిషబ్ పంత్ (10వ) మాత్రమేటాప్-10లో ఉన్నాడు. అతడి ఖాతాలో 758 పాయింట్లు ఉన్నాయి. యాషెస్ తొలిటెస్టులో రాణించిన జో రూట్ (887) లబుషేన్‌ను వెనక్కి నెట్టి నంబర్‌వన్‌బ్యాటర్‌గా నిలిచాడు. అతడు అయిదు స్థానాలు ఎగబాకాడు. లబుషేన్ (877) మూడోస్థానానికి పడిపోయాడు. విలియమ్సన్ (883) రెండో స్థానంలో ఉన్నాడు.

స్పీడ్ చెస్ టైటిల్ గుకేశ్ సొంతం

భారతయువ గ్రాండ్‌మాస్టర్ గుకేశ్ మరో టైటిల్‌ను ఖాతాలో వేసుకున్నాడు.జూనియర్ స్పీడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అతడు విజేతగా నిలిచాడు. ఫైనల్లోగుకేశ్ 17.5-10.5తో రోనక్ సద్వానీపై విజయం సాధించాడు. తుది పోరులో తొలిమూడు గేమ్‌లలో ఒక డ్రాతో పాటు రెండింట్లో ఓడిన 17 ఏళ్ల గుకేశ్ బలంగాపుంజుకుని టైటిల్ కైవసం చేసుకున్నాడు. ఈ టోర్నీలో క్వార్టర్స్‌లో ఇమిన్‌ఒహన్‌యాన్ (ఆర్మేనియా), సెమీస్‌లో సహచరుడు ప్రణవ్‌పై గుకేశ్ పైచేయిసాధించాడు.

జాతీయ అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్‌లో ఉత్తమ అథ్లెట్‌గా జ్యోతి

జాతీయఅంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో ఉత్తమ మహిళా అథ్లెట్‌గాఆంధ్రప్రదేశ్ అమ్మాయి జ్యోతి యర్రాజి నిలిచింది. 100 మీ. పరుగుతో పాటు 100 మీ. హర్డిల్స్‌లోనూ ఆమె స్వర్ణాలు గెలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు భారతఅగ్రశ్రేణి షాట్‌పుట్ అథ్లెట్ తజిందర్ పాల్ తన పేరిటే ఉన్న ఆసియారికార్డును మెరుగుపర్చడంతో పాటు ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కూఅర్హత సాధించాడు. 28 ఏళ్ల ఈ పంజాబ్ అథ్లెట్ గుండును 21.77 మీటర్ల దూరంవిసిరి పసిడి నెగ్గాడు. ఈ క్రమంలో 2021లో తానే నెలకొల్పిన ఆసియా రికార్డు (21.49 మీ.)ను అధిగమించాడు. అంతే కాకుండా ప్రపంచ అథ్లెటిక్స్‌ఛాంపియన్‌షిప్స్ (21.40 మీ.), ఆసియా క్రీడల (19 మీ.) అర్హత మార్కునూఅందుకున్నాడు.

లాంగ్‌జంప్‌లోస్టార్ అథ్లెట్ మురళీ శ్రీశంకర్ (కేరళ) 8.29 మీటర్ల ఉత్తమ ప్రదర్శనతోబంగారు పతకం గెలిచాడు. అతనితో పాటు రజతం గెలిచిన జెస్విన్ అల్డ్రిన్ (తమిళనాడు - 7.98 మీ.) కూడా ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని (7.95 మీ.) అందుకున్నాడు. మహిళల లాంగ్‌జంప్‌లో ఆన్సీ సోజన్ (కేరళ

– 6.51 మీ.), షైలిసింగ్ (ఉత్తరప్రదేశ్ – 6.49 మీ.) కూడా ఆసియా క్రీడలకు అర్హత సాధించారు.పురుషుల జావెలిన్ త్రోలో రోహిత్ (ఉత్తరప్రదేశ్ – 83.28 మీ.), కిశోర్ (ఒడిషా – 82.87 మీ.), శివ్‌పాల్ (ఉత్తరప్రదేశ్ – 81.96 మీ.), మహిళల 800 మీ. పరుగులో కేఎం చందా (2:03.82 ని), హర్మిలన్ (2:04.04 ని), దీక్ష (2:04.35 ని) కూడా ఆసియా క్రీడల అర్హత మార్కును దాటారు. మహిళల జావెలిన్‌త్రోలో అన్నురాణి (58.22 మీ.) పసిడితో పాటు ఆసియా క్రీడల బెర్తుదక్కించుకుంది. పురుషుల 200 మీ. పరుగులో అమ్లాన్ (20.71 సె) ఛాంపియన్‌గానిలిచినా ఆసియా క్రీడల అర్హత మార్కు (20.61 సె)ను అందుకోలేకపోయాడు.

ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో అశ్విని జోడీకి టైటిల్

నాన్‌టేస్‌ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో అశ్విని పొన్నప్ప –తనీషా క్రాస్టో టైటిల్ నెగ్గారు. మహిళల డబుల్స్ ఫైనల్లో అశ్విని ద్వయం 21–15, 21–14తో హంగ్ జు – లిన్ యు (చైనీస్ తైపీ) జంటపై నెగ్గింది.

సాత్విక్ - చిరాగ్‌లదే ఇండోనేసియా ఓపెన్ టైటిల్

భారతస్టార్ డబుల్స్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ – చిరాగ్ శెట్టిగొప్ప ఘనత సాధించారు. ఇండోనేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నీలోవిజేతగా నిలిచింది. బీడబ్ల్యూఎఫ్ సూపర్ 1000 టైటిల్ సాధించిన తొలి భారతజోడీగా రికార్డు నెలకొల్పింది. ఈ మేరకు పురుషుల డబుల్స్ ఫైనల్లోసాత్విక్ – చిరాగ్ జోడీ 21–17, 21–18తో ప్రపంచ ఛాంపియన్స్, రెండో సీడ్‌ఆరోన్ చియా – సో వూయ్ యిక్ (మలేసియా) జంటను ఓడించింది. నిరుడుబర్మింగ్‌హామ్ కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోకాంస్య పతకాలతో సత్తాచాటిన సాత్విక్ – చిరాగ్ జోడీ ఇప్పుడు తమ కెరీర్‌లోమొదటి సూపర్ 1000 టైటిల్‌తో అదరగొట్టింది.

ఈజిప్ట్‌దే స్క్వాష్ ప్రపంచకప్

భారత్‌వేదికగా నిర్వహించిన ఎస్‌డీఏటీ డబ్ల్యూఎస్ఎఫ్ స్క్వాష్ ప్రపంచకప్‌నుఈజిప్ట్ కైవసం చేసుకుంది. ఫైనల్లో ఆ జట్టు 2–1తో మలేసియాను ఓడించింది. ఈపోరులో ఈజిప్ట్ ఆరంభంలో 0–1తో వెనుకబడి ఆ తర్వాత పుంజుకుని గెలవడం విశేషం.తొలి గేమ్‌లో జిన్ యింగ్ 7–4, 7–5, 7–6తో కెంజీ అయ్‌మన్‌ను ఓడించిమలేసియాకు ఆధిక్యాన్ని అందించాడు. కానీ అలీ అబూ 7–3, 7–6, 7–4తో డారెన్‌ప్రాగాసమ్‌పై నెగ్గి ఈజిప్ట్‌ను పోటీలోకి తెచ్చాడు. నిర్ణయాత్మక మూడోగేమ్‌లో ఫరోజ్ 7–4, 7–5, 6–7, 7–6తో ఐరా అజ్మాన్‌పై గెలిచి ఈజిప్ట్‌కుకప్ అందించాడు. సెమీఫైనల్లో ఓడిన భారత జట్టు జపాన్‌తో కలిసి ఉమ్మడిగా మూడోస్థానంలో నిలిచింది. సెమీస్‌లో రెండో సీడ్ భారత్ మలేసియాకు తలొంచినసంగతి తెలిసిందే. 5–6 స్థానాల ప్లేఆఫ్స్‌లో ఆస్ట్రేలియా 2–1తో కొలంబియాపై 7–8 స్థానాల ప్లేఆఫ్స్‌లో దక్షిణాఫ్రికా 2–1తో హాంకాంగ్‌పై విజయంసాధించాయి.

ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్ భారత్ సొంతం

ఇంటర్‌కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్‌ను భారత్ సొంతం చేసుకుంది. ఈ మేరకు జరిగినఫైనల్లో 2–0 గోల్స్‌తో లెబనాన్‌ను ఓడించింది. కెప్టెన్ సునీల్ ఛెత్రి ఓమెరుపు గోల్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. తొలి అర్ధభాగంలో భారత్ – లెబనాన్ హోరాహోరీగా తలపడడంతో గోల్స్ పడలేదు. విరామం తర్వాత ఒకనిమిషానికే ఛెత్రి (46వ) బంతిని నెట్‌లోకి పంపి భారత్‌ను ఆధిక్యంలోనిలిపాడు. ఆఖరి వరకు లెబనాన్‌ను గోల్ కొట్టనీయకుండా కాచుకున్న భారత్ ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది.

భారత జూనియర్ అథ్లెటిక్స్ ప్రధాన కోచ్‌గా రమేశ్

ద్రోణాచార్యఅవార్డు గ్రహీత, తెలంగాణకు చెందిన ప్రముఖ అథ్లెటిక్స్ కోచ్ నాగపురిరమేశ్ మరో ఘనతను అందుకున్నాడు. భారత జూనియర్ అథ్లెటిక్స్ జట్టుకు ఆయనప్రధాన కోచ్‌గా నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) అధికారికంగా ప్రకటించింది. సాయ్ హైదరాబాద్‌కు చెందిన సీనియర్‌అథ్లెటిక్స్ కోచ్ అయిన రమేశ్‌ను, కమల్ అలీ ఖాన్ స్థానంలో జూనియర్‌అథ్లెటిక్స్ జట్టుకు ప్రధాన కోచ్‌గా నియమిస్తున్నట్లు ఏఎఫ్ఐవెల్లడించింది. తెలంగాణ నుంచి జూనియర్ అథ్లెటిక్స్ ప్రధాన కోచ్‌గాబాధ్యతలు చేపట్టనున్న తొలి వ్యక్తి రమేశ్ కావడం విశేషం.

ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మళ్లీ నంబర్‌వన్‌గా జకోవిచ్

దిగ్గజటెన్నిస్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ మళ్లీ ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచాడు.ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గి, 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో చరిత్ర సృష్టించినజకోవిచ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో

అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈమేరకు ప్రకటించిన ఏటీపీ ర్యాంకింగ్స్‌లో కార్లోస్ అల్కరాస్ (స్పెయిన్)నువెనక్కి నెట్టి ప్రథమ స్థానం సాధించాడు. అల్కరాస్ 2, డానియెల్‌మెద్వెదెవ్ (రష్యా) 3, కాస్పర్ రూడ్ (నార్వే) 4 ర్యాంకుల్లోఉన్నారు.

ఫ్రెంచ్‌ఓపెన్ మహిళల సింగిల్స్ విజేతఇగా స్వైటెక్ (పోలెండ్) డబ్ల్యూటీఏర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. గత ఏడాది ఏప్రిల్‌నుంచి స్వైటెక్ నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతోంది. సబలెంకా (బెలారస్) 2, రిబకినా (కజకిస్తాన్) 3, కరోలిన్ గార్సియా (ఫ్రాన్స్) 4 ర్యాంకులుసాధించారు.

వింబుల్డన్ ప్రైజ్‌మనీ 11 శాతం పెంపు

వింబుల్డన్‌గ్రాండ్‌స్లామ్ ప్రైజ్‌మనీ 11 శాతం పెరిగింది. ఈ ఏడాది వింబుల్డన్‌లో 56.5 మిలియన్ డాలర్లు (సుమారు రూ.464 కోట్లు) ప్రైజ్‌మనీగా ఇవ్వనున్నట్లుఆల్ ఇంగ్లాండ్ క్లబ్ ప్రకటించింది. పురుషులు, మహిళల సింగిల్స్‌లో ఒక్కోవిజేతకు 3 మిలియన్ డాలర్లు (సుమారు రూ.24.60 కోట్లు) దక్కనున్నాయి. తొలిరౌండ్లో ఓడిన క్రీడాకారులకు ఒక్కొక్కరికి 69,500 మిలియన్ డాలర్లు (సుమారురూ.57 లక్షలు) లభిస్తాయి.

అండర్-17 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ విజేతగా భారత్

అండర్–17 మహిళల ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను భారత జట్టు గెలుచుకుంది. ఈఛాంపియన్‌షిప్‌లో భారత యువ మహిళా రెజ్లర్లు మొత్తంగా 7 స్వర్ణాలు, 6 రజతాలు, 4 కాంస్యాలతో అగ్రస్థానంలో నిలిచారు. తొలి రెండు రోజుల్లో పదిపతకాలు సాధించిన భారత రెజ్లర్లు చివరి రోజున ఏడు పతకాలు సాధించారు. పురుషుల 43 కిలోల విభాగంలో ప్రవీణ్, మహిళల 57 కిలోల విభాగంలో నేహా, మహిళల 73 కిలోలవిభాగంలో కాజల్, 65 కిలోల విభాగంలో శిక్ష స్వర్ణాలు సాధించగా, సౌరభ్‌కురజతం, నరేందర్‌కు కాంస్యం దక్కాయి.

ఫిఫా అండర్-20 ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఛాంపియన్‌గా ఉరుగ్వే

ఫిఫాఅండర్–20 ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో ఉరుగ్వే విజేతగా నిలిచింది. ఫైనల్లో ఆజట్టు 1–0తో ఇటలీని ఓడించింది. ఆరంభం నుంచి రెండు జట్లు హోరాహోరీగాతలపడడంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ అవకాశాలు వచ్చినా ఉరుగ్వే –ఇటలీ ఫినిషింగ్ చేయలేకపోయాయి. ప్రథమార్థం గడిచి రెండో అర్ధభాగం ఆఖరి వరకువచ్చినా ఒక్క గోల్ కూడా పడలేదు. దీంతో మ్యాచ్ అదనపు సమయంలోకి వెళ్లేలాకనిపించింది. అయితే 86వ నిమిషంలో మెరుపులా దూసుకొచ్చిన లూసియానోరోడ్రిగ్జ్ తలతో గోల్ చేసి ఉరుగ్వేను ఆధిక్యంలో నిలిపాడు. ఈ మేరకుఉరుగ్వే తొలిసారి కప్‌ను సొంతం చేసుకుంది.

ఈకప్‌లో ఏడు గోల్స్ కొట్టిన కాసాడెయ్ ఫైనల్లో విఫలం కావడం ఇటలీని దెబ్బకొట్టింది. ఈ టోర్నీలో గత అయిదు పర్యాయాల్లో విజేతగా నిలిచిన తొలిఐరోపాయేతర జట్టు ఉరుగ్వేనే. చివరిగా దక్షిణ అమెరికా నుంచి బ్రెజిల్ (2011) ట్రోఫీ గెలిచింది. ఈసారి ఫిఫా సీనియర్ ప్రపంచకప్‌ను కూడా దక్షిణ అమెరికాజట్టే (అర్జెంటీనా) నెగ్గిన సంగతి తెలిసిందే.

23వ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌తో జకోవిచ్ రికార్డు

టెన్నిస్‌దిగ్గజం జకోవిచ్ సాధించాడు. ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌తో నాదల్ (22)నువెనక్కినెట్టి అత్యధిక గ్రాండ్‌స్లామ్ విజయాలతో చరిత్ర సృష్టించాడు.పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఈ 36 ఏళ్ల ఆటగాడు 7–6 (7–1), 6–3, 7–5 తేడాతోనాలుగో సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే)ను ఓడించాడు. రెండో గేమ్‌లో బ్రేక్‌సాధించి, ఆపై 4–1తో నిలిచిన జకోవిచ్, రూడ్‌కు కోలుకునే అవకాశం ఇవ్వలేదు. తనసర్వీస్‌లను నిలబెట్టుకుని సెట్ దక్కించుకున్నాడు. మూడో సెట్లో రూడ్‌పుంజుకున్నాడు. ఇద్దరూ తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంతో స్కోరు 5–5తోసమమైంది. అక్కడి నుంచి జకో మాయ మళ్లీ మొదలైంది. తర్వాతి గేమ్‌లో ఒక్కపాయింట్ కూడా కోల్పోకుండా ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన అతను, ఆపైతన సర్వీస్ నిలబెట్టుకుని మ్యాచ్ సొంతం చేసుకున్నాడు.

ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన పెద్ద వయస్సు (36 ఏళ్ల 20 రోజులు) ఆటగాడిగా జకోవిచ్ నిలిచాడు.

టెన్నిస్‌చరిత్రలో ప్రతి గ్రాండ్‌స్లామ్‌ను కనీసం మూడు సార్లు గెలిచిన తొలిఆటగాడిగా జకోవిచ్ చరిత్ర సృష్టించాడు. అతను ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో 10, వింబుల్డన్‌లో 7, యుఎస్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లలో మూడేసి టైటిళ్లుగెలిచాడు.

జకోవిచ్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు 23.

పురుషులసింగిల్స్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్ విజయాల జాబితాలో అగ్రస్థానానికిచేరుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను 10 (2008, 2011, 2012, 2013, 2015, 2016, 2019,

2020, 2021, 2023) సార్లు, వింబుల్డన్‌ను 7 (2011, 2014, 2015, 2018, 2019, 2021, 2022) సార్లు, యుఎస్ ఓపెన్ (2011, 2015, 2018), ఫ్రెంచ్ ఓపెన్ (2016, 2021, 2023) ను మూడేసి సార్లుగెలిచాడు. నాదల్ (22), ఫెదరర్ (20) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ఓవరాల్ టైటిళ్లలో అతను సెరెనా (23)ను సమం చేశాడు. మార్గరెట్ (24) నంబర్‌వన్‌గా కొనసాగుతోంది.

ఆసియా కప్ భారత్ సొంతం

మహిళలజూనియర్ ఆసియా కప్ హాకీ టైటిల్‌ను భారత్ చేజిక్కించుకుంది. ఫైనల్లోప్రీతి బృందం 2–1 గోల్స్‌తో నాలుగుసార్లు ఛాంపియన్ దక్షిణ కొరియానుఓడించింది. రెండు జట్లు హోరాహోరీగా తలపడడంతో తొలి క్వార్టర్‌లో గోల్స్‌పడలేదు. కానీ 22వ నిమిషంలో అన్ను పెనాల్టీని గోల్‌గా మలిచి భారత్‌నుఆధిక్యంలో నిలిపింది. కానీ మూడు నిమిషాల్లోనే కొరియా స్కోరు సమం చేసింది.పార్క్ సియో (25వ) ఓ ఫీల్డ్ గోల్ కొట్టి కొరియా ఖాతా తెరిచింది. మూడోక్వార్టర్‌లో భారత్ మళ్లీ పుంజుకుంది. నీలమ్ (41వ) బంతిని లక్ష్యానికిచేర్చి జట్టును ఆధిక్యంలో నిలిపింది. ఆ తర్వాత చివరి దాకా మళ్లీ కొరియాకుఅవకాశం ఇవ్వకుండా ఆడిన భారత్ విజేతగా నిలిచింది. ఆసియాకప్ గెలవడంభారత్‌కు ఇదే తొలిసారి. ఈ క్రమంలో ఈ ఏడాది చిలీలో జరిగే జూనియర్‌ప్రపంచకప్ బెర్తును కూడా దక్కించుకుంది. జట్టు సభ్యులకు రూ.2 లక్షలచొప్పున హాకీ ఇండియా నజరానా ప్రకటించింది.

స్వైటెక్‌కు మూడో ఫ్రెంచ్ టైటిల్

ప్రపంచనంబర్‌వన్ స్వైటెక్ ఫ్రెంచ్ ఓపెన్‌ను మరోసారి సాధించింది. మహిళలసింగిల్స్ ఫైనల్లో స్వైటెక్ 6–2, 5–7, 6–4తో కరోలినా ముచోవా (చెక్‌రిపబ్లిక్)ను ఓడించింది. ఈ మ్యాచ్ ఆరంభంలో స్వైటెక్ దూకుడు చూస్తేఫైనల్ ఏకపక్షం అయ్యేలా కనిపించింది. తొలి సెట్ గెలిచి, రెండో సెట్లో 3–0తో తిరుగులేని ఆధిక్యంలో ఉన్న స్వైటెక్ ఛాంపియన్‌షిప్ గెలిచేందుకుమూడు గేమ్‌ల దూరంలో నిలిచింది. పదో గేమ్‌లో 15–40తో వెనుకబడిన సమయంలోముచోవా డబుల్ ఫాల్ట్ చేయడంతో ఇగా సెట్‌తో పాటు టైటిల్‌నుగెలిచింది.

మిక్స్‌డ్‌డబుల్స్ టైటిల్‌ను కాట్లో (జపాన్) – పజ్ (జర్మనీ) జోడీ నెగ్గింది.ఫైనల్లో ఈ జోడీ 4–6, 6–4, 10–6తో ఆండ్రెస్కూ (కెనడా) – మైకేల్ వీనస్ (ఆస్ట్రేలియా)ను ఓడించింది.

మోనికాసెలెస్ తర్వాత వరుసగా రెండు ఫ్రెంచ్ టైటిళ్లు గెలిచిన పిన్న వయస్కురాలుఇగానే (22 ఏళ్లు). సెరెనా తర్వాత ఈ వయసులో 4 గ్రాండ్‌స్లామ్‌లు నెగ్గిందికూడా స్వైటెకే.

స్వైటెక్ సాధించిన గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు 4.మూడు ఫ్రెంచ్ ఓపెన్ (2020, 2022, 2023), యుఎస్ ఓపెన్ (2022) ఆమె ఖాతాలో ఉన్నాయి

2007లో హెనిన్ (బెల్జియం) తర్వాత రొలాండ్ గారోస్‌లో టైటిల్ నిలబెట్టుకున్న ఘనత స్వైటెక్‌దే.

అత్యంత విజయవంతమైన స్పిన్నర్‌గా జడేజా రికార్డు

రవీంద్ర జడేజా రికార్డు సృష్టించాడు. బిషన్‌సింగ్ బేడీని అధిగమించి అత్యంత విజయవంతమైన భారత ఎడమ చేతి వాటంస్పిన్నర్‌గా నిలిచాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ మూడో రోజు ఆటలో స్మిత్, ట్రావిస్ హెడ్‌లను ఔట్ చేయడం ద్వారా అతడు ఈ ఘనత సాధించాడు. జడేజా తొలిఇన్నింగ్స్‌లో ఒక వికెట్ సహా ఈ మ్యాచ్‌లో మొత్తం నాలుగు వికెట్లుపడగొట్టాడు. అతడి ఖాతాలో ప్రస్తుతం 268 వికెట్లు ఉన్నాయి. బేడీ 67 టెస్టుల్లో 266 వికెట్లు చేజిక్కించుకున్నాడు.

టెస్ట్‌క్రికెట్లో అత్యధిక లక్ష్య ఛేదన రికార్డు వెస్టిండీస్ పేరిట ఉంది.2003లోఆ జట్టు ఆస్ట్రేలియాపై 418 పరుగులు ఛేదించి గెలిచింది.

భారత్‌దే హాకీ జూనియర్ ఆసియా కప్

జూనియర్‌పురుషుల హాకీ ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ పాకిస్థాన్‌నుచిత్తుచేసి నాలుగో టైటిల్ నెగ్గింది. ఈ టోర్నీ చరిత్రలో అత్యధిక సార్లుట్రోఫీ నెగ్గిన భారత జట్టుగా రికార్డు సృష్టించింది. మూడు టైటిళ్లతో పాక్‌రెండో స్థానానికి పరిమితమైంది. ఫైనల్లో భారత్ 2–1 తేడాతో పాక్‌పై విజయంసాధించింది. అంగద్ వీర్ సింగ్ (13వ నిమిషంలో), అరిజీత్ సింగ్ (20వ) చెరో గోల్‌తో జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. ప్రత్యర్థి తరపున అలీబషారత్ (38వ) గోల్ కొట్టాడు. ఆఖర్లో పాక్ పెనాల్టీ కార్నర్లను మన రక్షణశ్రేణి గొప్పగా ఆపగలిగింది. చివరి వరకూ అదే ఆధిపత్యాన్ని కొనసాగించి భారత్‌విజేతగా నిలిచింది.

9. రక్షణ

సాధారణ వార్షిక రహస్య నివేదికలు

సాయుధ దళాలలో ఏకీకరణ మరియు ఉమ్మడి తత్వం ని పెంపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, విధానాల్లో ఉమ్మడి తత్వం ని సాధించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు తీసుకోబడింది. రెండు మరియు మూడు నక్షత్రాల అధికారుల కోసం ఉమ్మడి వార్షిక రహస్య నివేదిక (ACR) అమలు ఈ ప్రయత్నంలో కీలక పాత్ర పోషించనుంది.

సాధారణ ACR ద్వారా ఇంటిగ్రేషన్‌ను ప్రోత్సహిస్తోంది

సాయుధ దళాలలో ఉమ్మడి ACR అమలు యొక్క ప్రాథమిక లక్ష్యం ఏకీకరణను ప్రోత్సహించడం. ప్రామాణిక మూల్యాంకన వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా, సాయుధ దళాలు వివిధ స్థాయిల అధికారుల మధ్య సినర్జీ మరియు ఐక్యతను పెంపొందించే ఒక సమన్వయ వాతావరణాన్ని సృష్టించగలవు.

ప్రారంభ అమలు మరియు కాలక్రమం

ఉమ్మడి ACR అమలు రెండు మరియు మూడు నక్షత్రాల అధికారులతో ప్రారంభమవుతుంది. ఈ తొలిదశ మూడు, నాలుగు నెలల్లో పూర్తవుతుందని అంచనా. సాయుధ దళాలలోని అన్ని శాఖలలోని సీనియర్ అధికారుల మూల్యాంకన ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఇది ఒక ముఖ్యమైన దశగా ఉపయోగపడుతుంది.

సాధారణ పారామితుల ద్వారా ఉమ్మడిని మెరుగుపరచడం

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (CDS)కి అప్పగించబడిన థియేటర్ కమాండ్‌ల సృష్టికి సాధారణ పారామితులను ఏర్పాటు చేయడం అవసరం. సాధారణ ACR అనేది విధానాలు మరియు మదింపులలో ఏకరూపతను సాధించే లక్ష్యంతో ప్రాథమిక HR-సంబంధిత కొలతగా పనిచేస్తుంది. ఈ దశ కంబైన్డ్ లేదా ట్రై-సర్వీస్ అపాయింట్‌మెంట్‌ల కోసం ఎంపిక చేయబడిన అధికారులు మాతృ సేవా-నిర్దిష్ట పారామితుల కంటే సాధారణ ప్రమాణాల ఆధారంగా మూల్యాంకనం చేయబడతారని నిర్ధారిస్తుంది.

ఊహించిన ఫలితాలు

సాధారణ విధానాలు మరియు మూల్యాంకనాలను ప్రవేశపెట్టడం వలన అధికారి నియామకాలు మరియు పనితీరు మూల్యాంకనాల పరంగా మెరుగైన ఫలితాలు లభిస్తాయని భావిస్తున్నారు. మదింపు వ్యవస్థను ఏకీకృతం చేయడం ద్వారా, సాయుధ దళాలు సామర్థ్యాన్ని పెంచుతాయి, నిర్ణయాత్మక ప్రక్రియలను క్రమబద్ధీకరించవచ్చు మరియు వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయవచ్చు.

అధికారుల ఉపాధిపై ప్రభావం

సాయుధ దళాలు ఉమ్మడి నిర్మాణాలు మరియు సంస్థల వైపు పురోగమిస్తున్నందున, ట్రై-సర్వీస్ నియామకాలలో ఉపాధి పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ మార్పు అధికారులు విభిన్న పాత్రలు మరియు వాతావరణాలలో సేవలందించే అవకాశాలను అందిస్తుంది, క్రాస్-సర్వీస్ సహకారాన్ని పెంపొందించడం మరియు శాఖల అంతటా నైపుణ్యాన్ని పెంచడం.

త్రీ-స్టార్ ఆఫీసర్ల మంజూరైన బలం

ఫిబ్రవరి 2022లో పార్లమెంటులో సమర్పించిన డేటా ప్రకారం, సైన్యంలో 94 మంది లెఫ్టినెంట్ జనరల్‌లు ఉన్నారు, నేవీలో 23 మంది వైస్ అడ్మిరల్స్‌లు మరియు వైమానిక దళంలో 29 మంది ఎయిర్ మార్షల్స్ ఉన్నారు. ఈ ఉన్నత స్థాయి అధికారులు కీలకమైన నాయకత్వ పాత్రలు పోషిస్తారు మరియు ఉమ్మడి ACR ద్వారా వారి మూల్యాంకనాలు మొత్తం ఏకీకరణ మరియు ఉమ్మడి లక్ష్యాలకు దోహదం చేస్తాయి.

10. అవార్డులు

ఇద్దరు బ్రిటిష్ ప్రముఖులకు పద్మశ్రీ అవార్డుల ప్రదానం

బ్రిటన్‌పార్లమెంట్ సభ్యుడు బారీ గార్డినర్, ఆ దేశానికి చెందిన దివంగత రంగస్థలడైరెక్టర్ పీటర్ బ్రూక్‌లకు లండన్‌లోని ఇండియా హౌస్‌లో పద్మశ్రీఅవార్డులు ప్రదానం చేశారు. ప్రతిపక్ష లేబర్ పార్టీకి ప్రాతినిథ్యంవహిస్తున్న గార్డినర్ చేసిన ప్రజాసేవకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2020లోపద్మశ్రీని ప్రకటించింది.

థియేటర్‌డైరెక్టర్ పీటర్ బ్రూక్ మహాభారతం పురాణ అనుసరణ 'లె మహాభారత్' నాటకంతోప్రసిద్ధి చెందారు. ఈయనకు 2021 సంవత్సరంలో కళా రంగానికి పద్మశ్రీ అవార్డుప్రకటించారు. అప్పట్లో కొవిడ్ కారణంగా వీరిద్దరూ రాష్ట్రపతి చేతుల మీదుగాఅవార్డులు అందుకోలేకపోయారు. పీటర్ బ్రూక్ 94 ఏళ్ల వయసులో గతేడాదిచనిపోయారు. దీంతో ఆయన కుమారుడు సైమన్ బ్రూక్ అవార్డు అందుకున్నారు.

తక్కెడశిల జాని, డీకే చదువుల బాబులకు బాల, యువ పురస్కారం

ప్రముఖవిమర్శకుడు తక్కెడశిల జాని, ప్రముఖ రచయిత డీకే చదువుల బాబులను కేంద్రసాహిత్య అకాడమీ యువ, బాల పురస్కారాలు వరించాయి. వివిధ భాషల్లోని చిరు కథలు, కవిత్వం, నాటకాలు, నవలలు, విమర్శ గ్రంథాలకు కేంద్ర సాహిత్య అకాడమీ యువ, బాల పురస్కారాలు – 2023ను ప్రకటించింది. – దేశవ్యాప్తంగా వివిధ భాషలకుచెందిన బాల సాహిత్యానికి సంబంధించి 22 మందికి, యువ పురస్కారాలకు 20 మందినిఎంపిక చేసింది. ఇందులో తెలుగుకు సంబంధించి యువ పురస్కారాన్ని తక్కెడశిలజాని రచించిన విమర్శన గ్రంథం 'వివేచని', బాల పురస్కారాన్ని డీకే చదువులబాబు చిరుకథల పుస్తకం 'వజ్రాల వాన' దక్కించుకున్నాయి. వీరిద్దరూ వైయస్సార్‌జిల్లాకు చెందినవారే కావడం విశేషం. ఈ అవార్డుల కింద రచయితలకు రూ.50 వేలచొప్పున నగదు, తామ్ర పత్రం, జ్ఞాపిక అందజేస్తారు.

ఇద్దరిదీ ఒకే జిల్లా

చదువులబాబు వైయస్సార్ జిల్లా పెద్ద ముడియం మండలం పెద్ద పసుపుల గ్రామంలో 1967, జూన్ 1న జన్మించారు. తల్లిదండ్రులు దస్తగిరమ్మ, ఖాసీం సాహెబ్. ప్రస్తుతంకమలాపురం మండలం పెద్దచెప్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగాపనిచేస్తున్నారు. చిన్నారులను ఆకట్టుకునేలా ఆయన ఎన్నో చిరు కథలు, నవలలురాశారు. 2003లోనే 'బాలల కథలు' సంపుటిని వెలువరించారు.

తక్కెడశిలజాని వైయస్సార్ జిల్లా పులివెందులలో 1991 జూన్ 8న జన్మించారు.తల్లిదండ్రులు తక్కెడశిల ఆశ, చాంద్ బాషా. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయినజాని పలు దీర్ఘ కావ్యాలు, కథా సంపుటాలు, నవలలు, సాహిత్య విమర్శ గ్రంథాలువెలువరించారు.

ఏఎన్ఎం సుశీలకు ఫ్లోరెన్స్ నైటింగేల్ పురస్కారం

విశిష్టమైనవైద్య సేవలు అందించే నర్సులు, నర్సింగ్ వృత్తిలోని వారికి ఇచ్చే జాతీయఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు (ఎన్ఎఫ్ఎన్ఏ)ను తెలంగాణకు చెందినతేజావత్ సుశీల అందుకున్నారు. ఈ మేరకు ఎన్ఎఫ్ఎన్ఏ–2022, 2023 అవార్డులనురాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ప్రదానం చేశారు.ఎన్ఎఫ్ఎన్ఏ–2022కు తెలంగాణ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట పీహెచ్‌సీ పరిధిలోని మద్దుకూరు ఆరోగ్య ఉపకేంద్రంలో ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న తేజావత్ సుశీల ఎంపికయ్యారు.26 ఏళ్లుగా ఏఎన్ఎంగా సుశీల సేవలు అందిస్తున్నారు. కనీస రహదారులు లేనిమారుమూల ప్రాంతాల్లోని గొత్తికోయల ఆవాసాలకు వెళ్లి ఆమె సేవలుఅందిస్తుండడంతో ఎన్ఎఫ్ఎన్ఏ–2022కు ఆమెను ఎంపిక చేశారు.

డీఆర్‌డీవో శాస్త్రవేత్తకు 'గోల్డెన్ పీకాక్ ఎకో ఇన్నోవేషన్' అవార్డు

రక్షణపరిశోధనాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) – అడ్వాన్స్ సిస్టమ్స్ ల్యాబొరేటరీ (ఏఎస్ఎల్)కి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ కె.వీరబ్రహ్మంకు 'గోల్డెన్‌పీకాక్ ఎకో ఇన్నోవేషన్ అవార్డు – 2023' వరించింది. పర్యావరణానికిముప్పులేని, భూమిలో కలిసిపోయే బయోడీగ్రేడబుల్ సంచులు రూపొందించినందుకుదిల్లీలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రతిష్ఠాత్మకమైన ఈ జాతీయఅవార్డుకు ఎంపిక చేశారు. బెంగళూరులో జూన్ 22న ప్రారంభంకానున్న 'ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్, క్లైమెటిక్ ఛేంజ్ – 2023'

సదస్సులో ఆయనఅవార్డును అందుకోనున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి, పశువులకు, చెరువులకు ఏర్పడుతున్న ముప్పును అధిగమించేందుకు ప్లాస్టిక్‌కుప్రత్యామ్నాయం కనుగొనాలని శాస్త్రవేత్త వీరబ్రహ్మం పరిశోధనచేపట్టారు.

ఏడాదిన్నరపాటు శ్రమించి బయోపాలిమర్, మొక్కజొన్న గుజ్జు ఉపయోగించి బయోడీగ్రేడబుల్‌సంచులను అభివృద్ధి చేశారు.90 నుంచి 120 రోజులకు భూమిలో కలిసిపోయేలా వీటినితయారు చేశారు. తొలుత తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాద విక్రయాలకువీటిని ఉపయోగించింది. వీటికి ఆదరణ బాగుండటంతో ప్రస్తుతం 40 కంపెనీలుదేశవ్యాప్తంగా తయారు చేస్తున్నాయని వీరబ్రహ్మం తెలిపారు. ఈ సంచులను పశువులుతిన్నా చనిపోవన్నారు. ప్రకృతిని కాపాడే ఉద్దేశంతో ఈ సాంకేతికతను ఎలాంటిరాయల్టీ లేకుండా సంస్థలకు ఉచితంగా బదిలీ చేయాలని డీఆర్‌డీవో నిర్ణయించిందనిపేర్కొన్నారు.

సల్మాన్ రష్దీకి ప్రతిష్ఠాత్మక జర్మనీ పురస్కారం

భారతసంతతి బ్రిటిష్ రచయిత సల్మాన్ రష్దీకి జర్మనీకి చెందిన ప్రతిష్ఠాత్మకశాంతి పురస్కారం లభించింది. ఆయన చేస్తున్న సాహిత్య కృషికి, ప్రతికూలపరిస్థితులు ఎదురైనా వెరవకుండా రచనలు కొనసాగిస్తున్న సంకల్పానికిగానూ ఈబహుమతికి ఎంపిక చేసినట్లు జర్మన్ బుక్ ట్రేడ్ సంస్థ ప్రకటించింది. రష్దీరచనలు హాస్యం, జ్ఞానంతో మిళితమై ఉంటాయి. సమాజాలను నాశనం చేసే హింసాత్మకపాలనల గురించీ ఆయన వివరిస్తారు. అదే సమయంలో ఎలాంటి శక్తులూ నాశనం చేయలేనిమనిషి వ్యక్తిగత ప్రతిఘటన స్ఫూర్తిని కూడా ఆవిష్కరిస్తారు. భౌతిక, మానసికదాడులు జరిగినా వెనక్కి తగ్గకుండా ఆయన ఊహాత్మక, లోతైన మానవీయ కోణంలో రచనలుకొనసాగిస్తూనే ఉన్నారని వివరించింది.బహుమతితో పాటు రూ.22.38 లక్షల నగదునుఅక్టోబరు 22న ఫ్రాంక్‌ఫర్ట్‌లో బహూకరిస్తామంది.

గీతాప్రెస్‌కు 2021 గాంధీ శాంతి బహుమతి

ఉత్తర్‌ప్రదేశ్‌లోనిగోరఖ్‌పుర్‌కు చెందిన గీతాప్రెస్‌కు కేంద్ర ప్రభుత్వం 2021 గాంధీ శాంతిబహుమతిని ప్రకటించింది. ఆ సంస్థకు అవార్డు కింద రూ.కోటి నగదు, అభినందనపత్రం, జ్ఞాపిక, ప్రత్యేకమైన సంప్రదాయ హస్త కళాకృతులను అందించనుంది. మహాత్మాగాంధీ 125వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించడంతో పాటు, ఆయననేర్పిన శాంతి బాటన నడుస్తున్న ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, సంస్థలనుగుర్తించి గౌరవించడానికి 1995లో కేంద్ర ప్రభుత్వం గాంధీ శాంతి బహుమతినిఏర్పాటు చేసింది. కులం, మతం, భాష, లింగ భేదాలతో సంబంధం లేకుండాప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, సంస్థలకు ఏటా దీన్ని ప్రకటిస్తూవస్తున్నారు.

ప్రధానమంత్రినరేంద్ర మోదీ నేతృత్వంలోని అవార్డు ఎంపిక కమిటీ సమావేశమై ఏకగీవ్రంగాగీతాప్రెస్‌ను ఎంపిక చేసింది. అహింస, ఇతర గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించిసామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పు కోసం చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆసంస్థకు అవార్డు ప్రకటించింది. 1923లో ఏర్పాటైన గీతాప్రెస్ ప్రపంచంలోఅతిపెద్ద ప్రచురణ సంస్థల్లో ఒకటి. ఇప్పటివరకు 14 భాషల్లో 41.7 కోట్లపుస్తకాలను ప్రచురించింది. అందులో 16.21 కోట్ల పుస్తకాలు భగవద్గీతపైనేఉన్నాయి. ఆదాయం కోసం ఆ సంస్థ ఎప్పుడూ ప్రకటనలపై ఆధారపడలేదు. గీతాప్రెస్, దాని అనుబంధ సంస్థలు ప్రజలందరి జీవితాల బాగోగుల కోసం పనిచేసింది.

ఇప్పటివరకుఈ అవార్డును ఇస్రో, రామకృష్ణ మిషన్ వంటి సంస్థలు, దక్షిణాఫ్రికా మాజీఅధ్యక్షుడు నెల్సన్ మండేలా, టాంజానియా మాజీ అధ్యక్షుడు డాక్టర్ జూలియస్‌న్యెరెరె, జర్మనీకి చెందిన డాక్టర్ గెర్హార్డ్ ఫిచర్, బాబా ఆమ్టే, దక్షిణాఫ్రికాకు చెందిన ఆర్చిబిషప్ డజ్‌మండ్ టుటు, బంగబంధు షేక్‌ముజిబుర్ రహమాన్ తదితర ప్రముఖులు అందుకున్నారు.

జల సంరక్షణ పురస్కారాల ప్రదానం

ప్రజలంతాజల సంరక్షణను దినచర్యగా మార్చుకోవాలని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌పిలుపునిచ్చారు. విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన 4వ జాతీయ జల పురస్కారాలప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జల సంరక్షణలో ఉత్తమపనితీరు కనబరిచిన పలువురికి ఉప రాష్ట్రపతి, కేంద్ర మంత్రి అవార్డులుఅందజేశారు.

పురస్కారాలు అందుకున్న వారు..

ఉత్తమ జిల్లా విభాగంలో మూడో బహుమతి గెలుచుకున్న ఆదిలాబాద్ తరఫున కలెక్టర్ రాహుల్‌రాజ్.

ఉత్తమగ్రామ పంచాయతీగా ప్రథమ బహుమతి పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాములకలపల్లి మండలంలోని జగన్నాథపురం గ్రామం తరఫున సర్పంచి గడ్డం భవాని, కార్యదర్శి షేక్ ఇబ్రహీం.

ఉత్తమస్కూల్ విభాగంలో రెండో బహుమతి గెలుచుకున్న నంద్యాల జిల్లా చాగలమర్రికిచెందిన కేజీబీవీ పాఠశాల తరఫున సయ్యద్ సాహీం బేనజీర్.

యూనివర్సిటీకేటగిరీలో రెండో బహుమతికి ఎంపికైన హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్‌ఉర్దూ యూనివర్సిటీ తరఫున ప్రొఫెసర్ సయ్యద్ అనుల్ హసన్, ప్రొఫెసర్‌షకీల్ అహ్మద్.

గ్రీన్‌యాపిల్ అవార్డులు అందుకున్న అర్వింద్‌కుమార్

భవననిర్మాణ డిజైన్, పునరుద్ధరణలో అత్యున్నత ప్రమాణాలు పాటించినందుకురాష్ట్రానికి చెందిన అయిదు నిర్మాణాలకు బ్రిటన్‌కు చెందిన గ్రీన్ యాపిల్‌సంస్థ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. లండన్‌లో జరిగిన ఓకార్యక్రమంలో మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిఅర్వింద్‌కుమార్ ఈ అవార్డులు అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయఅద్భుత నిర్మాణాలను గుర్తించి ఆ సంస్థ అవార్డులను అందజేస్తుంది. రాష్ట్రానికి చెందిన యాదాద్రి ఆలయం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణరాష్ట్ర సెక్రటేరియట్ భవనం, దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి, సమీకృత పోలీసుకమాండ్ కంట్రోల్ కేంద్రం, మొజాంజాహీ మార్కెట్ ఈ ఏడాది అవార్డులకుఎంపికైన వాటిలో ఉన్నాయి.

అరుంధతీ రాయ్‌కు యురోపియన్ ఎస్సే జీవన సాఫల్య అవార్డు

ప్రముఖరచయిత్రి అరుంధతీ రాయ్‌కి 45వ 'యురోపియన్ ఎస్సే' జీవన సాఫల్య పురస్కారంలభించింది. 2021లో 'ఆజాదీ' పేరిట ఆమె రాసిన వ్యాస సంపుటి ఫ్రెంచిఅనువాదానికిగానూ అరుంధతీ రాయ్‌ని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఛార్లెస్‌వీలన్ ఫౌండేషన్ ప్రకటించింది. మన జీవితాలను ప్రభావితం చేస్తున్న హింస, నియంతృత్వ జాతీయవాదంపై ఆమె తన వ్యాసాలతో పోరాటం చేస్తున్నారని ఫౌండేషన్‌తెలిపింది. స్విట్జర్లాండ్‌లోని లాసెనె నగరంలో సెప్టెంబరు 12న అవార్డుతోపాటు రూ.18 లక్షల పారితోషికాన్ని అరుంధతీ రాయ్‌కి బహూకరించనున్నారు.

శక్తికాంత దాస్‌కు గవర్నర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం

రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ 'గవర్నర్ ఆఫ్‌ది ఇయర్ 2023' పురస్కారాన్ని లండన్‌లో అందుకున్నారు. కరోనా సంక్షోభం, రష్యా – ఉక్రెయిన్ యుద్ధం వంటి క్లిష్ట పరిస్థితులను సమర్థంగాఎదుర్కొన్నందుకు అంతర్జాతీయ ప్రచురణ సంస్థ సెంట్రల్ బ్యాంకింగ్ ఈఅవార్డును అందించింది. ఈ ఏడాది మార్చిలో శక్తికాంత దాస్‌కు ఈ అవార్డునుప్రకటించారు. 66 ఏళ్ల శక్తికాంత దాస్ ప్రస్తుతం ఆర్‌బీఐ గవర్నర్‌గా రెండోపర్యాయం కొనసాగుతున్నారు.2018 డిసెంబరులో ఆయన ఆర్‌బీఐ పగ్గాలు చేపట్టినతర్వాత కొవిడ్–19 సంక్షోభం, రష్యా – ఉక్రెయిన్ యుద్ధం రూపంలో కఠినసవాళ్లు ఎదుర్కొన్నారని సెంట్రల్ బ్యాంకింగ్ తెలిపింది. 2015లో ఆర్‌బీఐమాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌కు మన దేశం నుంచి తొలిసారిగా ఈ అవార్డుదక్కింది.

భారత సంతతి శాస్త్రవేత్తకు 'డచ్ నోబెల్ ప్రైజ్'

భారతసంతతి శాస్త్రవేత్త జోయితా గుప్తాకు 'డచ్ నోబెల్ ప్రైజ్' దక్కింది. ఇదినెదర్లాండ్స్‌లో సైన్స్ రంగంలో కృషి చేసే వారికి ఇచ్చే అత్యున్నతపురస్కారం. నిజానికి ఈ అవార్డు పేరు స్పినోజా ప్రైజ్ కాగా, డచ్ నోబెల్‌ప్రైజ్‌గా పిలుస్తుంటారు. జోయితా గుప్తా ఆమ్‌స్టర్ డామ్ యూనివర్సిటీలోఎన్విరాన్‌మెంట్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. సైన్స్ రంగంలోఆమె చేసిన కృషికి గాను ఈ అవార్డు లభించిందని ఆమ్‌స్టర్ డామ్ వర్సిటీపేర్కొంది. అవార్డు ప్రదానోత్సవం అక్టోబర్ 4న ఉంటుందని తెలిపింది. ఈఅవార్డు కింద గుప్తాకు రూ.13.31 కోట్ల ప్రైజ్ మనీ లభించనుంది.

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సురినాం అత్యున్నత పౌర పురస్కారం

భారతరాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సురినాం అత్యున్నత పౌర పురస్కారం 'గ్రాండ్‌ఆర్డర్ ఆఫ్ ద చైన్ ఆఫ్ ద యెల్లో స్టార్'ను ఆ దేశ అధ్యక్షుడు చంద్రికాప్రసాద్ సంతోకీ అందజేశారు. రెండు దేశాల బలమైన ద్వైపాక్షిక సంబంధాలకు గౌరవచిహ్నంగా పురస్కార ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా పరమరిబోలోని సురినాంఅధ్యక్ష భవనంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల పర్యటనలోభాగంగా ముర్ము సురినాం చేరుకున్న విషయం తెలిసిందే.

భారత సంతతి ప్రజలకు ఓసీఐ నిబంధనల సడలింపు

సురినాంలో స్థిర పడిన భారత సంతతి ప్రజలు ఓసీఐ (ఓవర్‌సీస్ సిటిజన్ ఆఫ్‌ఇండియా) కార్డు పొందటానికి వీలుగా నిబంధనలు సడలిస్తున్నట్లు రాష్ట్రపతిముర్ము ప్రకటించారు. దీని ప్రకారం భారత్ నుంచి వలస వచ్చిన నాలుగు నుంచిఆరో తరాల వారి వరకూ ఓసీఐ కార్డులు పొందటానికి అర్హులవుతారని తెలిపారు.

డాక్టర్ రఘురాంకు ఏఎస్ఏ గౌరవ ఫెలోషిప్

ప్రముఖబ్రెస్ట్ క్యాన్సర్ వైద్య నిపుణుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్పి.రఘురాం ప్రతిష్ఠాత్మకమైన అమెరికన్ సర్జికల్ అసోసియేషన్ (ఏఎస్ఏ) గౌరవఫెలోషిప్‌నకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఏఎస్ఏ కార్యదర్శి, స్టాన్‌ఫర్డ్‌యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సర్జరీ ప్రొఫెసర్ మేరి హాన్ ఆయనకు లేఖపంపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో వాషింగ్టన్‌లో జరిగే ఏఎస్ఏ 144వ వార్షికకాంగ్రెస్‌లో ఫెలోషిప్‌ను అందజేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈపురస్కారాన్ని ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 99 మంది మాత్రమే పొందినట్లుతెలిపారు. ఇది అమెరికాయేతర దేశాల్లోని సర్జికల్ నిపుణులకు ఏఎస్ఏ ఇచ్చేఅత్యున్నత గుర్తింపు అని రఘురాం పేర్కొన్నారు.

ఆచార్య ఎన్.గోపికి జయశంకర్ సాహితీ పురస్కారం

ఆచార్యకొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారానికి ఆచార్య ఎన్.గోపిఎంపికయ్యారు. సాహిత్యంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించిన సాహితీమూర్తులకుఇకపై ఏటా ఈ పురస్కారం అందజేస్తామని భారత జాగృతి తెలిపింది. ఈ ఏడాదికిఆచార్య గోపిని ఎంపిక చేశాం. ఆయన ఇప్పటివరకు 56 పుస్తకాలు రచించారు. అందులో 26 కవితా సంకలనాలు, 7 వ్యాస సంకలనాలు, 5 అనువాదాలు ఉన్నాయి. తెలుగువర్సిటీకి ఉపకులపతిగా, కాకతీయ, ద్రవిడ వర్సిటీలకు ఇన్‌ఛార్జి ఉపకులపతిగాసేవలందించారు. జూన్ 21న అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో భారతజాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారప్రదానం జరుగుతుందని పేర్కొంది.



11. నివేదికలు

భారత్‌లో పోషకాహార లోపం పెద్ద సమస్య

భారతదేశంలోపోషకారహార లేమి ముఖ్యంగా సూక్ష్మపోషకాల లోపం అధికంగా ఉంది. దీనిపై తక్షణమేదృష్టి సారించాలి. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న 'పైకి కనిపించనిఆకలి'ని వెంటనే ఎదుర్కోవాలి. పోషకాహారలోపం సరిపడా ఆహారాన్నితీసుకోకపోవడాన్ని సూచిస్తుంది. దీనివల్ల వ్యక్తుల ఆరోగ్యాన్నికాపాడుకోవడానికి అవసరమైన పోషకాలు, శక్తి లభించవని ఆహార నిపుణులుతెలిపారు.

ఇంటర్నేషనల్‌ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఫ్‌పీఆర్‌ఐ) ఇటీవల విడుదల చేసిన 'ది గ్లోబల్ ఫుడ్ పాలసీ రిపోర్టు' (జీఎఫ్‌పీఆర్) ఈ మేరకువెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా 2014లో పోషకాహారలోపం ఉన్న వారు 57.20 కోట్లు ఉండగా 2021 నాటికి ఈ సంఖ్య 76.80 కోట్లకు చేరింది. అంటే ఏకంగా 34.2 శాతం పెరిగిందన్న మాట.

ఈసమస్య అఫ్గానిస్థాన్‌లో 30%, పాకిస్థాన్‌లో 17%, భారత్‌లో 16%, బంగ్లాదేశ్‌లో 12%, నేపాల్‌లో 6%, శ్రీలంకలో 4% ఉందని నివేదికవెల్లడించింది. దీనిపై ఐఎఫ్‌పీఆర్‌ఐ దక్షిణాసియా డైరెక్టర్ షాహిదుర్‌రషీద్ మాట్లాడుతూ.. పోషకాలపరంగా చూస్తే 'పైకి కనిపించని ఆకలి' భారత్, దక్షిణాసియాలో అత్యధికంగా ఉందని తెలిపారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'పోషణ్ ట్రాకర్' మేరకు దేశంలోని 14 లక్షలకు పైగా పిల్లలు తీవ్రమైనపోషకారహార లోపంతో బాధపడుతున్నారు.

గృహ రుణాలే అధికం: ఆర్‌బీఐ నివేదిక

దేశంలోవ్యవసాయ రంగంపైనే అత్యధిక శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్నా దీనికన్నా ఇతరరంగాలకే బ్యాంకుల రుణాలు ఎక్కువగా ఇస్తున్నాయి. వ్యవసాయం కన్నా పరిశ్రమలు, క్రెడిట్ కార్డులు, గృహరంగానికిచ్చిన రుణాలే ఎక్కువగా ఉన్నాయని రిజర్వుబ్యాంకు తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలోని అన్ని బ్యాంకులు కలిపి ఏరంగానికెంత రుణాలు ఇచ్చాయనే వివరాలను ఇందులో వెల్లడించింది.

ముఖ్యాంశాలు..

2023 ఏప్రిల్ 21 నాటికి అన్ని బ్యాంకుల్లో కలిపి వ్యవసాయం, దాని అనుబంధరంగాలకు ఇచ్చిన రుణాల మొత్తం రూ.17,25,511కోట్లు అని తేలింది.

గృహ నిర్మాణ రంగానికి 19.49 లక్షల కోట్లు ఇవ్వడం గమనార్హం.

సూక్ష్మ, చిన్న, మధ్య, పెద్ద పరిశ్రమలన్నిటికీ కలిపి ఇచ్చిన రుణాల మొత్తంరూ.33,69,940కోట్లు. వీటిలో పెద్ద పరిశ్రమలకు ఇచ్చినవే రూ.25.12 లక్షలకోట్లకు పైగా ఉన్నాయి.

సేవలరంగానికి అత్యధికంగా రూ.36.64 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు పంపిణీచేశాయి. ఇందులో అత్యధికంగా వాణిజ్య సేవల రంగానికి రూ.8.34 లక్షల కోట్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు రూ.3.21 లక్షల కోట్లు, టోకు వ్యాపారులకు రూ.4.13 లక్షల కోట్లు, చిల్లర వ్యాపారాలకు రూ.4.21 లక్షల కోట్లు, వృత్తి సేవలవిభాగానికి రూ.లక్షా 36 వేల కోట్లు, ఇతర సేవలకు మిగిలిన రుణాలిచ్చాయి.

క్రెడిట్ కార్డులపై రుణంగా ఇచ్చిన బకాయిలు రూ.2 లక్షల కోట్లను దాటిపోయాయి.

బంగారం తాకట్టుపై ఇచ్చిన రుణాల మొత్తం రూ.89,665కోట్లకు చేరాయి.

ఇతర వ్యక్తిగత రుణాలు రూ.11.16 లక్షల కోట్లకు పైగా ఉన్నాయి.

పై చదువుల కోసం విద్యారుణాలుగా రూ.59,290కోట్లను బ్యాంకులిచ్చాయి.

లింగ సమానత్వంలో భారత్‌కు 127వ స్థానం

ప్రపంచఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) 2023 సంవత్సరానికి వెలువరించిన 146 దేశాలలింగ సమానత్వ సూచీలో భారత్ 127వ స్థానంలో నిలిచింది. గత ఏడాది కన్నాఎనిమిది స్థానాలు పైకి ఎదిగింది. విద్యలో అన్ని స్థాయిల్లో ప్రవేశాలకుసంబంధించి భారత్

లింగ సమానత్వం సాధించిందని డబ్ల్యూఈఎఫ్ నివేదికతెలిపింది. అన్ని రంగాల్లో లింగ భేదాన్ని తొలగించడంలో భారత్ 64.3 శాతంముందంజ వేసినా, స్త్రీ, పురుషుల ఆర్థిక భాగస్వామ్యంలో, ఆర్థిక అవకాశాల్లో 36.7 శాతం సాఫల్యాన్ని మాత్రమే సాధించిందని వివరించింది.

14 ఏళ్లుగా అగ్రస్థానంలోనే..

146 దేశాల లింగ సమానత్వ సూచీలో ఐస్‌ల్యాండ్ వరుసగా 14 ఏళ్ల నుంచిఅగ్రస్థానాన్ని నిలుపుకొంటూ వస్తోంది. ఈ సూచీలో పొరుగు దేశం బంగ్లాదేశ్ 59వ స్థానంతో ఎంతో మెరుగైన ఫలితాన్ని సాధించింది. సూచీలో భూటాన్‌ది 103వస్థానం కాగా చైనా 107, శ్రీలంక 115, నేపాల్ 116, పాకిస్థాన్ 142వర్యాంకుల్లో నిలిచాయి.

ముఖ్యాంశాలు..

భారతీయమహిళలు ఆదాయం, వేతనాల పరంగా నిరుటి కన్నా మెరుగైన స్థితిలో ఉన్నా, సీనియర్ పదవుల్లో, సాంకేతిక ఉద్యోగాల్లో కాస్త వెనుకబడ్డారని డబ్ల్యూఈఎఫ్‌తెలిపింది.

పార్లమెంటులోమహిళా ప్రాతినిధ్యం 15.1 శాతానికి చేరింది. డబ్ల్యూఈఎఫ్ 2006లో లింగసమానత్వ సూచీని ప్రకటిస్తున్నప్పటి నుంచి భారత్‌కు ఇదే అత్యధిక మహిళాప్రాతినిధ్య రేటు.

స్థానికసంస్థల్లో మహిళా ప్రాతినిధ్యం 44.4 శాతానికి చేరింది. జనన సమయంలో లింగనిష్పత్తి 1.9 శాతం మెరుగుపడింది. ఆడశిశు జననాలు ఇంకా మెరుగుపడాల్సి ఉందనిడబ్ల్యూఈఎఫ్ తెలిపింది.

భారత్, చైనా, తుర్కియే దేశాల మంత్రి పదవుల్లో మహిళల వాటా 7 శాతం కన్నా తక్కువగాఉంది. విద్య విషయంలో పురోగతి వల్ల 2023లో ప్రపంచ లింగ సమానత్వ సూచీ కొంతమెరుగుపడింది.

పరిస్థితిఇలానే ఉంటే ఆర్థిక లింగ సమానత్వ సాధనకు 169 ఏళ్లు, రాజకీయ లింగసమానత్వానికి 162 ఏళ్లు పడుతుందని డబ్ల్యూఈఎఫ్ నివేదిక తెలిపింది.పరిస్థితి కొవిడ్ ముందు నాటి కన్నా మెరుగుపడినా జీవన వ్యయం పెరుగుదల, కార్మిక విపణిలో సంక్షోభం మహిళలను ఎక్కువగా పీడిస్తోంది.

11 కోట్ల మంది శరణార్థులు: ఐరాస

సంక్షోభాలు, హింస, మానవ హక్కుల ఉల్లంఘనల కారణంగా ప్రపంచవ్యాప్తంగా 11 కోట్ల మంది తమసొంతిళ్ల నుంచి బలవంతంగా పారిపోవాల్సి వచ్చిందని ఐక్యరాజ్య సమితి శరణార్థులహైకమిషనరేట్ (యూఎన్‌హెచ్‌సీఆర్) ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్‌లోయుద్ధం కారణంగా ఒక్క ఏప్రిల్‌లోనే 20 లక్షల మంది నిరాశ్రయులుగా మారారనిపేర్కొంది. యూఎన్‌హెచ్‌సీఆర్ గ్లోబల్ ట్రెండ్స్ రిపోర్టు – 2022 ప్రచురణనేపథ్యంలో ఐరాస శరణార్థుల ఏజెన్సీకి సారథ్యం వహిస్తున్న ఫిలిప్పో గ్రాండీజెనీవాలో మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతి పెద్ద మానవస్థానభ్రంశం ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న ఆక్రమణ కారణంగా నమోదైంది. ఈదాడులతో ఏకంగా 1.10 కోట్ల మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఇలా గతఏడాది ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 1.90 కోట్ల మంది నిరాశ్రయులయ్యారు.

ప్రపంచంలోనివివిధ దేశాల్లో గత ఏడాది 35 అత్యవసర పరిస్థితులు తలెత్తాయి. ఇది ముందుపటిసంవత్సరాలతో పోలిస్తే మూణ్నాలుగు రెట్లు అధికం. డెమోక్రటిక్ రిపబ్లిక్‌ఆఫ్ కాంగో, ఇథియోపియా, మయన్మార్‌లలో 2022లో చెలరేగిన హింస కారణంగా ఒక్కోదేశంలో 10 లక్షల మంది వరకు శరణార్థులుగా మారారు. బాధితుల్లో అత్యధికులు తమసొంత దేశాల్లోని ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారు. 3.50 కోట్ల మందిఇతర దేశాల శరణు కోరారు. ఇలాంటి వారిలో అత్యధికులకు ఐరోపా, ఉత్తరఅమెరికాల్లోని సంపన్న దేశాలు కాకుండా ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని మధ్యాదాయదేశాలు ఆశ్రయం కల్పిస్తున్నాయి. తుర్కియే 38 లక్షల మందికి, ఇరాన్ 34 లక్షలమందికి ఆశ్రయం కల్పిస్తున్నాయి. ఉక్రెయిన్‌కు చెందిన 57 లక్షల మందిఐరోపాలోని వివిధ దేశాల్లో తలదాచుకుంటున్నారు. మొత్తంగా చూస్తే ఏ దేశానికిచెందని వారి సంఖ్య 2022లో 44 లక్షలకు చేరుకుందని గ్రాండీ వివరించారు.

2023లో భారత్ నుంచి 6,500 మంది సంపన్నుల వలస!

భారత్‌నుంచి ఈ ఏడాది 6,500 మంది సంపన్నులు

విదేశాలకు వలస వెళ్లే అవకాశముంది.'హెన్లీ ప్రైవేట్ మైగ్రేషన్ నివేదిక – 2023' ఈ వివరాలను వెల్లడించింది.ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు, సంపన్నుల కదలికలను హెన్లీ అండ్‌పార్ట్‌నర్స్ సంస్థ విశ్లేషించి ఈ నివేదికను తయారు చేసింది. 10 లక్షలడాలర్లు, అంతకంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టే వారిని సంపన్నులుగా ఈ సంస్థపరిగణిస్తుంది. సంపన్నులను కోల్పోతున్న దేశాల జాబితాలో ఈ ఏడాది చైనా ముందువరుసలో నిలవనుంది. 2023లో చైనా నుంచి దాదాపు 13,500 మంది వలస వెళ్తారనిఅంచనా. తర్వాతి స్థానంలో భారత్ ఉన్నప్పటికీ గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్యతక్కువే.

గతేడాదిలోభారత్ నుంచి 7,500 మంది సంపన్నులు వలస వెళ్లారని అంచనా. ఈ ఏడాది వెళ్లేవారిలో ఎక్కువగా దుబాయ్, సింగపూర్ దేశాలకు వలస వెళ్తున్నట్లు తేలింది. ఇకబ్రిటన్ నుంచి 3,200, రష్యా నుంచి 3 వేల మంది వెళ్లిపోనున్నారట.బ్రిటన్‌లో ఈ సంఖ్య గతేడాదితో (1600 మంది) పోలిస్తే రెట్టింపుగా ఉంది.దశాబ్ద కాలంగా మిలియనీర్ల వలసల్లో భారీ పెరుగుదల కనిపిస్తోందని హెన్లీఅండ్ పార్ట్‌నర్స్ పేర్కొంది. భారత్ నుంచి భారీ సంఖ్యలో సంపన్నులు వలసవెళ్లిపోతున్నప్పటికీ అంతకు మించి మిలియనీర్లు తయారవుతున్నారని న్యూవరల్డ్ వెల్త్‌కు చెందిన పరిశోధకుడు ఆండ్రూ ఆమోయిల్స్‌పేర్కొన్నారు.

స్త్రీ, పురుష సమానత్వంపై ఇంకా వివక్షే!

ఆకాశంలోసగమంటూ అన్ని రంగాల్లో మహిళలు దూసుకెళ్తున్నారు.విద్య, ఉద్యోగ రంగాలతోపాటు రాజకీయ పదవులు చేపట్టడంలోనూ పురోగతి సాధిస్తున్నారు. అయినప్పటికీవారిపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని, 2030 నాటికి స్త్రీ, పురుషసమానత్వాన్ని సాధించాలన్న ఐక్యరాజ్య సమితి (ఐరాస) సుస్థిరాభివృద్ధి ఎజెండా (ఎస్‌డీఏ) ఇంకా పట్టాలెక్కలేదని తాజా నివేదిక వెల్లడించింది. ఐరాస సభ్యదేశాలు 2015లో ఎస్‌డీఏను ఆమోదించాయి. అప్పటి నుంచి గత ఎనిమిదేళ్లుగా లక్ష్యసాధన దిశగా అడుగులు పడలేదంటూ యూఎన్ నివేదిక పెదవి విరిచింది. పైగాప్రపంచంలోని పలు ప్రాంతాల్లో లింగ సమానత్వాన్ని వ్యతిరేకించడంతో పాటు మహిళలహక్కులనూ నిరాకరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది.

ముఖ్యాంశాలు..

1995 నుంచి దేశాధినేతలు, ప్రభుత్వాధినేత పదవులతో పాటు కార్పొరేట్ సంస్థలకునేతృత్వం వహించే మహిళల సంఖ్య గణనీయంగానే పెరిగింది. ఆ పదవులు చేపట్టినవారిలో దాదాపు 10 శాతం మంది మహిళలే. అయినప్పటికీ రాజకీయ నేతలుగా, వ్యాపారవేత్తలుగా మహిళల కన్నా పురుషులే సమర్థంగా వ్యవహరించగలరని అత్యధికులువిశ్వసిస్తున్నారు. ఇలాంటి అభిప్రాయాలే మహిళల పట్ల వివక్ష కొనసాగేందుకుఅవకాశం కల్పిస్తున్నాయని నివేదిక పేర్కొంది.

59 దేశాల్లో పురుషుల కన్నా మహిళల్లోనే ఎక్కువ మంది విద్యావంతులున్నారు.అయినప్పటికీ స్త్రీ, పురుషుల మధ్య ఆదాయ వ్యత్యాసాలు 39 శాతం మేరకొనసాగుతున్నాయని నివేదిక తెలిపింది.

విద్య, ఆర్థిక రంగాల్లో కనిపిస్తున్న మహిళా సాధికారతకు, లింగ సమానత్వానికి మధ్య ఇంకా అంతరం కొనసాగుతూనే ఉందని విశ్లేషించింది.

వయోధికులకు అధిక వేధింపులు కుటుంబ సభ్యుల నుంచే!

వయోభారంతో శరీరంలో సత్తువ సడలిపోయి వ్యక్తిగత పనులనూ స్వయంగా చేసుకోలేకఇబ్బందులు పడే వయోధికులకు వారి కుటుంబ సభ్యుల నుంచే అత్యధికంగా ఛీత్కారాలు, వేధింపులు ఎదురువుతున్నాయి. ముదిమి వయసులో అండగా నిలిచి, భరోసాకల్పించాల్సిన రక్తసంబంధీకులే చులకన చేసి మాట్లాడుతున్నారని, వారిమానసిక, శారీరక, ఆర్థిక అవసరాలను గుర్తించనిరాకరిస్తున్నారని ఏజ్‌వెల్‌ఫౌండేషన్ పేర్కొంది. తమ వాలంటీర్ల ద్వారా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించి 5 వేల మంది వయోధికుల అభిప్రాయాలను సేకరించినట్లు ఫౌండేషన్ ఛైర్మన్‌హిమాన్షు రథ్ తెలిపారు. వారి హక్కుల గురించి వివరించే క్రమంలో భాగంగాప్రత్యేక అధ్యయనం నిర్వహించామన్నారు. జూన్ 15న 'వరల్డ్ ఎల్డర్ అబ్యూజ్‌అవేర్‌నెస్ డే'ను పురస్కరించుకుని సర్వే వివరాలను వెల్లడించారు.

ముఖ్యాంశాలు..

సర్వేలోపాల్గొన్న వారిలో 2/3వ వంతు మంది తమ

కుటుంబ సభ్యులు, చిన్నారులు, బంధువులుతదితరుల నుంచి అవమానాలు, ఛీత్కారాలు ఎదురయ్యాయని తెలిపారు.నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు చెప్పారు.

77 శాతం మందికి వారికున్న హక్కుల గురించి తెలియదు. అవమానాలు, ఇబ్బందులుఎదురైనప్పుడు మౌనంగా భరిస్తున్నారే గానీ కనీస నిరసన వ్యక్తం చేయడం లేదు.

తమఅవసరాల కోసం కుటుంబ సభ్యులపై ఆధారపడిన వయోధికుల పరిస్థితి మరింత దారుణంగాఉంటుంది. ఎదురు చెబితే తమను దూరంగా ఉంచుతారనే భయమూ వారిని వెంటాడుతోంది.అందువల్ల ఇబ్బందులెన్ని ఎదురవుతున్నా రాజీపడి సర్దుకుపోతున్నారు.

వృద్ధమహిళలు మరింత అధికంగా నిరాదరణకు గురవుతున్నారు. వారి ఆర్థిక, మానసికఅవసరాలు తీర్చే విషయంలో కుటుంబ సభ్యుల తీవ్ర అశ్రద్ధ వహిస్తున్నారు.

చిన్న కుటుంబాల సంఖ్య పెరిగిపోవడం కూడా వయోధికులకు జీవిత చరమాంకంలో చిక్కులు తెచ్చిపెడుతోందని సర్వే నిర్వాహకులు తెలిపారు.

అణ్వస్త్రాలను భారీగా పెంచుకున్న చైనా

ప్రపంచవ్యాప్తంగాభౌగోళిక రాజకీయాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఓ కీలకనివేదిక ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. పలు దేశాలు తమ అణ్వస్త్రాలసంఖ్యను పెంచుకుంటున్నాయని పేర్కొంది. స్వీడన్‌కు చెందిన మేధోమథన సంస్థ 'స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' (సిప్రీ) ఈనివేదికను రూపొందించింది. మన పొరుగు దేశం చైనా అణ్వాయుధ సామర్థ్యం గణనీయంగాపెరిగినట్లు పేర్కొంది. ఇతర అణ్వస్త్ర దేశాలు సైతం తమ ఆయుధాలనుఆధునికీకరిస్తున్నాయని వెల్లడించింది.

సిప్రీ తాజా నివేదిక ప్రకారం..

గత కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాల సంఖ్య తగ్గుతూ వచ్చింది. తాజాగా ఈ పోకడకు ముగింపు పడింది.

అణ్వస్త్రసామర్థ్యం ఉన్న తొమ్మిది దేశాలు బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, భారత్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా, పాకిస్థాన్, రష్యా, అమెరికా దగ్గర 2023 జనవరినాటికి 12,512 అణ్వాయుధాలు ఉన్నాయి.

9,576 అణ్వాయుధాలు సైనిక ఆయుధాగారాల్లో ఉన్నాయి. ఇవన్నీ వినియోగానికి సిద్ధంగాఉన్నట్లే. ఇలా సైనిక అవసరాలకు వాడడానికి సిద్ధంగా ఉన్న అణ్వస్త్రాల సంఖ్యక్రమంగా పెరుగుతోంది. వీటిలో 3,844 వార్‌హెడ్‌లను క్షిపణులు, యుద్ధవిమానాలతో కలిపి మోహరించారు. 2 వేల అస్త్రాలను హై అలర్ట్‌లోఉంచారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అణ్వస్త్రాల సంఖ్యలో ఇప్పటికీ అమెరికా, రష్యా వద్దనే 90 శాతం ఉన్నాయి.

అత్యధికంగాచైనా అణ్వాయుధాల సంఖ్య 350 నుంచి 410కి పెరిగింది. భారత్ – చైనా మధ్యగతకొన్నేళ్లుగా సరిహద్దుల వద్ద ఘర్షణ వాతావరణం కొనసాగుతున్న నేపథ్యంలో ఇదిపరిగణనలోకి తీసుకోవాల్సిన విషయమని నిపుణులు అంటున్నారు.

అణ్వస్త్రాలనుప్రయోగించేందుకు భారత్, పాకిస్థాన్‌లు కొత్త వ్యవస్థలను అభివృద్ధిచేస్తున్నాయి. భారత అణు సామర్థ్య ప్రధాన లక్ష్యం పాక్. అయితే దీర్ఘశ్రేణిఆయుధాలపై భారత్ ఎక్కువ దృష్టిపెడుతున్నట్లు కనపడుతోంది. చైనాలోని అన్నిప్రాంతాలనూ చేరగల అస్త్రాలను సమకూర్చుకునేందుకు ప్రాధాన్యం ఇస్తోంది.

రష్యా – ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత అణు నిరాయుధీకరణ కార్యక్రమం గాడి తప్పిందని సిప్రీ పేర్కొంది.

భారత ఉపఖండంలో 'అల్‌ఖైదా': ఐరాస నివేదిక వెల్లడి

అఫ్గానిస్థాన్‌లోతాలిబన్‌లకు, ఉగ్రమూకలైన అల్‌ఖైదా, తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్‌లకుమధ్య గట్టి సంబంధాలున్నాయని, తీవ్రవాదులు స్వేచ్ఛగా తిరుగుతూ దాడులుచేయగలుగుతున్నారని, దీనివల్లపొరుగుదేశాలకుముప్పుపొంచిఉందని,ఇప్పటికేపాకిస్థాన్‌లో తెహ్రీక్ దాడులకు దిగుతోందని ఐక్యరాజ్య సమితి నివేదిక ఒకటివెల్లడించింది. భారత ఉపఖండంలో 180 నుంచి 200 మంది అల్‌ఖైదా ఇన్ ఇండియన్‌సబ్‌కాంటినెంట్ (ఏక్యూఐఎస్) తీవ్రవాదులు ఉన్నారని తెలిపింది. ఒసామామహమూద్ దీనికి నాయకుడిగా ఉన్నాడని పేర్కొంది. అతీఫ్ యాహ్యా ఘోరీ

ఉపనాయకుడిగా, మహమ్మద్ మారుఫ్ నియామక సెల్ బాధ్యుడిగా ఉన్నాడనివెల్లడించింది. కాందహార్, నిమ్రుజ్, ఫరా, హెల్మండ్, హెరాత్ ప్రావిన్సుల్లోఏక్యూఐఎస్ ఉనికి ఉందని, తెహ్రీక్‌కు అది పూర్తిగా అండగా నిలుస్తోందనితెలిపింది.

1988లోఅఫ్గాన్‌పై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఏర్పాటు చేసిన కమిటీ తన 14వనివేదికను అందజేసింది. తెహ్రీక్ ఉగ్రవాద ముఠాకు తాలిబన్ల సంపూర్ణ మద్దతుఉందని, అఫ్గాన్ కేంద్రంగా అది స్వేచ్ఛగా పని చేస్తోందని అందులో తెలిపింది. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ ద లెవాంట్-ఖోర్సాన్ ప్రావిన్సు (ఐసిల్-కే)తో పోరాటానికి ఒకవైపు వివిధ దేశాల సాయం కోరుతున్న తాలిబన్లుమరోవైపు ఉగ్రవాద ముఠాలతో సంబంధాలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేసింది.శాంతిని నెలకొల్పడానికి అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగాతాలిబన్లు పని చేయడం లేదని తెలిపింది. తాలిబన్ల మద్దతుతో అల్‌ఖైదా దాడులుచేసేలా బలం పుంజుకుంటోందని, తెహ్రీక్ పాకిస్థాన్‌లో దాడులకు తెగబడుతోందనిపేర్కొంది.

అల్‌ఖైదాఅఫ్గాన్‌ను సురక్షిత స్థావరంగా భావిస్తోందని తెలిపింది. విదేశాల్లోదాడులకు సిద్ధమయ్యేందుకు, కొత్త నియామకాలకు అఫ్గాన్‌నువినియోగించుకుంటోందని వివరించింది. ఐసిల్-కేతో అఫ్గాన్‌కే కాకుండా, పొరుగు, మధ్యాసియా దేశాలకు ముప్పు పొంచి ఉందని తెలిపింది. 2022 నుంచి ఈఉగ్ర సంస్థ 190 ఆత్మాహుతి దాడులకు తెగబడిందని, 1300 మందినిపొట్టనబెట్టుకుందని వెల్లడించింది. ఐసిల్-కే ఉగ్రవాదులు 4వేల నుంచి 6వేలమంది వరకూ ఉంటారని నివేదిక తెలిపింది. ఈ ఉగ్ర సంస్థ అఫ్గాన్‌లోని బఘ్లాన్, బల్ఖ్, జోజాన్, కుందుజ్, ఫర్యాబ్, బడాకషాన్, తఖర్, పక్తీకా, పక్తియా, ఖోస్ట్, కునార్, నాంగహర్, నూరిస్థాన్ తదితర ప్రావిన్సులను కేంద్రాలుగాచేసుకుందని పేర్కొంది. తెహ్రీక్‌కూ 6 వేల మంది వరకూ ఉగ్రవాదులున్నారనివెల్లడించింది.

దేశంలో 11.4% మందికి మధుమేహం!

దేశంలో 11.4 శాతం ప్రజలకు మధుమేహం, 35.5 శాతం మందికి రక్తపోటు (బీపీ) ఉన్నట్లుఐసీఎంఆర్ తాజాగా విడుదల చేసిన 'ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్'వెల్లడించింది. 15.3 శాతం మంది పూర్వ మధుమేహ (ప్రీడయాబెటిక్) స్థితిలోఉన్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతా (యూటీ)ల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి నిర్వహించిన ఈఅధ్యయనంలో బీపీ, ఊబకాయం తదితర సమస్యల తీవ్రతను గుర్తించింది. అధ్యయనఫలితాలు ప్రఖ్యాత మెడికల్ జర్నల్ లాన్సెట్‌లో కూడా ప్రచురితమయ్యాయి. మొత్తం 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి నివేదిక రూపొందించారు.మధుమేహానికి సంబంధించి దక్షిణాదిలో తెలుగు రాష్ట్రాలే కొంత మెరుగైనస్థితిలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

నివేదికలోని ముఖ్యాంశాలివీ..

మధుమేహంఅధికంగా ఉన్న రాష్ట్రాల్లో గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, దిల్లీ తొలి 5 స్థానాల్లో ఉండగా తెలంగాణ 17, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో ఉన్నాయి.తెలంగాణలో 9.9%, ఆంధ్రప్రదేశ్‌లో 9.5% మందికి మధుమేహం ఉన్నట్లు నివేదికతెలిపింది. ఈ రెండు రాష్ట్రాల కంటే కేరళ (25.5%), తమిళనాడు (14.4%), కర్ణాటక (10.6%)ల్లో మధుమేహులు అధిక సంఖ్యలో ఉన్నారు.

తెలుగురాష్ట్రాల్లో 10 నుంచి 14.9% మంది ప్రీడయాబెటిక్ స్థితిలో ఉన్నారు.30% మందికిపైగా బీపీ, 25% మందికిపైగా స్థూలకాయంతో బాధపడుతున్నారు. రక్తపోటు, ఊబకాయం, ట్రైగ్లిజరైడ్స్‌లో తెలుగు రాష్ట్రాలు రెడ్ జోన్‌లో ఉన్నట్లునివేదిక పేర్కొంది.

దేశవ్యాప్తంగాగ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లో అసాంక్రమిక వ్యాధుల భారం ఎక్కువగాఉంది. మధుమేహం పట్టణ ప్రాంతాల్లో 16.4%, గ్రామీణాల్లో 8.9% ప్రబలినట్లునివేదిక తెలిపింది.

దేశంలో 28.6% మంది ఊబకాయంతోను, 39.5% ఉదర ఊబకాయంతోను, 35.5% బీపీతోను, 24% మంది హైబ్లడ్ కొలెస్ట్రాల్‌తోను బాధ పడుతున్నారు.

13. ఇతర అంశాలు

ఐరాసలో అమరుల స్మారక కుడ్యం

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ మిషన్లలో ప్రాణ త్యాగం చేసిన శాంతి పరిరక్షకులజ్ఞాపకార్థం సంస్థ ప్రధాన కార్యాలయంలో స్మారక కుడ్యాన్ని ఏర్పాటుచేయనున్నారు. ఈ మేరకు భారత్ ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానానికి ఐరాససర్వ ప్రతినిధి సభ ఏకాభిప్రాయంతో ఆమోద ముద్ర వేసింది. రికార్డు స్థాయిలో 190 దేశాలు దాన్ని సమర్థించాయి. జూన్ 21న ఐరాస వేదికగా అంతర్జాతీయ యోగాదినోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్న నేపథ్యంలో తాజా పరిణామంచోటు చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అమరులైన శాంతి పరిరక్షకులకునివాళిగా కుడ్యాన్ని నిర్మించాలని ఆయన ఐరాసలో ఓ సదస్సు సందర్భంగా 2015లోనేప్రతిపాదించారు.

ప్రపంచ సుందరి ఎంపికకు వేదికగా భారత్

దాదాపుమూడు దశాబ్దాల విరామం తర్వాత భారత్ ప్రపంచ సుందరి ఎంపిక పోటీలకు మళ్లీఆతిథ్యం ఇవ్వనుంది. 1996లో ఈ అంతర్జాతీయ పోటీలకు భారత్ వేదికగా నిలిచింది. మళ్లీ ఇన్నాళ్లకు 71వ ప్రపంచ సుందరి – 2023 ఫైనల్ పోటీలు వచ్చే నవంబరులోఇక్కడ జరగనున్నాయి. తుది తేదీలు ఇంకా ఖరారు కాలేదు. మిస్ వరల్డ్ఆర్గనైజేషన్ ఛైర్‌పర్సన్, సీఈవో జులియా మోర్లే ఈ విషయాన్నిప్రకటించారు.

ఆరుసార్లు టైటిల్ గెలిచిన భారత్

ప్రతిష్ఠాత్మకమైన ప్రపంచ సుందరి టైటిల్‌ను భారత్ గతంలో ఆరుసార్లుగెలిచింది. రీటా ఫరియా (1966), ఐశ్వర్యారాయ్ (1994), డయానా హెడెన్ (1997), యుక్తాముఖి (1999), ప్రియాంకా చోప్రా (2000), మానుషి చిల్లర్ (2017) ఇప్పటివరకు భారత్ నుంచి ప్రపంచ సుందరీమణులుగా నిలిచారు.

హైపర్‌సోనిక్ క్షిపణిని ఆవిష్కరించిన ఇరాన్

ధ్వనితోపోలిస్తే ఏకంగా 15 రెట్లు వేగంగా దూసుకెళ్లే హైపర్‌సోనిక్ క్షిపణినిరూపొందించినట్లు ఇరాన్ ప్రకటించింది. ఆ అస్త్రాన్ని ఆవిష్కరించింది. ఈక్షిపణికి 'ఫత్తా' అని పేరు పెట్టారు. తాజాగా దీని సమూనాను ఇరాన్‌రివల్యూషనరీ గార్డ్‌లోని ఏరోస్పేస్ విభాగం అధిపతి జనరల్ అమిర్ అలీహాజీజాదే ఆవిష్కరించారు. ఈ క్షిపణి 1,400 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలనుఛేదించగలదని వివరించారు. దీన్ని నేలకూల్చగల అస్త్రమేదీ లేదన్నారు. దీనిద్వారా శత్రువుల దూకుడుకు కళ్లెం వేసే శక్తిని సాధించామని ఇరాన్‌అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫత్తాలో కదిలే నాజిల్‌ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. అందువల్ల అది మార్గమధ్యంలో తన గమనాన్నిమార్చుకోగలదని వివరించారు.

స్పార్క్ ర్యాంకుల్లో మెప్మాకు మొదటి స్థానం

జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (ఎన్‌యూఎల్‌ఎం) ప్రకటించిన సిస్టమాటిక్ ప్రొగ్రెసివ్ అండ్ రియల్ టైంర్యాంకింగ్ (స్పార్క్)లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. కేరళలో నిర్వహించిన జాతీయ కార్యశాలలో ఈపురస్కారాన్ని ఆ రాష్ట్ర స్థానిక స్వపరిపాలన మంత్రి రాజేశ్ చేతుల మీదుగామెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి అందుకున్నారు. ఈ మేరకు మెప్మా ఒకప్రకటన విడుదల చేసింది.

నెహ్రూ మ్యూజియం పేరు మార్పు

భారతతొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూకు పదహారేళ్ల అధికారిక నివాసంగాఉన్న తీన్‌మూర్తి భవన్‌లో ఏర్పాటు చేసిన నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్‌లైబ్రరీ సొసైటీ పేరును ప్రధానమంత్రుల మ్యూజియంగా మారుస్తూ కేంద్రం నిర్ణయంతీసుకుంది. సొసైటీ ఉపాధ్యక్షుడిగా ఉన్న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మ్యూజియం పేరు మార్చాలనినిర్ణయించినట్లు సాంస్కృతిక శాఖ వెల్లడించింది. నెహ్రూ నుంచి మోదీ వరకుఎంతో మంది ప్రధానులు చేసిన సేవలు, వారు ఎదుర్కొన్న సవాళ్లకు

సంబంధించిఅన్ని విషయాలను ఈ మ్యూజియం తెలియజేస్తుంది. అందుకే దీని పేరు మారుస్తూచేసిన ప్రతిపాదన స్వాగతించదగినదని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

93 ఏళ్ల తీన్‌మూర్తి భవన్

బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో రాబర్ట్ టోర్ రసెల్ అనే ఆర్కిటెక్ట్ 1929 – 30 ప్రాంతంలో దిల్లీ నడిబొడ్డున ఈ భవనాన్ని నిర్మించారు. అప్పట్లోఫ్లాగ్‌స్టాఫ్ హౌస్‌గా పిలిచిన ఈ భవనాన్ని బ్రిటిష్ ఆర్మీ కమాండర్ ఇన్‌చీఫ్ నివాసం కోసం కేటాయించారు. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చాక 'తీన్‌మూర్తి భవన్'గా పేరు మార్చి తొలి ప్రధాని నెహ్రూ 1964 మే 27న ఆయనమరణించే వరకు పదహారేళ్లకు పైగా ఇందులో నివసించారు. ఆ తర్వాత దీన్ని నెహ్రూస్మారక మ్యూజియంగా మారుస్తూ అదే ఏడాది నవంబర్ 14న రాష్ట్రపతిఎస్.రాధాకృష్ణన్ ప్రకటించారు. ఈ భవనం ముందున్న రాతిస్తంభం చుట్టూ బల్లెంచేతబూనిన ముగ్గురు సైనికుల కాంస్య విగ్రహాలు ఉంటాయి. 1918 నాటి మొదటిప్రపంచయుద్ధంలో వీరోచితంగా పోరాడిన జోధ్‌పుర్, హైదరాబాద్, మైసూర్ దళాలస్మారకార్థం వీటిని ఏర్పాటు చేశారు.

మధ్యవర్తిత్వ చట్టంపై నిపుణుల కమిటీ

అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా భారత్‌నుతీర్చిదిద్దాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిత్వం, సయోధ్యచట్టానికి సంబంధించి సంస్కరణలను సిఫార్సు చేసేంద]ుకు మాజీ న్యాయ కార్యదర్శిటి.కె.విశ్వనాథన్ నేతృత్వంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. దేశంలోనిన్యాయస్థానాలపై ఒత్తిడి తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకుకేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖలోని న్యాయ వ్యవహారాల విభాగం ఏర్పాటు చేసిన ఈకమిటీలో అటార్నీ జనరల్ ఎన్.వెంకటరమణి కూడా సభ్యుడు. న్యాయ మంత్రిత్వ శాఖఅదనపు కార్యదర్శి రాజీవ్ మణి, కొందరు సీనియర్ న్యాయవాదులు, ప్రైవేటున్యాయ సంస్థల ప్రతినిధులు, శాసన విభాగం, నీతి ఆయోగ్, జాతీయ రహదారులప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), రైల్వేలు, కేంద్ర ప్రజాపనుల విభాగంఅధికారులు ఇతర సభ్యులు.

'మిర్రర్' ఫోన్ హ్యాకింగ్ కేసు విచారణలో తొలిసారి కోర్టుకు హాజరైన ప్రిన్స్ హ్యారీ

బ్రిటన్‌రాజకుటుంబ చరిత్రలో మరో అరుదైన పరిణామం చోటు చేసుకుంది. గత 130 ఏళ్లలోతొలిసారిగా ఈ రాజకుటుంబానికి చెందిన ఓ వ్యక్తి కోర్టుకు హాజరయ్యారు. ఫోన్‌హ్యాకింగుకు సంబంధించిన కేసులో 'మిర్రర్' వార్తా సంస్థకు వ్యతిరేకంగాకింగ్ ఛార్లెస్-3 రెండో తనయుడు ప్రిన్స్ హ్యారీ (38) కోర్టు బోనులోనిలబడి సాక్ష్యం చెప్పారు. బ్రిటన్‌కు చెందిన 'మిర్రర్' గ్రూప్‌న్యూస్‌పేపర్స్ (ఎంజీఎన్) అనేక మంది ప్రముఖుల వ్యక్తిగత విషయాలనుసేకరించేందుకుగాను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిందనే ఆరోపణలువచ్చాయి. ఈ ఫోన్ హ్యాకింగ్ ఆరోపణలకు సంబంధించి ప్రిన్స్ హ్యారీతో పాటువంద మందికి పైగా ప్రముఖులు కోర్టులో దావా వేశారు. దీనిపై లండన్ హైకోర్టువిచారణ చేపట్టగా ఈ కేసులో సాక్ష్యం చెప్పేందుకు హ్యారీ న్యాయస్థానం ఎదుటహాజరయ్యారు. 1891లో బ్రిటన్ రాజకుటుంబానికి చెందిన ఎడ్వర్డ్-7 ఓ జూదంకేసులో ఇంగ్లిష్ హైకోర్టుకు హాజరై సాక్ష్యం చెప్పారు. ఇది ఆయన రాజుకాకముందు జరిగింది. మళ్లీ ఇన్నేళ్లకు ఆ కుటుంబ వారసుడు కోర్టు మెట్లుఎక్కాడు.

మణిపుర్‌లో శాంతి స్థాపనకు కమిటీ

హింసాత్మక ఘటనలతో అట్టుడుకుతున్న మణిపుర్‌లోశాంతి స్థాపన దిశగా కేంద్రం మరిన్ని చర్యలు చేపట్టింది. గవర్నర్‌నేతృత్వంలో శాంతి కమిటీని కేంద్ర హోం శాఖ నియమించింది. ఈ కమిటీలోముఖ్యమంత్రి, కొందరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీలకుచెందిన నాయకులు, ప్రజా సంఘాల నేతలను సభ్యులుగా నియమించింది. ఇంకా కమిటీలోమాజీ బ్యూరోక్రాట్లు, విద్యావేత్తలు, సాహితీవేత్తలు, కళాకారులు, సామాజికకార్యకర్తలు, వివిధ జాతుల నేతలు సభ్యులుగా ఉంటారని పేర్కొంది. జాతుల మధ్యశాంతి స్థాపన ప్రక్రియను సులభతరం చేసేందుకు, వారి మధ్య చర్చల నిర్వహణకు ఈకమిటీ చొరవ తీసుకుంటుందని కేంద్ర హోం శాఖ తెలిపింది.

సుస్థిర పర్యాటక రంగం కోసం కృషి చేయాలి

ప్రజాస్వామ్యానికిభారత్ తల్లి వంటిదని, ఆధ్యాత్మికత విలసిల్లిన పురాతన భూమి ఇది అని కేంద్రపర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మరింత సుస్థిర, సమ్మిళిత, దృఢమైన పర్యాటక రంగ నిర్మాణం కోసం అంతర్జాతీయ సమాజం కృషి చేయాలనిపిలుపునిచ్చారు. గోవాలో ఆయన జీ-20 నాలుగో టూరిజం వర్కింగ్ గ్రూప్‌సదస్సును ప్రారంభించి ప్రసంగించారు. మహిళా శక్తిని దేవతగా కొలిచే 50 శక్తిపీఠాలు సహా ఎంతో అద్భుతమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంపద భారత్‌సొంతమని తెలిపారు.

విద్వేషాగ్నులను చల్లార్చాలి

ప్రపంచశాంతి కోసం పోప్ ఫ్రాన్సిస్, కైరోలోని వెయ్యేళ్ల అల్ అజహర్ సున్నీఅభ్యసన కేంద్ర గ్రాండ్ ఇమాం షేక్ అహ్మద్ అల్ తయిబ్‌లు పిలుపు ఇచ్చారు.మానవ సౌభ్రాతృత్వాన్ని చాటి చెబుతూ సంఘర్షణలకు దారితీసే విద్వేషాగ్నులనుచల్లార్చాలని భద్రతా మండలి జరిపిన సమావేశానికి పోప్, గ్రాండ్ ఇమాంలువర్చువల్ సందేశమిచ్చారు. ప్రస్తుతం అంచెలంచెలుగా మూడో ప్రపంచ యుద్ధంనడుస్తోందనీ, అణ్వాస్త్రాలు ప్రపంచ మనుగడను ప్రమాదంలోకి నెడుతున్నాయనిహెచ్చరిస్తూ యుద్ధానికి స్వస్తి చెప్పాల్సిన సమయం వచ్చిందని పోప్‌సందేశించారు.మానవులంతా సోదరులమని అంగీకరించిన నాడు ప్రపంచ శాంతి సాధ్యమని 2019లోనే పోప్‌తో కలసి తాను సంయుక్త ప్రకటన చేశానని గ్రాండ్ ఇమాంగుర్తుచేశారు.

సమాచార అసమానతల్ని అధిగమిద్దాం

ధనిక, పేద దేశాల మధ్య ఆధునిక సమాచార సాంకేతిక అసమానతలను రూపుమాపాల్సిన అవసరంఉందని ప్రధాని మోదీ తెలిపారు. భారత దేశంలో పెనుమార్పులు తీసుకొచ్చినడిజిటలైజేషన్‌కు సంబంధించిన అనుభవాలను భాగస్వామ్య దేశాలతో పంచుకునేందుకుతాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. వారణాసిలో జరుగుతున్న జీ20 దేశాలమంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన దిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా ప్రసంగించారు. బడుగు దేశాలకు నిధుల లభ్యతపై భరోసా కల్పించేలాఅంతర్జాతీయ ఆర్థిక సంస్థలను సంస్కరించాల్సి ఉందని మోదీ స్పష్టం చేశారు.ప్రభుత్వ విధాన నిర్ణయాలకు, వనరులను సమర్థంగా కేటాయించడానికి, ప్రజలకుమెరుగైన సేవలు అందించడానికి అత్యంత నాణ్యమైన సమాచార (డేటా) లభ్యత ఆవశ్యకతరోజురోజుకీ పెరుగుతోందన్నారు. ప్రజలకు సాధికారత కల్పించడంలో ఆధునికసాంకేతికత కీలక భూమిక వహిస్తుందన్నారు. భారతదేశ వైవిధ్య వారసత్వానికిఅద్దంపడుతున్న ఈ నగరం దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు కలుసుకునే క్షేత్రమనితెలిపారు.

ఎస్‌డీజీపై భారత్ ప్రతిపాదనకు ఆమోదం

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాకారం దిశగా పురోగతి సాధించడానికి భారత్‌ప్రతిపాదించిన ఏడేళ్ల కార్యాచరణ ప్రతిపాదనకు జీ20 దేశాల మంత్రుల సమావేశంఆమోదం తెలిపింది. పర్యావరణ హితమైన జీవన శైలులను పెంపొందించుకునే విషయంలోపరస్పర సహకారం, భాగస్వామ్యానికి ఉద్దేశించిన మరో ప్రతిపాదనకూ సమ్మతిలభించింది.

ఉగ్రవాదంతో అంతర్జాతీయ భద్రతకు ముప్పు

అంతర్జాతీయభద్రత, శాంతికి ఉగ్రవాదం నుంచి తీవ్ర ముప్పు పొంచి ఉందని విదేశీ వ్యవహారాలమంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. దానిపై అన్ని దేశాలూ ఉక్కుపాదం మోపాలనిపిలుపునిచ్చారు. దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్‌లో బ్రిక్స్ దేశాలవిదేశాంగ మంత్రుల సదస్సును ఉద్దేశించి జైశంకర్ ప్రసంగించారు. కీలక సమకాలీనఅంశాలపై బ్రిక్స్ దేశాలు సమష్టిగా, నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలని ఆయనపిలుపునిచ్చారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాల్సినఆవశ్యకతను పేర్కొన్నారు. ఈ సంస్కరణల విషయంలో బ్రిక్స్ సభ్య దేశాలుచిత్తశుద్ధి ప్రదర్శించాలని సూచించారు.

లవ్రోవ్‌తో సమావేశం

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్‌తో జైశంకర్ కేప్‌టౌన్‌లోసమావేశమయ్యారు. ద్వైపాక్షిక అంశాలు సహా

బ్రిక్స్, జీ-20, షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సంబంధిత వ్యవహారాలపై చర్చలు జరిపారు. గత నెల రోజుల్లోవీరిద్దరూ భేటీ కావడం ఇది రెండోసారి. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్ (యూఏఈ), అర్జెంటీనా, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ సహా పలు దేశాలుబ్రిక్స్‌లో చేరికకు గతంలో ఆసక్తిని కనబర్చిన విషయం తెలిసిందే. భారత్‌తోపాటు బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా ప్రస్తుతం బ్రిక్స్ సభ్యదేశాలుగా ఉన్నాయి.

9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023

గుజరాత్‌లోనిసూరత్‌లో నిర్వహించిన యోగా దినోత్సవం రికార్డు సృష్టించింది. ఒకే చోట 1.53 లక్షల మంది యోగా చేశారు. ఇది గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటుసంపాదించుకుంది. సూరత్ శివారులోని డుమస్‌లో జరిగిన అంతర్జాతీయ యోగాదినోత్సవంలో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాగిన్నిస్ రికార్డ్స్‌కు చెందిన ధ్రువీకరణ పత్రాన్ని సంస్థ ప్రతినిధులుముఖ్యమంత్రికి అందజేశారు.

సూరత్‌లో నిర్వహించే యోగా డే సెషన్‌లో 1.25 లక్షల మంది పాల్గొనేలా చూడాలనిసూరత్ అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అయితే 1.50 లక్షల మందికిపైగా పాల్గొన్నారని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులువెల్లడించారు. రాజస్థాన్‌లోని కోటాలో 2018లో జరిగిన యోగా డే సెషన్‌లో 1,00,984 మంది పాల్గొనడం అప్పట్లో రికార్డు సృష్టించింది.

'ముడుమాల్' యునెస్కో గుర్తింపుకు కీలక ముందడుగు

నారాయణపేటజిల్లా ముడుమాల్‌లోని పురాతన, చారిత్రక గుర్తింపు ఉన్న మెన్హిర్స్‌కుయునెస్కో ప్రపంచ వారసత్వ సంపద కట్టడాల గుర్తింపు సాధించే దిశగా కీలకముందడుగు పడింది. ఆ జాబితాలో చేర్చేందుకు అవసరమైన డాక్యుమెంటేషన్, పరిరక్షణకు సాంకేతిక సహకారంపై తెలంగాణ పురావస్తు శాఖ, దక్కన్ హెరిటేజ్‌అకాడమీ ట్రస్టుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ మేరకు హైదరాబాద్‌లోపర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ క్యాంపుకార్యాలయంలో ఒప్పంద పత్రాలను ట్రస్టు కార్యదర్శి కె.ప్రభాకర్, ఆచార్య కేపీరావుకు అందజేశారు.

ఇదీ ప్రత్యేకత

ముడుమాల్ ఒక ప్రత్యేకమైన పురావస్తు ప్రదేశం. మెన్హిర్స్ అని పిలిచేఎత్తయిన 80 నిలువు రాళ్లు, వేలాది అమరిక రాళ్లు ఇక్కడ ఉన్నాయి.దక్షిణాసియాలోనే ఇలాంటి అమరిక ఉన్న అతిపెద్ద ప్రదేశం ఇదే. అధ్యయనంలో భాగంగా 2021 నవంబరు నుంచి దక్కన్ ట్రస్టు బృందం ఇప్పటికే పలుమార్లు ఈ స్థలాన్నిపరిశీలించింది.

పిండమార్పిడి విధానంలో సాహివాల్ దూడ జననం

దేశవాళీగోజాతిని వృద్ధిపరిచే క్రమంలో తితిదే చేపట్టిన పిండమార్పిడి (సరోగసీ)విధానం ద్వారా ఒంగోలు ఆవుకు సాహివాల్ జాతి దూడ జన్మించిందని తితిదే ఈవోఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతి శివారు ఎల్ఎస్‌నగర్ వద్ద ఉన్న ఎస్వీగోసంరక్షణశాలలో ఈవో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిచేపట్టిన ఈ ప్రక్రియ విజయవంతమైందని పేర్కొన్నారు. తితిదే పరిధిలోనిఆలయాల్లో నిత్యకైంకర్యాలకు అవసరమయ్యే పాలను దేశవాళీ ఆవుల నుంచే సేకరించాలనినిర్ణయించాం. వాటితోనే పెరుగు, నెయ్యి వంటి పదార్థాలు తయారు చేయిస్తాం. ఇందుకు గుజరాత్, రాజస్థాన్, హరియాణా రాష్ట్రాల నుంచి ఆవులు కొనుగోలుచేశాం.


ప్రస్తుతసీఎస్ జవహర్‌రెడ్డి సూచనలతో ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీతో చేసుకున్నఒప్పందం ప్రకారం సరోగెటివ్ యానిమల్స్‌ను ఎంపిక చేసుకొని, ఐవీఎఫ్ పద్ధతిలోదేశవాళీ ఆవుల సంతతిని పెంచాలని ప్రణాళిక రూపొందించాం. తితిదే తరఫున రూ.3.8 కోట్లు వెచ్చించి వెటర్నరీ వర్సిటీలో ప్రయోగశాల నెలకొల్పాం. ల్యాబ్‌లోకృత్రిమంగా పిండాలను వృద్ధి చేసి, గోశాలలోని ఆవుల గర్భంలోకి ప్రవేశపెట్టాం.11 ఆవులు గర్భం దాల్చగా, ఒంగోలు ఆవు సాహివాల్ పెయ్యదూడను ఈనింది. ఐదేళ్లలో 324 మేలు రకాలైన సాహివాల్ జాతి దూడలను ఉత్పత్తి చేస్తామని ఆయనవివరించారు.

AKS IAS®

Foundation For Competitive Exams

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

జులై - 2023



FREE BOOKLET TELUGU

UPSC / APPSC / TSPSC

Coaching & Test Series

14. తెలంగాణ

జల సంరక్షణలో ఆదిలాబాద్ జిల్లాకు మూడో స్థానం

జలవనరుల సంరక్షణకు కృషి చేస్తున్న సంస్థలు, వ్యక్తులను ప్రోత్సహించే దిశగాకేంద్ర జల్‌శక్తి శాఖ అవార్డులు ప్రకటించింది. ఉప రాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ జూన్ 17న 4వ జాతీయ జల అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఉత్తమరాష్ట్రం, జిల్లా, గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థ, మీడియా, పాఠశాల, విద్యా సంస్థ, పరిశ్రమ, ఎన్‌జీఓ, వినియోగదారుల సంఘం, కార్పొరేట్ సామాజికబాధ్యత విభాగాల్లో మొత్తం 41 మంది విజేతలకు ఈ పురస్కారాలుఅందించనున్నారు.

వీటిలోఉత్తమ రాష్ట్ర విభాగంలో మధ్యప్రదేశ్ మొదటి, ఒడిశా రెండు, ఆంధ్రప్రదేశ్, బిహార్‌లు సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచాయి. ఉత్తమ జిల్లాల విభాగంలోతెలంగాణలోని ఆదిలాబాద్‌కు మూడో స్థానం దక్కించుకోగా, ఉత్తమ గ్రామ పంచాయతీవిభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జగన్నాథపురం తొలి స్థానాన్నికైవసం చేసుకుంది. క్యాంపస్‌ను ఉత్తమంగా ఉపయోగించుకున్న విద్యా సంస్థలవిభాగంలో హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ రెండోస్థానాన్ని సొంతం చేసుకుంది. ఉత్తమ పరిశ్రమల విభాగంలో తిరుపతికి చెందినకాంటినెంటల్ కాఫీ ప్రొడక్ట్స్ ఇండియా లిమిటెడ్, తమిళనాడు కాంచీపురంలోనిఅపోలో టైర్స్ సంయుక్తంగా మూడో బహుమతి అందుకోనున్నాయి. ఉత్తమ స్వచ్ఛందసంస్థల కేటగిరీలో అనంతపురానికి చెందిన యాక్షన్ ఫ్రటెర్నా కన్సోలేషన్‌బహుమతి పొందింది.

అత్యంత ఖరీదైన నగరాల్లో హైదరాబాద్

భారత్‌లోవిదేశీయులకు అత్యంత ఖరీదైన నగరాల్లో హైదరాబాద్‌కూ చోటు లభించింది.దేశీయంగా చూస్తే ఈ జాబితా అగ్రస్థానంలో ముంబయి నిలిచింది. ఆ తర్వాతిస్థానాల్లో దిల్లీ, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, పుణె ఉన్నాయని 'మెర్సర్స్ 2023 కాస్ట్ ఆఫ్ లివింగ్ సర్వే' చెబుతోంది. ప్రతి నగరంలో వసతి, రవాణా, ఆహారం, దుస్తులు, గృహోపకరణాలు, వినోదం వంటి 200 వరకు అంశాలకయ్యే వ్యయాలనుపరిగణనలోకి తీసుకుని, ఈ జాబితా రూపొందించారు.

ముఖ్యాంశాలు..

ప్రపంచంమొత్తం మీద ఖరీదైన నగరాల్లో ముంబయికి 147వ స్థానం దక్కింది. దిల్లీ 169, చెన్నై 184, బెంగళూరు 189, హైదరాబాద్ 202, కోల్‌కతా 211, పుణె 213వస్థానాల్లో నిలిచాయి.

అంతర్జాతీయంగాచూస్తే హాంకాంగ్, సింగపూర్, జూరిచ్ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. చాలాతక్కువ ఖరీదైన ప్రాంతాల్లో హవానా (ఈ ఏడాది ఇది 83 స్థానాలు కోల్పోయింది), పాకిస్థాన్‌లోని కరాచీ, ఇస్లామాబాద్ ఉన్నాయి.

ముంబయితోపోలిస్తే చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, పుణెల్లో వసతి ఖర్చులు 50 శాతంతక్కువగా ఉన్నాయి. విదేశీ ఉద్యోగులకు కోల్‌కతాలో అత్యంత తక్కువ వసతిఖర్చులున్నాయి.

అంతర్జాతీయర్యాంకింగ్‌లో భారత నగరాల స్థానాల్లో మార్పులు కనిపించాయి. కరెన్సీఊగిసలాటలు, ఐరోపా వంటి ప్రాంతాల్లో వస్తువులు, సేవల ధరల్లో మార్పులు ఇందుకుకారణంగా నిలిచాయి.

నిర్వహించుకోవాలనుకునే బహుళ జాతి కంపెనీ (ఎమ్ఎన్‌సీ)లకుఆసియా పసిఫిక్ ప్రాంతంలో షాంఘై, బీజింగ్, టోక్యోలతో పోలిస్తే ముంబయి (147), దిల్లీ (169) వ్యయాల పరంగా మంచి గమ్యస్థానాలుగానిలుస్తున్నాయి.

ఆసియాలోఅత్యంత ఖరీదైన అగ్రగామి 35 నగరాల్లో ముంబయి, దిల్లీ నిలిచాయి. ఆసియానగరాల్లో ముంబయి స్థానం గతేడాదితో పోలిస్తే ఒక స్థానం తగ్గి 27కు చేరింది.

ఫిర్యాదుల పరిష్కారంలో తెలంగాణ నం.1

ఫిర్యాదులపరిష్కారంలో తెలంగాణ మొదటి స్థానం సాధించగా ఆంధ్రప్రదేశ్ 10వ స్థానానికిపరిమితమైంది. కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం విడుదలచేసిన కేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కారం,

పర్యవేక్షణ వ్యవస్థ (సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ అండ్ మానిటరింగ్‌సిస్టం)కు సంబంధించి విడుదల చేసిన మే నెల నివేదిక ఈ విషయాన్నివెల్లడించింది. రాష్ట్రాలను ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 15 వేలకు మించి ఫిర్యాదులున్న పెద్దరాష్ట్రాలు, 15 వేల వరకు ఫిర్యాదులున్నరాష్ట్రాలుగా విభజించి ఈ ర్యాంకులు ప్రకటించింది.

ఇందులో 15 వేల వరకు ఫిర్యాదులున్న జాబితాలో 72.49 శాతం పరిష్కరించి తెలంగాణ తొలిర్యాంకు సాధించగా, 8.61 శాతం పరిష్కారంతో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలోనిలిచింది.70 శాతానికి పైగా ఫిర్యాదులు పరిష్కరించిన రాష్ట్రాల్లోలక్షద్వీప్, తెలంగాణ మాత్రమే ఉన్నాయి.10 శాతం లోపు మాత్రమే పరిష్కరించిపశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ చివరి స్థానాలకు పరిమితమయ్యాయి.

దేశవ్యాప్తంగాఅన్ని రాష్ట్రాలకూ కలిపి 3,09,417ఫిర్యాదులు అందాయి. వీటికి అదనంగా 1,87,068 ఫిర్యాదులు గత ఏడాది నుంచి వచ్చాయి. ఇందులో 3,01,772 ఫిర్యాదులనుపరిష్కరించగా, 1,94,713 పెండింగ్‌లో ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. మొత్తంగా ఒక్కో ఫిర్యాదు పరిష్కారానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలుసగటున 67 రోజులు తీసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సగటున 8 రోజుల సమయంతీసుకొని, అతి తక్కువ సమయం తీసుకున్న రాష్ట్రంగా టాప్‌లో నిలిచింది. 12 రోజుల సగటు సమయంతో లక్షద్వీప్ రెండో స్థానాన్ని ఆక్రమించింది.

కామన్‌సర్వీస్ సెంటర్ల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో ఆరు రాష్ట్రాలు ఒక్కదాన్నికూడా పరిష్కరించలేదు. ఆ జాబితాలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు మణిపుర్, హిమాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్ ఉన్నాయి.

మేనెలలో తెలంగాణ ప్రభుత్వానికి 2,633 ఫిర్యాదులు రాగా అందులో 72.49% పరిష్కారమయ్యాయి. ఏపీ ప్రభుత్వం ముందుకు 8,006 రాగా, అందులో కేవలం 8.61% మాత్రమే పరిష్కరించినట్లు ఈ నివేదిక పేర్కొంది.

తెలంగాణకు పీఎం-స్వనిధి పురస్కారాలు

వీధివ్యాపారులకు రుణాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుప్రవేశపెట్టిన పీఎం–స్వనిధి, పట్టణ ప్రగతి పథకాల అమలులో తెలంగాణ కనబరిచినఉత్తమ పనితీరును కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. దిల్లీలోనివిజ్ఞాన్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖమంత్రి హర్‌దీప్ సింగ్ పురీ తెలంగాణ అధికారులకు అవార్డులు అందజేసిఅభినందించారు. రాష్ట్రంలోని మూడు నగరాలు మూడు కేటగిరీల్లో దేశంలోనే టాప్‌లోనిలవగా వివిధ కేటగిరీల్లో పలు పట్టణాలు మొదటి 10 స్థానాలను ఆక్రమించాయి. ఈపథకాల కింద 3 దశల్లో రాష్ట్రంలోని 5,13,428 మంది వీధి వ్యాపారులకురూ.695.41 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలంగాణ ప్రభుత్వంతెలిపింది.

ముఖ్యాంశాలు..

లక్షలోపుజనాభా ఉన్న 3,555 పట్టణాల్లో ఒక్కో వీధి వ్యాపారికి రూ.10 వేల వరకు రుణాలపంపిణీలో తెలంగాణలోని సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, కామారెడ్డి, బోధన్, జహీరాబాద్, సంగారెడ్డి, మంచిర్యాల, పాల్వంచ, ఆర్మూర్ పట్టణాలు తొలి 10 స్థానాల్లో నిలిచాయి.

లక్ష నుంచి 10 లక్షల జనాభా ఉన్న నగరాల్లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ, నిజామాబాద్ కార్పొరేషన్ 10వ స్థానం సాధించాయి.

40 లక్షలకు పైబడిన జనాభా ఉన్న మెగాసిటీల్లో గ్రేటర్ హైదరాబాద్ 3వ స్థానంలో నిలిచింది.

ఒక్కొక్కరికిరూ.20 వేల వరకు రుణాలు పంపిణీ చేసిన పట్టణాల్లో సిరిసిల్ల, కామారెడ్డి, నిర్మల్, బోధన్, సిద్దిపేట, మంచిర్యాల, కోరుట్ల, ఆర్మూర్, సంగారెడ్డి, జహీరాబాద్‌లు తొలి 10 స్థానాలు పొందాయి. ఇదే కేటగిరీలో లక్ష నుంచి 10 లక్షలవరకు జనాభా ఉన్న నగరాల్లో నిజామాబాద్ 2వ, కరీంనగర్ 3, రామగుండం 10వస్థానంలో, మెగాసిటీల్లో జీహెచ్ఎంసీ 2వ స్థానంలో నిలిచింది.

రూ.50 వేల వరకు రుణాల పంపిణీ విభాగంలో లక్షలోపు జనాభా పట్టణాల్లో నిర్మల్, గద్వాల, సంగారెడ్డి, సిరిసిల్ల, పాల్వంచ, సిద్దిపేట, కొత్తగూడెం, బోధన్, వనపర్తి తొలి తొమ్మిది స్థానాలు సాధించాయి. ఇదే రుణ విభాగంలో లక్ష నుంచి 10 లక్షల జనాభా

కేటగిరీలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ స్థానంలో, రామగుండం 3, కరీంనగర్ 4, నిజామాబాద్ కార్పొరేషన్లు 10వ స్థానంలోనిలిచాయి. మెగాసిటీ కేటగిరీలో జీహెచ్ఎంసీ తొలి స్థానాన్ని ఆక్రమించింది.

'పట్టణప్రగతి' కింద అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో వ్యాపార ప్రాంతాలుఏర్పాటుచేసి 2,676 వెండింగ్ షెడ్లు నిర్మిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వంపేర్కొంది. ఇందులో 1,294 షెడ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి పురోగతిలోఉన్నాయని వివరించింది.

తెలంగాణలో 'మహిళలు - వృద్ధాప్యం'పై హెల్ప్ ఏజ్ ఇండియా సర్వే

ఇంట్లోప్రతి ఒక్కరి అవసరాలు తీర్చేది అమ్మ. కుటుంబ సంక్షేమానికి విరమణ లేకుండాశ్రమించేది అమ్మ. జీవితంలోని ప్రతి అడుగులోనూ ఆమె లేకుండా ఏదీ జరగదు. మరిఆమెకు వృద్ధాప్యం వస్తే మాత్రం అందరూ దూరం పెడుతున్నారు. యోగక్షేమాలుకనుక్కోవడం అటుంచి అమానుషంగా దాడులకు దిగుతున్నారని, మానసికంగావేధిస్తున్నారని హెల్ప్ ఏజ్ ఇండియా సర్వేలో వెల్లడైంది.

'మహిళలు – వృద్ధాప్యం'పై జాతీయ స్థాయి అధ్యయనంలో భాగంగా తెలంగాణలోని హైదరాబాద్తోపాటు వనపర్తి, భద్రాద్రి – కొత్తగూడెం జిల్లాల్లో 60–80 ఏళ్ల వయసున్న వృద్ధమహిళలపై ఈ సంస్థ ఇటీవల సర్వే నిర్వహించింది. ఈ నివేదికను వృద్ధులపైవేధింపుల నిరోధానికి ప్రపంచ అవగాహన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్లోనిసుందరయ్య విజ్ఞాన కేంద్రంలో క్రీడాకారిణి జె.జె.శోభ ఆవిష్కరించారు. ఈసర్వేలో విస్తుగొలిపే దారుణ విషయాలు బహిర్గతమయ్యాయి.

సొంతపిల్లలే అత్యవసర సమయాల్లో సంరక్షణ చర్యలు చూడటంలేదని, కావాలనే దూరంపెడుతున్నారని, ఆర్థికంగానూ మోసాలకు ఒడిగడుతున్నారని వెల్లడైంది. పైగాతల్లులపై దాడులు చేస్తున్న వారిలో కొడుకులు, కోడళ్లు ఎక్కువగా ఉండటం ఆందోళనకలిగిస్తోంది. ఎన్ని బాధలు పెట్టినా, వేధింపులకు గురి చేసినా 90% మందివృద్ధ తల్లులు మౌనంగా ఉంటున్నారని, 10% మంది మాత్రమే తమ బాధల్ని ఇతర కుటుంబసభ్యులు, బంధువులకు చెప్పుకొని సహాయం చేయాలని కోరుతున్నట్లు సర్వేలోతేలింది. ఇవి చాలవన్నట్లు 6% మంది వృద్ధురాళ్లు లింగ వివక్షను, 20% మందిసామాజిక వివక్షను ఇప్పటికీ ఎదుర్కొంటున్నారు. వృద్ధ మహిళల్లో 38% మందికుటుంబాలతో కలిసి ఉంటే 36% ఒంటరిగా జీవిస్తున్నారు. కలిసున్నా, దూరంగాఉంటున్నా కనీసం మాట్లాడటానికి పిల్లలు శ్రద్ధ చూపడంలేదు.

ఆహార భద్రతా ప్రమాణాల్లో 14వ స్థానంలో తెలంగాణ

కేంద్రఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ విడుదల చేసిన రాష్ట్రాల ఆహార భద్రతాప్రమాణాల సూచీలో తెలంగాణ 14, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచాయి.దేశంలోని 20 పెద్ద రాష్ట్రాలు, 8 చిన్న రాష్ట్రాలు, 8 కేంద్రపాలితప్రాంతాలను మూడు కేటగిరీలుగా విభజించి ప్రకటించిన ర్యాంకులను ఇక్కడ కేంద్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, సహాయ మంత్రి ఎస్పీసింగ్భేగల్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో కమలవర్ధన్రావు ఇక్కడి విజ్ఞాన్ భవన్లోజరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు.

ఆహారభద్రతా ప్రమాణాల పరిశీలనకు ఆరు కేటగిరీల్లో మార్కులు నిర్దేశించిపనితీరును లెక్క తేల్చారు. తెలంగాణ 32 మార్కులు సాధించి 14వ స్థానంలోనిలవగా, 24 మార్కులతో ఆంధ్రప్రదేశ్ 17వ స్థానానికి పరిమితమైంది. పెద్దరాష్ట్రాల్లో కేరళ, పంజాబ్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తర్ప్రదేశ్లు తొలి 5 స్థానాల్లో నిలిచాయి. ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, బిహార్, ఝార్ఖండ్లు చివరి 5 స్థానాలకు పరిమితమయ్యాయి. తెలంగాణ గత ఏడాదితో పోలిస్తేఒక ర్యాంకు మెరుగుపడగా, ఆంధ్రప్రదేశ్ యథాతథంగా 17వ స్థానంలోనే ఉంది.

అడవుల వృద్ధి, వ్యర్థాల నిర్వహణ, తదితరాల్లో తెలంగాణకు అగ్రస్థానం

తెలంగాణమరో ఘనత సాధించింది. అడవుల పెరుగుదల, మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి తదితర పర్యావరణహిత కార్యక్రమాల్లో దేశంలోనే అగ్రస్థానంలోనిలిచింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో శాస్త్ర పర్యావరణ కేంద్రం (సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ – సీఎస్ఈ) 'స్టేట్ ఆఫ్స్టేట్స్ ఎన్విరాన్మెంట్' పేరుతో విడుదల చేసిన

నివేదిక ఈ విషయాన్నివెల్లడించింది. దేశంలో మొత్తం 29 రాష్ట్రాలకు ర్యాంకులు ఇవ్వగా, 7.213 పాయింట్లతో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. 2.757 పాయింట్లతో రాజస్థాన్‌చివరి స్థానంలో ఉంది. మిగిలిన 27 రాష్ట్రాలు 3 నుంచి 7 వరకూ పాయింట్లుసాధించాయి. తెలంగాణ తర్వాత స్థానాల్లో వరుసగా గుజరాత్, గోవా, మహారాష్ట్ర, హరియాణా, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. పచ్చదనం వృద్ధిలో ముందుండే ఈశాన్యరాష్ట్రాలు ఈసారి చివరి 10 స్థానాల్లో ఉన్నాయి. మొత్తం 10 పాయింట్లలో అడవులశాతానికి అత్యధికంగా 3 పాయింట్లు, ఘన వ్యర్థాల శుద్ధికి 1.5, మురుగు నీటిశుద్ధికి 1.5, సంప్రదాయేతర ఇంధన స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలకు 1, నదీ పరీవాహక ప్రాంతాల కాలుష్యం తగ్గుదలకు 1, భూగర్భ జలాలు, నీటి వనరులకుఒక్కో పాయింట్‌ను సీఎస్‌ఈ కేటాయించింది.

తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.08 లక్షలు

తెలంగాణ రాష్ట్ర ప్రజల వార్షిక (2022 – 23) తలసరి ఆదాయం ప్రస్తుత ధరల ప్రకారం రూ.3,08,732 అని పదేళ్ల రాష్ట్రఆర్థికాభివృద్ధి నివేదిక వెల్లడించింది. రాష్ట్ర అర్థ, గణాంక శాఖరూపొందించిన ఈ నివేదికను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో దేశంలోని 16 రాష్ట్రాల వార్షిక తలసరి ఆదాయాల వివరాలను పొందుపరిచింది. ఆంధ్రప్రదేశ్‌తలసరి ఆదాయం గతేడాది రూ.2.19 లక్షలని తెలిపింది. జాతీయ తలసరి ఆదాయం రూ.1.72 లక్షలలేనని దానికన్నా 1.8 రెట్లు అధికంగా తెలంగాణలో ఉన్నట్లు స్పష్టంచేసింది. రాష్ట్రం ఏర్పడిన 2014 – 15లో తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో 10వస్థానంలో ఉండగా ఇప్పుడు ఒకటో స్థానానికి చేరింది. 2014 – 23 మధ్యకాలంలోతలసరి ఆదాయం సగటు వృద్ధి రేటు 12.1% నమోదు ద్వారా దక్షిణ భారత రాష్ట్రాల్లోఅగ్రస్థానంలో నిలిచింది.

ముఖ్యాంశాలు..

ప్రస్తుత ధరల ప్రకారం.. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) తెలంగాణఏర్పడిన ఏడాది (2014 – 15)లో రూ.5.05 లక్షలు. అది 2022 – 23 నాటికిరూ.12.93 లక్షలు దాటింది.

జీఎస్‌డీపీలోవ్యవసాయ, అటవీ, మత్స్య, పశుసంపదలు ఉన్న ప్రాథమిక రంగం వాటా 21.1 శాతానికిచేరింది.2014 – 23 మధ్యకాలంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల వార్షిక సగటువృద్ధి రేటు ప్రస్తుత ధరల్లో 12.8%.

జీఎస్‌డీపీలోప్రాథమిక రంగం మొత్తం విలువ నిరుడు రూ.2.17 లక్షల కోట్లుంటే అందులో పంటలఉత్పత్తులదే రూ.1.08 లక్షల కోట్లుగా తేలింది.

ఉత్పత్తి, నిర్మాణం, విద్యుత్, నీటి సరఫరా తదితర విభాగాలున్న ద్వితీయ రంగం వాటా జీఎస్‌డీపీలో 21.2 శాతానికి చేరింది.

వాణిజ్యం, హోటళ్లు, రియల్ ఎస్టేట్, రవాణా, వృత్తిపరమైన సేవలు తదితరాలుండే తృతీయరంగం వాటా 62.2%.ఈ రంగం మొత్తం విలువ రూ.7.22 లక్షల కోట్లను దాటింది.ఇందులో అత్యధికంగా రియల్‌ఎస్టేట్, ఆస్తుల యాజమాన్యాల విలువే రూ.2.49 లక్షలకోట్లకుపైగా ఉంది. వీటిలో వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాటివిలువ రూ.2.16 లక్షల కోట్లకు పైగా నమోదైంది.

మూడు జిల్లాలదే అధిక వాటా

దేశ జీడీపీలో తెలంగాణ వాటా గత తొమ్మిదేళ్లలో 4 నుంచి 5 శాతానికి పెరిగింది

రాష్ట్రజీఎస్‌డీపీలో 43.72% వాటా రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలదే.

2021 – 22లో వరంగల్ అర్బన్, భద్రాద్రి–కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలుజీఎస్‌డీపీ వృద్ధి రేటులో వరుసగా 34.2, 24.9, 24.9 శాతంతో ముందున్నాయి.అన్ని జిల్లాల్లో వృద్ధి రేటు సాధారణ స్థాయిలో సానుకూలంగా ఉంది.

2021 – 22లో జాతీయ కనీస వృద్ధి రేటు 15.9 శాతంతో పోలిస్తే తెలంగాణలోని 25 జిల్లాలు ముందున్నాయి.

రంగారెడ్డిజిల్లాప్రజలు తలసరి ఆదాయం రూ.7.58లక్షలతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలోనిలిచారు. జాతీయ సగటుతో పోలిస్తే ఈ జిల్లావాసులు 5.1 రెట్లు ఎక్కువ ఆదాయంతోముందున్నారు.

అత్యల్పంగా వికారాబాద్ రూ.1.54 లక్షలతో అట్టడుగునఉంది.

స్థూలజిల్లా జాతీయోత్పత్తి (జీడీడీపీ)లోనూ రూ.2.26 లక్షల కోట్లతో రంగారెడ్డిజిల్లా అగ్రస్థానంలో ఉంది. రూ.6,240 కోట్లతో ములుగు అట్టడుగున నిలిచింది.

తెలంగాణలోని అయిదు నిర్మాణాలకు అంతర్జాతీయ 'గ్రీన్ యాపిల్' పురస్కారాలు

లండన్‌కుచెందిన అంతర్జాతీయ సంస్థ గ్రీన్ ఆర్గనైజేషన్ తెలంగాణలోని అయిదునిర్మాణాలను 'గ్రీన్ యాపిల్' పురస్కారాలకు ఎంపిక చేసింది. ఈ మేరకురాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం పంపింది. అద్భుతమైన ధార్మిక విభాగాలకేటగిరీలో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని, అందమైన కార్యాలయ భవనవిభాగంలో రాష్ట్ర సచివాలయం, ప్రత్యేక కార్యాలయ అంశంలో ఇంటిగ్రేటెడ్ పోలీసుకమాండ్ కంట్రోల్ సెంటర్, అద్భుత పునరుద్ధరణకు గాను వారసత్వ విభాగంలోమొజంజాహి మార్కెట్, అందమైన ఆకృతి గల దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జినివంతెనల విభాగంలో ఎంపిక చేసింది.

రాష్ట్రపురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ లండన్‌లో జూన్ 16న రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ పురస్కారాలను స్వీకరించనున్నారు. గ్రీన్‌ఆర్గనైజేషన్ సంస్థ 2016 నుంచి పర్యావరణ హితం, సుందర భవనాలు, నిర్మాణాలకుగ్రీన్ యాపిల్ పేరిట అంతర్జాతీయ పురస్కారాలు అందజేస్తోంది. దీని కోసంరాష్ట్ర ప్రభుత్వం తరపున దరఖాస్తు చేయగా అయిదు నిర్మాణాలు ఎంపికయ్యాయి.

'రెరా' ఛైర్మన్‌గా సత్యనారాయణ

తెలంగాణరాష్ట్రంలో ఎట్టకేలకు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా)ఏర్పాటైంది. ఛైర్మన్, ఇద్దరు సభ్యులతో పూర్తిస్థాయి అథారిటీని నియమిస్తూరాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పురపాలక శాఖడైరెక్టర్‌గా ఉన్న ఎన్.సత్యనారాయణను రెరా ఛైర్మన్‌గా నియమించింది. వాణిజ్యపన్నుల శాఖలో అదనపు కమిషనర్‌గా ఉద్యోగ విరమణ చేసిన లక్ష్మీనారాయణ జన్ను, డైరెక్టర్ అండ్ కంట్రీ ప్లానింగ్ విశ్రాంత డైరెక్టర్‌కె. శ్రీనివాసరావులను సభ్యులుగా నియమించింది. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచిఅయిదేళ్లు లేదా 65 సంవత్సరాల వయసు, ఏది ముందయితే అప్పటివరకు వారు పదవుల్లోకొనసాగుతారు.

రూ.2.41 లక్షల కోట్లకు చేరిన తెలంగాణ ఐటీ ఎగుమతులు

హైదరాబాద్‌ఇక మెట్రోపాలిటన్ నగరం కాదని, అంతర్జాతీయ నగరమని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌పేర్కొన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ ఐటీ ఎగుమతులు, ఉద్యోగాల్లోగణనీయ వృద్ధినమోదైందని,దేశానికికొత్తగా వచ్చినప్రతి రెండు ఐటీఉద్యోగాల్లో తెలంగాణకు ఒకటి దక్కుతోందని అన్నారు. ఐటీ ఎగుమతులు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనలో ప్రస్తుత వృద్ధి రేటు కేవలం ఆరంభం మాత్రమేఅని, భవిష్యత్తులో టీహబ్, ఇతర ఆవిష్కరణల్లో మరిన్ని యూనికార్న్‌లువస్తాయని, ఇతర రంగాల్లో భారీ పెట్టుబడులతో కొత్త ఉద్యోగాలు వస్తాయనివివరించారు.

జాతీయస్థాయిలోఐటీ వృద్ధి రేటు 9.36 శాతం ఉండగా తెలంగాణ వృద్ధి రేటు 31.44 శాతంనమోదైందని వెల్లడించారు.2021 – 22తో పోల్చితే 2022 – 23 సంవత్సరానికి ఐటీఎగుమతులు రూ.57,706కోట్లు పెరిగి రూ.2,41,275 కోట్లుగా నమోదైందని, ప్రత్యక్ష ఉద్యోగుల సంఖ్య 1,26,894 పెరగడంతో (16.2 శాతం) మొత్తం ఉద్యోగులసంఖ్య 9,05,715కి చేరిందని తెలిపారు.

ఐటీవృద్ధి రేటులో ఆర్థిక సేవల రంగం కీలకంగా వ్యవహరించిందని, ఫార్మా రంగంనుంచి వృద్ధి రేటు పెరుగుతోందని వెల్లడించారు. టీ–హబ్‌లో జరిగినకార్యక్రమంలో ఐటీ శాఖ 2022 – 23 వార్షిక ప్రగతి నివేదికను మంత్రి కేటీఆర్‌విడుదల చేశారు.

సింగరేణి థర్మల్‌ప్లాంట్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం

పర్యావరణహితంగావిద్యుదుత్పత్తి, గనుల తవ్వకం చేపడుతున్నందుకు సింగరేణి సంస్థకు మరోప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. పీసీబీ హైదరాబాద్‌లో నిర్వహించినకార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు ఈ అవార్డును థర్మల్ ప్లాంటు ప్రధాన అధికారి విశ్వనాథ రాజుకుప్రదానం చేశారు.

15. ఆంధ్రప్రదేశ్

మంగళగిరి పుష్కరిణిలో బయటపడిన మరికొన్ని మెట్లు

గుంటూరుజిల్లాలోని మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం పుష్కరిణిలోపూడిక తొలగింపు సందర్భంగా మరికొన్ని మెట్లు బయటపడ్డాయి. కోనేరు మధ్య భాగంలోఓ బావి ఉందని గుర్తించారు. అది బురదతో నిండి ఉండటంతో పూడిక తీస్తున్నారు. ఈక్రమంలో మెట్ల మార్గం బావిలో వరకున్నట్లు గుర్తించారు. బయటపడిన మెట్లలోనాలుగింటిపై మండప నిర్మాణం ఆకారంలో చెక్కిన నమూనాలు వెలుగుచూశాయి. గతంలోఇదే కోనేరులో రాతిపై చెక్కిన నాలుగు శివలింగాలు బయటపడిన విషయం విదితమే.ఇప్పటివరకు 80 రాతి మెట్లు బయటపడ్డాయి.

మూలధన వ్యయంలో అట్టడుగున ఏపీ

దేశంలోనేఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూలధన వ్యయంలో అధఃపాతాళానికి చేరింది. 25 రాష్ట్రాల మూలధన వ్యయాలను పరిశీలిస్తే అందులో ఏపీ అట్టడుగున ఉంది. మనపొరుగున ఉన్న కర్ణాటక దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. చివరకు దేశంలోనేఅతి చిన్న రాష్ట్రాలైన నాగాలాండ్, అస్సాం, త్రిపుర కంటే కూడా వెనకబడటంగమనార్హం. అతి చిన్న రాష్ట్రమైన నాగాలాండ్ మూలధన వ్యయం రూ.7,936 కోట్లుకాగా ఆంధ్రప్రదేశ్ మూలధన వ్యయం రూ.6,917 కోట్లే. చాలా రాష్ట్రాలు తమ 2022 – 23 బడ్జెట్ మూలధన కేటాయింపుల్లో 50 శాతం, అంతకంటే ఎక్కువ మూలధన వ్యయంచేయగా ఆంధ్రప్రదేశ్‌లో అది 23% మాత్రమే అని బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదలచేసిన నివేదిక వెల్లడించింది.

ఈనివేదిక ప్రకారం దేశంలోని కర్ణాటక, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, బిహార్‌రాష్ట్రాలు తమ బడ్జెట్ మూలధన కేటాయింపులకు మించి ఖర్చుపెట్టాయి.8 రాష్ట్రాలు కేటాయింపుల్లో 70% పైన, మరో 9 రాష్ట్రాలు 50% పైన మూలధన వ్యయంచేశాయి.

మూలధన వ్యయం అంటే..

ప్రాజెక్టుల నిర్మాణం, రహదారులు, భవనాలు, ఆరోగ్య సౌకర్యాలు, విద్యుతదితరాలపై ఖర్చు చేసే మొత్తాన్ని మూలధన వ్యయంగా పరిగణిస్తారు. ఈ వ్యయం వల్లసంపద సృష్టి జరుగుతుంది. ఈ ఖర్చులు చేయడం వల్ల భవిష్యత్తులో ఆదాయం సమకూరిరాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందువల్ల సంపద సృష్టికి మూలధన వ్యయమేఆధారం. ఇప్పుడు పెట్టే ఖర్చుతో ప్రజల ఆదాయం పెరుగుతుంది. జీవనోపాధిఅవకాశాలు మెరుగుపడతాయి. ఉదాహరణకు ఒక ప్రాజెక్టు కడితే దాని ద్వారా లక్షలఎకరాలకు సాగునీటి వసతి కల్పించవచ్చు. తద్వారా పంటలు పండి, రైతులకు ఆదాయంలభిస్తుంది. వ్యవసాయంపైనే ఆధారపడిన ఇతర రంగాల్లోనూ వృద్ధి నమోదవుతుంది.అంతిమంగా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది.

ఉత్తమ పోలీసు స్టేషన్‌గా హనుమంతునిపాడు

ప్రకాశంజిల్లాలోని హనుమంతునిపాడు పోలీసు స్టేషన్‌ను ఉత్తమ పోలీసు స్టేషన్‌గాకేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఎంపిక చేసిందని డీజీపీ కేవి రాజేంద్రనాథ్‌రెడ్డితెలిపారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రామాణికంగా నేరాల నియంత్రణ, శాంతి భద్రతలను అదుపు చేయడంతో పాటు తొమ్మిది అంశాలను కేంద్రంపరిశీలిస్తుంది. వాటిపై ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుని ఏటా ఉత్తమపోలీసుస్టేషన్ల జాబితాను ప్రకటిస్తుంది. 2022 సంవత్సరానికి సంబంధించిహనుమంతునిపాడు స్టేషన్ ఎంపికైందని డీజీపీ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీమల్లికగార్గ్‌కు రూ.25 వేలు, స్టేషన్ ఎస్ఐ కృష్ణపావనికి రూ.10 వేలుబహుమతిగా ఇచ్చారు. కేంద్ర హోం శాఖ ఇచ్చిన సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీనివారికి అందించారు.

Group-1 Toppers

AKS IAS
Foundation For Competitive Exams





Rani Susmitha
RANK - 1 | Deputy Collector



Sreenivasulu Raju K
RANK - 2 | Deputy Collector



Kuruba Madhulatha
RANK - 7 | Deputy Collector



Devarakonda Akhila
Deputy Collector



Puthi Bhavana
Deputy Collector



Heela Saron
Deputy Collector



M. Sunny Vamshi Krishna
Deputy Collector



Aswin Mani Deep K
DSP



Gondesi Bhanodaya
DSP



Prasad
Deputy Collector



Y Bavani Shankari
DSP



P.Sindhu Priya
DSP



Veesa Dheeraj
DSP



P Sai Eswar Yaswanth
DSP



D Paavan Kumar
DSP



K.Aravind
DSP



Marripati Hemalatha
DSP



Thiruveedhula Chiranjeevi
Assistant Prohibition & Excise Superintendent



Mangu Sriram
Assistant Prohibition & Excise Superintendent



Kundula Pooja Vihari
Assistant Treasury Officer



T.Sanyasi Rao
Assistant Treasury Officer



A K Sravan Siddu
Assistant Audit Officer



K Praveen Kumar Reddy
Assistant Audit Officer



K Venkata Siva Prasad
District Tribal Welfare Officer



Manisha
Regional Transport Officers



Thirupathirao Ganta
Assistant Commissioner of State Tax



T Chandra Mouli
MPDO



B Krishna Mahesh Reddy
MPDO



Kavya Geetika
MPDO



Sai manohar
MPDO



Bheeram Srikanth Reddy
MPDO



Kandula Kiran Kumar
MPDO



G Nitin
MPDO



K.Geethanjali
MPDO



Allur Mohammd Khadeer
MPDO



Mr. Y Obulesh
Municipal Commissioner



Mr. Narsimha Prasad
Municipal Commissioner



Mr. B Suneel
DSP



Mr. Shravan

Mr. K Raghavendra
MPDO

Mr. Chaganti Naresh
DSP

Yunus

APPSC
GROUP - I, 2022

ఫలితాల్లో

అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సంస్థ



AKS IAS®

Foundation For Competitive Exams

TSPSC Group-I MAINS

టెస్ట్ సిరీస్

అందుబాటులో కలదు

Offline & Online

HYDERABAD & VIZAG

Ph : 8448449709, 8696266799

www.aksias.com